సంపుటి : 78 సంచిక : 35 పుటలు : 52

జాగృతి

కలి 5128 - శ్రీ పరాభవ అధిక జ్యేష్ఠ అమావాస్య
15-21 జూన్ 2026
వెల : ₹20/-

Yoga for Harmony & Peace
జూన్ 21 అంతర్జాతీయ
యోగా దినోత్సవం



నేటి సమస్యలకు పరిష్కారం 'యోగ'

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

International day of yoga
21st June
Yoga for Harmony & Peace
అంతర్జాతీయ
యోగా దినోత్సవ శుభాకాంక్షలు
యోగసాధన ద్వారా
మనస్సు, వాక్కు, శరీరము ఏకత్వంతో
ఆరోగ్యకర
ఆనందమయ సమాజాన్ని నిర్మిద్దాం.
పి.వి.యన్. మాధవ్
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు

SRI VIDYARANYA AVASA VIDYALAYAM

SRI SHARADADHAMAM - BANDLAGUDA JAGIR

CONTACT:9553888801, 9553888804

★ 100% Students PASS & 99% with First Division ★

★ 60% Students scored 80% above marks ★

★ SSC RESULTS 2025-2026 BATCH TOPPERS ★

B.MALLESWARI
H.T: 2623146226
576/600

CH.JAYAVARDHAN
H.T: 2623145828
576/600

K.RAMA KRISHNA
H.T: 2623146735
566/600

M.SOWMYA
H.T: 2623146857
560/600

K.TANUJVINI
H.T: 2623146545
558/600

P.NIKITHA
557/600

K.MALLIKA
556/600

K.KANISHKA
550/600

OM PRAKASH
550/600

A.MEGHANA
549/600

B.SREE CHARAN
545/600

D.KEERTHANA
542/600

NIKITA GOSAI
538/600

A.TILAK
537/600

N.VEDAAKSHAR
536/600

CH.SRIKANTH
536/600

A.AASHRITH
536/600

G.MOKSHITHA
530/600

V.JAYAPRAKASH
528/600

K.SHANMUKA SAI
526/600

A SRI SARAYU
525/600

N.AKSHARA
519/600

K.SAKSHI RATHOD
525/600

B.AJAY
524/600

T.NOUMNATH
523/600

P.VARSHA SREE
523/600

G.SRIMAN NARAYANA
520/600

C.MANIPAL
516/600

B.KUSHI SAI
514/600

100% PASS

S.SRI VAISHNAVI
512/600

L.VARUN GOUD
512/600

V.SRIKANTH
508/600

B.GOUTHAM
507/600

B.SNEHA PRIYA
507/600

P.KARTHIK
506/600

L.PRAVEEN
505/600

99% SECURED 1 DIVISION

ADMISSIONS ARE IN PROGRESS

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Pvt. Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. and published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.
Managing Editor : Kurra Durga Reddy.

సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.

ఎం. శ్రీనివాస్ : సర్క్యులేషన్ ఇన్‌చార్జ్
040-27561453 / 9959997013

సంపాదక మండలితో సంప్రదింపుల కోసం
9959991304
(ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)

డిజైనర్ : చిగుళ్ల కుమార్

చందాదారులకి గమనిక

చందాలను ఎవ్వరికి వ్యక్తిగతంగా చెల్లించవద్దు. మీ దగ్గరకు వచ్చే బల్క్ మెంబర్లకు (కార్యకర్తలకు) మాత్రమే చెల్లించి రసీదు తీసుకోగలరు. లేదా కింద ఇచ్చిన అకౌంట్ ద్వారా చెల్లించగలరు.

ఫోన్ పే, గూగుల్ పే నుండి చెల్లించడానికి జాగృతి అకౌంట్ "To Bank / UPID" ఆప్షన్ వాడండి.

Link / QR Code ద్వారా మీ చందా చెల్లించినప్పుడు Remarks దగ్గర కట్టించిన కార్యకర్త పేరు ఫోన్ నెం. తప్పకుండా రాయించండి.

విడి ప్రతి రూ.20

5 సం॥ల చందా రూ.4000 **సంవత్సర చందా రూ.850**

జాగృతి వారపత్రికను **'మ్యాగజైన్ పోస్ట్'** ద్వారా పొందుటకు: **రూ.1,447 (850+627)**

బ్యాంకు ఖాతా వివరాలు

A/c Name & No. Jagriti Prakashan Trust, 920010061405325, Axis Bank, Kothapet Branch.
IFSC : UTIB0002157, PAN : AAATJ3829L

- సర్క్యులేషన్ ఇన్‌చార్జ్, జాగృతి

సమస్త ప్రపంచానికి మన భారతదేశం అందించిన గొప్ప అమూల్యమైన కానుక యోగ. ప్రపంచ వ్యాప్తంగా వ్యవస్థ ఛిన్నాభిన్నమౌతున్న నేటి కాలంలో యోగ అత్యావశ్యకమైన సాధన. శరీరం, మనస్సు, బుద్ధి- వీటిని ఆత్మతో, వ్యక్తిని కుటుంబంతో, కుటుంబాన్ని సమాజంతో, సమాజాన్ని దేశంతో, దేశాన్ని సమస్త సృష్టితో ఏకీకృతం చేయడమే యోగాసారం. అన్ని దశల్లో ఈ అనుభవం కలగకపోవచ్చు. అయినా అప్పుడప్పుడు మన అంతరంగంలోకి తొంగిచూసే అవసరం, తనకు తానే కేంద్రంగా మారడం, చంచలంగా ఉన్న మనస్సును నిశ్చలపరిచే అవసరం మన అనుభవంలోనికి వస్తుంది. అందుకే యోగసాధన ప్రపంచమంతా వ్యాప్తి చెందింది. అమెరికా, ఐరోపా దేశాల్లోని విశ్వవిద్యాలయాల్లో, ఆసుపత్రుల్లో యోగ విభాగం ఉంటుంది. యోగా పట్ల ఆదరణ రోజు రోజుకు పెరుగుతున్నది.

చిత్తం వివిధ రూపాలు పొందకుండా నిరోధించడమే యోగ. (యోగఃచిత్త వృత్తి నిరోధః) మేఘాలన్ని అదృశ్యమైనప్పుడు ఆకాశం నిశ్చలంగా కనబడుతుంది. అదేవిధంగా మనసులో కలిగే ఆలోచనలను, మార్పులను నియంత్రించి నిశ్చలంగా ఉండేలా చేస్తే ప్రతి వ్యక్తి శాశ్వతమైన ఆనందాన్ని పొందుతాడు.

చిత్తవృత్తి నిరోధం ఎలా సాధ్యమవుతుంది అన్న ప్రశ్న ఉత్పన్నమవుతుంది. అభ్యాసం, వైరాగ్యం వలన మాత్రమే ఇది సాధ్యం. అభ్యాసం అంటే నిరంతర సాధన. వైరాగ్యం అంటే శరీరం – మనస్సునే భావన నుండి విడివడడం. ఇంద్రియాల కోరికలకు లొంగకపోవడం. చిత్తం ఎల్లప్పుడు స్వచ్ఛమైన స్థితికి వెళ్లాలని నిరంతరం ప్రయత్నం చేస్తూనే ఉంటుంది. కాని ఇంద్రియాలు దానిని బహిర్ముఖం చేస్తాయి. దానిని నియంత్రించి, దానికి కలిగిన బహిర్ముఖ భావాన్ని అదుపుచేసి తిరుగు ప్రయాణం చేయించడమే యోగలోని తొలి అడుగు.

హఠయోగ ప్రదీపిక, శివ సంహిత యోగ సూత్రాల ప్రధాన భాగాలు. కర్మ, జ్ఞాన, భక్తి యోగాలు వీటిలో ముఖ్యాంశాలు. భారతీయ తత్వశాస్త్రంలోని ఆరు దర్శనాల్లో యోగ దర్శనమూ ఉంది. దీనికి పతంజలి యోగసూత్రాలే ప్రాతిపదిక. అభ్యాస, వైరాగ్యాలతో శారీరక, చిత్తవృత్తుల్ని అదుపులో ఉంచడం యోగసాధనలో

శాలివాహన 1948 శ్రీ పరాభవ అధిక జ్యేష్ఠ అమావాస్య

లోపలి పేజీలలో...



6లో

ముఖపత్ర కథనం

నేటి సమస్యలకు పరిష్కారం 'యోగ'

ధారావాహిక నవల

40 గణపతిదేవుడు

- మత్తి భానుమూర్తి

20లో

మహిళ

కుసుమాల మాల.. ఆరోగ్య హేల

28లో

జాగృతి

సంపాదకీయం

ప్రధాన భూమిక.

మన దేశంలో ఎన్నో యోగరీతులు, యోగ విధానాలు ఉన్నాయి. మన దేవతలు సైతం తమదైన ముద్రలో ఉంటూ మనకు యోగ శక్తిని నిరంతరం గుర్తు చేస్తూనే ఉంటారు. పరమేశ్వరుడు తపోదీక్షతో పద్మాసనంలో ధ్యానయోగిగా, శ్రీమహాలక్ష్మి పద్మాసనిగా, శ్రీమహావిష్ణువు యోగనిద్రా ముద్రాంకితుడై గోచరమవు తారని పురాణాలు అభివర్ణించాయి. బౌద్ధ, జైన సంప్రదాయాల్లో యోగవిద్యకు ప్రముఖ పాత్ర ఉంది. సింధు నాగరికత నాటి కుడ్య చిత్రాల్లో యోగ విన్యాసాల్ని చరిత్రకారులు గుర్తించారు.

యోగ - భారతీయ వైభవం

భోగం, త్యాగం, యోగం – ఈ మూడింటిలో ఏది గొప్పదని భగవద్గీతలో అర్జునుడు శ్రీకృష్ణుణ్ని ప్రశ్నించాడు. లోకంలో అందరికంటే యోగి శ్రేష్ఠుడని, యోగమార్గమే అన్నింటికీ సమాధానమని, అదే శ్రేయస్కరమని, యోగాన్ని మాత్రమే ఆశ్రయించి యోగివి కావాలని శ్రీకృష్ణుడు అర్జునుడికి ఉపదేశించాడు. ఇంత గొప్ప భారతీయ యోగ ఔన్నత్యానికి ఎందరో మహనీయులు దేశ, విదేశాల్లో విస్తృత ప్రాచుర్యం కల్పించారు.

కృష్ణమాచార్య, పట్టాభిజోయిస్, ఇంద్రాదేవి, బీకేఎస్ అయ్యంగార్ వంటి వారు పాశ్చాత్య దేశాల్లో యోగ వ్యాప్తికై కృషి చేశారు. వీరి తర్వాత రవిశంకర్ గురూజీ, నిరంజన్ స్వామి, రాందేవ్ బాబా, జగ్గీ వాసుదేవ్ కూడా యోగాను ప్రపంచానికి మరింత దగ్గర చేశారు. బెంగళూరులోని వివేకానంద యోగా కేంద్ర పరిశోధన సంస్థ వేలాది మంది యోగ శిక్షకులను తయారు చేసింది. యోగా ద్వారా దీర్ఘకాలిక రోగాలను నయం చేసే యోగా థెరపీలో ఇక్కడ ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు.

ప్రపంచ ఆరోగ్య సంస్థ యోగాను ఆరోగ్య రక్షణకు తప్పనిసరని ప్రకటించింది. యోగాలోని ఆరోగ్య రహస్యాలను సేకరించి సమీకరిస్తోంది. ప్రత్యేక యోగా శిక్షణకు నిధులను సైతం అందించి ప్రోత్సహిస్తోంది.

పాశ్చాత్య ప్రపంచం భారతీయ యోగకు మంత్రముగ్ధులు అవుతోంది. యోగాను తమ జీవన విధానంలో భాగంగా చేసుకుంటున్నారు. పెద్ద పెద్ద కార్పొరేట్ సంస్థలు తమ ఉద్యోగులను పని ఒత్తిడి నుంచి దూరం చేసేందుకు యోగానే ఆశ్రయిస్తున్నాయి. మొత్తానికి రాందేవ్ బాబా సంకల్పం, ప్రధాని నరేంద్ర మోదీ చొరవతో యోగాను ఐక్యరాజ్య సమితి కూడా ప్రతి సంవత్సరం జూన్ 21ని 'ప్రపంచ యోగా దినోత్సవం'గా జరుపుకోవాలని 2014లో ప్రకటించింది. అంతేకాదు, ప్రపంచ యోగ దినోత్సవం 192 దేశాల్లో విజయవంతంగా నిర్వహించబడుతుంది. వీటిలో ఇస్లామిక్ దేశాలు కూడా ఉన్నాయి. యోగా డే ఈవెంట్లు ఇప్పుడు గిన్నిస్ బుక్ రికార్డులను సైతం తిరగరాస్తున్నాయి.

ఇవాళ మానవుడి జీవితం ఉరుకులు, పరుగులమయం! పని ఒత్తిడితో దిగులు, వీటికి తోడు కుటుంబ సమస్యలతో కృంగిపోతూ తనను తాను నియంత్రించుకోలేక అనేక దురలవాట్లకు బానిస అవుతున్నాడు. అనేక ఆధునిక మందులను, మత్తు పదార్థాలను ఆశ్రయిస్తున్నాడు. చివరకు ఈ సమస్యల వలయం నుంచి బయటపడేందుకు 'యోగ శరణం గచ్ఛామి' అంటున్నాడు.

ఇప్పుడు ఆధునిక మానవ జీవితానికి యోగా పరమౌషధం అయ్యింది. వైద్యశాస్త్రం నుంచి మొదలుపెడితే విజ్ఞానశాస్త్రం వరకు, ఒక్కరేమిటి మొత్తం ప్రపంచమే ముక్తకంఠంతో యోగా జపం చేస్తోంది. హడావిడి జీవితానికి నిండు ఊపిరిని ఇచ్చేదే భారతీయ యోగ శాస్త్రం. ★

40లో

కథ

యూట్యూబ్ విలేజ్

- నిదానకవి నీరజ



'హిట్లర్' వ్యాఖ్యలతో రాజకీయ దుమారం (తెలంగాణ) - 16
కాలుష్య కోరల్లో గోదారమ్మ (ఆంధ్రప్రదేశ్) - 18
రష్యా-ఆఫ్ఘన్ ఒప్పందం: భారత్‌పై ప్రభావం (అంతర్జాతీయం) - 24
ఆదర్శగృహిణికి ఆరు రూపాలు (వ్యక్తిత్వం) - 26
సముద్ర ప్రయాణంలోని విశ్రాంతి గుహలు.. (గళమెత్తిన గతం) - 30
తృణమూల్‌లో తిరుగుబాటు..దీదీకి కలవరం (జాతీయం) - 32
'నిర్భయత్వమే సంఘానికి ఊపిరి' (ఆర్ఎస్ఎస్-100) - 36
'నీట్' లీకేజీలో దోషులెవరు? (విద్యా నేరం) - 38
ఊరి ఉనికి కోసం 'పెద్ది' (సినిమా) - 44
సప్తఖండాల మారథాన్ వీరుడు! (క్రీడ) - 45
బాలజాగృతి - 46
వారఫలాలు - 48



నేటి సమస్యలకు

నేటి ప్రపంచంలో ఎక్కడ చూసినా విభేదాలు, ఘర్షణలు, అసహనం, పరస్పర అనుమానాలు కనిపిస్తున్నాయి. కుటుంబాలలో, సమాజంలో, రాజకీయాలలో, మత సంబంధ చర్చలలో, సామాజిక మాధ్యమాలలో కూడా చిన్న విషయాలు పెద్ద వివాదాలుగా మారుతున్నాయి. ఈ పరిస్థితిని చూసినప్పుడు చాలామంది సమాజం మారాలని, చట్టాలు కఠినంగా ఉండాలని, మంచి నాయకులు రావాలని కోరుకుంటారు. ఇవన్నీ అవసరమే. అయితే భారతీయ యోగదర్శనం ఈ సమస్యలకు మరింత లోతైన కారణాన్ని చూపిస్తోంది. అది ఏమిటంటే – సమాజంలోని సమస్యలకు అసలు మూలం వ్యక్తుల చిత్తంలోనే ఉంది.

మనస్సు, బుద్ధి, అహంకారం మూడింటినీ కలిపి చిత్తము అంటాము. ఆలోచన చేసేది మనస్సు, చేసేవాడిని నేను అనే భావన అహంకారము, వివేచన చేసి నిశ్చయానికి వచ్చేది బుద్ధి– ఈ మూడిటి కలయికే చిత్తము. అంటే అన్ని సమస్యలకు మూలం వ్యక్తి మనస్సులో, బుద్ధిలో, అహంకారంలో ఉందని భావం. మనస్సులో నిరంతరం ఉప్పొంగే ఆలోచనలు, ఉద్రేకాలు, కోరికలు, భయాలు, ద్వేషాలు, అహంకారాలు మొదలైన వాటిని అర్థం చేసుకొని నియంత్రించి, నిరోధించే ప్రక్రియే యోగం.

యోగ కేవలం శారీరక వ్యాయామం కాదు, వ్యక్తిని లోపల నుండి సంస్కరించి, అతని ద్వారా సమాజంలో సమరసతను, సమన్వయాన్ని పెంపొందించే అద్భుతమయిన విజ్ఞానం. వ్యక్తిని సమాజంతో, సమాజాన్ని మానవత్వంతో, మానవత్వాన్ని విశ్వచైతన్యంతో అనుసంధానించే ఈ యోగ మార్గము ఎల్లవేళలా మానవ నాగరికతకు మార్గదర్శకంగా నిలిచింది.

చిత్తభూములు

యోగసంప్రదాయం ప్రకారం మనిషి చిత్తం ప్రధానంగా ఐదు స్థితులలో సంచరిస్తుంది. వాటిని క్షిప్త, మూఢ, విక్షిప్త, ఏకాగ్ర, నిరుద్ధలను చిత్త భూములు అంటారు. ఈ చిత్తము త్రిగుణాత్మకము. అంటే మూడు గుణములు కలిగినది. తమస్సు, రజస్సు, సత్వము అనే మూడు ప్రకృతి గుణాలవల్ల చిత్తానికి పై అయిదు స్థితులు కలుగుతాయి. కేవలం తమోగుణం మూఢ చిత్తస్థితిని, రజస్సు సత్వము కలిసియున్న చిత్తము విక్షిప్త స్థితిని, కేవల రజోగుణము క్షిప్తమనే చిత్త స్థితిని, కేవల సత్వగుణము ఏకాగ్రమనే చిత్తస్థితిని, శుద్ధసత్వం అనే గుణం నిరుద్ధమనే చిత్తస్థితిని కలుగజేస్తాయి. సత్వగుణము శుద్ధ స్థితినే శుద్ధసత్వ స్థితి అంటారు. చిత్తములో ఎల్లప్పుడు ఏదో ఒక విషయయానికి సంబంధించిన జ్ఞానము కలుగుతూనే ఉంటుంది. దీనికే చిత్తవృత్తి అనిపేరు. ఈ చిత్తవృత్తులను అదుపుచేయడాన్నే పతంజలి యోగసూత్రాలలో "యోగః చిత్తవృత్తి నిరోధః" అని నిర్వచించారు. అంటే మనసులోకి అలల అలలుగా వచ్చే ఆలోచనలను అదుపు చేయడమే యోగము.

ప్రపంచంలోని ఏకకణ జీవి అయిన అమీబా నుంచి మానవుని దాకా జీవులన్నీ ఈ అయిదు చిత్తభూముల్లో ఏదో ఒక స్థితికి చెంది ఉంటాయి. ఆయా జీవుల ఎదుగుదలకు, పతనానికి ఈ చిత్తభూములే కారణం. ఈ ఐదు స్థితులను అర్థం చేసుకుంటే మన వ్యక్తిగత జీవితాన్ని మాత్రమే కాక, సమాజంలో జరుగుతున్న అనేక సంఘటనలకు మూలకారణాలను కూడా స్పష్టంగా అర్థం చేసుకోవచ్చు.

క్షిప్త చిత్తభూమి (వ్యాకులత గల చిత్తము)

మొదటిది క్షిప్త చిత్తభూమి. రజోగుణం అధికంగా కలిగిన జీవులలో ఈ స్థితి ఏర్పడుతుంది. ఇంద్రియ సుఖాలను ఎక్కువగా కోరుకునే సగటు మానవుల మనసు ఎక్కువగా ఈ స్థితిలో ఉంటుంది. ఈ స్థితిలో ఉన్న మనస్సు నిరంతరం చంచలంగా, అనేక ఉద్రేకాలతో నిండి ఉంటుంది. కనపడిన సుఖాన్ని అనుభవిద్దామనుకునేవారు, ధన వ్యామోహం కలినవాళ్లు ఈ చిత్తభూమిలో ఉన్నట్లుగా గుర్తించవచ్చు. ఇలాంటి మనస్సు ఉన్న వ్యక్తి ఏ విషయాన్నీ ప్రశాంతంగా పరిశీలించలేడు. అతడు వెంటనే హడావిడిగా స్పందిస్తాడు. త్వరగా కోపం వస్తుంది. పూర్తి విషయాన్ని తెలుసుకోకుండానే వాదిస్తాడు, తీర్పు ఇస్తాడు, అభిప్రాయాలు ఏర్పరచుకుంటాడు. నేడు అనేకమంది చేసే ఆవేశపూరిత వ్యాఖ్యలు, పుట్టించే పుకార్లు, వాటి కారణంగా ఏర్పడే ఉద్రిక్తతలు మనం చూస్తూనే ఉన్నాం. రాజకీయ లేదా మతపరమైన అంశాలపై చెలరేగే వివాదాలు ఘర్షణలు ఈ క్షిప్త చిత్త స్థితినుంచి పుట్టినవే. ఈ చిత్త స్థితిలో ఉన్న వ్యక్తులు ఎక్కువగా ఉన్న సమాజంలో సవ్యమైన సంభాషణలు అడ్డగోలు వాదనలుగా మారి, చివరికి అవి గొడవలవటం మనం చూస్తునే ఉన్నాం.

మూఢ చిత్తభూమి (మందబుద్ధిగల చిత్తము)

వ్యక్తి స్వభావంలో తమోగుణం (అధికంగా ఉన్నప్పుడు ఈ స్థితి ఏర్పడుతుంది. ఈ మనస్థితిగల మనిషి తనలోగల సత్వ, రజోగుణాలని అణగద్రొక్కి ఆవేశంతో ప్రవర్తిస్తాడు. దీన్నే రాక్షస ప్రవృత్తి అంటాం. మనస్సును అజ్ఞానం, భయం, జడత్వాలు పూర్తిగా ఆక్రమించుకున్నప్పుడు ఈ స్థితి కలుగుతుంది. ఇలాంటి వ్యక్తి ఏ విషయాన్ని పరిశీలించడు. వాటినీ తారుమారుగా అర్థం చేసుకుంటాడు.

పరిష్కారం 'యోగ'

తను వినిన, చూసిన విషయాలను నిలకడగా ఆలోచించి నిజమా, కాదా అని తేల్చుకోకుండా గుడ్డిగా నమ్మేస్తాడు.

"వినదగునెవ్వరుచెప్పిన వినినంతనె వేగపడక వివరింపదగున్, కనికల్ల నిజము తెలిసిన మనుజుడెపో నీతిపరుడు మహిలో సుమతీ" అనే శతకపద్యం ఈ విషయాన్నే స్పష్టం చేస్తుంది. మూఢ నమ్మకాలు, మూఢ భక్తి, వర్గ ద్వేషాలు, భయంవల్ల తీసుకునే నిర్ణయాలు ఈ మనఃస్థితికి లక్షణాలు. తమోగుణ ఉద్రేకంచేత చిత్తం క్రోధంగా ఉంటుంది. ఈ మనఃస్థితి కలవాళ్లు అధర్మం వైపే ఎక్కువగా మొగ్గుచూపుతారు. వీరికి స్త్రీలపట్ల, ధనం పట్ల వ్యామోహం ఎక్కువ. (సదా కామినీ కాంచ నాదులపైన వ్యామోహాన్ని కలిగి ఉంటారు.) ఇలాంటి మనఃస్థితి కల వ్యక్తులవల్ల సమాజంలో ఎల్లవేళలా అశాంతి, అరాజకత్వం రాజ్యమేలుతాయి.

విక్షిప్త చిత్తభూమి (చంచల చిత్తము)

ఈ స్థితిలో రజోగుణం, సత్వగుణం రెండూ ఉద్రేక స్థితిలో ఉంటాయి. అందువల్ల వ్యక్తి నిలకడ లేక ఊగిసలాడుతూ ఉంటాడు. ప్రతి మనిషి ఎప్పటికీ ఒకే గుణం కలిగి ఉండడు. గుణాలు హెచ్చుతూ తగ్గుతూ ఉంటాయి. ఏదో ఒక దశలో అతని మనసులో నేను ఎందుకు కోపపడుతున్నాను?, ఇతరులను ఎందుకు ద్వేషిస్తున్నాను?, జీవితానికి అసలు అర్థం ఏమిటి? అనే ఆలోచనలు కలుగు తాయి. అలాంటి ఊగిసలాట ఉన్న స్థితినే విక్షిప్త చిత్తం అంటారు. ఇది మనిషి జీవితంలో మంచి మార్పుకు ప్రారంభ స్థితి. వ్యక్తి మంచి మార్గం వైపు ఆకర్షితుడవుతాడు; మరోవైపు పాత అలవాట్లు, ఉద్రేకాలు వెనక్కి లాగుతుంటాయి. ఒకవైపు యోగం, ధ్యానం, సేవా భావం, ఆధ్యాత్మిక ఆలోచనలు పెరుగుతుంటే, మరోవైపు రాజకీయ విద్వేషము, సామాజిక విభేదాలు, ఆవేశపూరిత ప్రతిస్పందనలు కూడా కనిపిస్తుంటాయి. ఇలాంటి స్థితిలో చైతన్యం మేలుకుంటోంది కానీ ఇంకా పూర్తిగా స్థిరపడని స్థితి.

ఏకాగ్ర చిత్త భూమి (స్థిర చిత్తము):

పై విక్షిప్త మనఃస్థితిని దాటిన వ్యక్తి ఏకాగ్రమైన చిత్తాన్ని కలిగి ఉండే స్థితికి చేరుకుంటాడు. అంటే ఆ వ్యక్తి 24 గంటలు అదే మనఃస్థితిలో ఉండటానికి కాదు, అతడు ఏకాగ్రత ఎక్కువగా కలిగిన సమయం రోజులో ఎక్కువగా ఉంటుందని అర్థం. ఈ చిత్త స్థితిలో సత్వగుణం అధికంగా ఉంటుంది. అది యథార్థ విషయాలపైన మనసును నిలుపుతుంది. ఈ స్థితిలో బ్రతుకు పరమార్థం కూడా మనసులో పొడచూపుతుంది.

ఇది అవిద్యను తొలగిస్తుంది. అవిద్యతోపాటు దాని దగ్గర చుట్టాలయిన అస్మిత, రాగ, ద్వేష, అభినివేశ రూప క్లేశాలను తొలగిస్తుంది. (చిత్తము నిర్మలంగా ఉండటానికి అడ్డుపడేవి క్లేశములు.) ఈ స్థితిలో మనస్సు స్థిరంగా ఉంటుంది. ఆలోచనలు స్పష్టంగా ఉంటాయి. కోపం వచ్చినా దానికి లొంగిపోడు, అదుపుచేసుకుంటాడు. ఇతరుల మాటలను శ్రద్ధగా వింటాడు. వారిమీద తన అభిప్రా యాన్ని బలవంతంగా రుద్దడానికి ప్రయత్నించడు. సమస్యలను శాంతియుతంగా పరిష్కరించడానికి ప్రయత్నిస్తాడు. కుటుంబంలో, కార్యాలయాలలో, సమాజంలో ఇలాంటి వ్యక్తులు ఎక్కువగా ఉంటే వారు వివాదాలను తగ్గించి, సమన్వయాన్ని పెంచగలుగు తారు. పతంజలిమహర్షి చెప్పిన మైత్రి, కరుణ, ముదిత, ఉపేక్ష అనే గుణాలు ఈ మనఃస్థితిలో సహజంగా వికసిస్తాయి. ఇతరుల సుఖాన్ని చూసి సంతోషించడం, బాధను చూసి కరుణ చూపించడం, మంచి పనిని చూసి అభినందించడం, చెడు విషయాల పట్ల ద్వేషంతో కాక వివేకంతో స్పందించడం – ఇవన్నీ ఏకాగ్ర చిత్తస్థితికి లక్షణాలు.

నిరుద్ధ చిత్తభూమి (నిరోధ చిత్తము):

యోగసాధన లక్ష్యం నిరుద్ధ చిత్తస్థితిని సాధించడమే. ఈ మనస్థితిలో పూర్తి శుద్ధమయిన సత్వగుణం అధికంగా ఉంటుంది. మనస్సు పూర్తిగా ప్రశాంతంగా ఉంటుంది. అహంకారం, ద్వేషం, అసూయ, ప్రతీకారం వంటి చెడు భావనలు అణగిపోతాయి. ఈ మనఃస్థితి కలిగిన వ్యక్తి ఇతరులు కూడా తనవంటివారనే భావన కలిగి ఉంటాడు. అందరిలోనూ ఒకే చైతన్యాన్ని అనుభవించడం ప్రారంభిస్తాడు. మన రుషులు, యోగులు, మహనీయుల జీవితాలు గమనించినట్లయితే వారు ఈ మనఃస్థితిలో అత్యధిక సమయం గడపినట్లు స్పష్టమవుతుంది. అలాంటి వ్యక్తుల సమక్షంలో మనం చెప్పలేని ప్రశాంతత అనుభవిస్తాం. నిరుద్ధ



చిత్తభూమిలో ఉన్న వ్యక్తులు సమాజంలో విభేదాలను పెంచరు, సరికదా వాటిని తగ్గించటమేకాక అసలు విభేదాలే పుట్టని విధంగా జీవిస్తారు.

ఈ ఐదు చిత్తభూములను పరిశీలించినప్పుడు సమాజంలో కనిపించే ప్రతి సమస్య వెనుక ఏదో ఒక చిత్తస్థితి పనిచేస్తుందని అర్థమవుతుంది. క్షిప్త చిత్తం ఉన్నప్పుడు ఆవేశం పెరుగుతుంది. మూఢ చిత్తం ఉన్నప్పుడు అజ్ఞానం పెరుగుతుంది. విక్షిప్త చిత్తం ఉన్నప్పుడు మార్పు కోసం మనసులో ఘర్షణ జరుగుతుంది. ఏకాగ్ర చిత్తం ఉన్నప్పుడు సామరస్యం పెరుగుతుంది. చిత్తం నిరుద్ధ స్థితిలో ఉన్నప్పుడు వైశ్వికదృష్టి ఏర్పడుతుంది. వైశ్వికదృష్టి అంటే మొత్తం విశ్వాన్ని తన ఆలోచనలో పొదువుకునే దృష్టి.

పై చిత్తభూములలో ఏ స్థితిలో ఉన్న వ్యక్తికైనా తపస్సు సాధ్యపడుతుంది. ఏ వ్యక్తి అయినా పట్టుదలతో యోగ సాధనచేస్తే సామాన్య మానవుడు ఊహించని శక్తిని పొందుతాడు అని చెబుతున్నది పతంజలి యోగశాస్త్రం. సమాధి అనేది మనస్సు సహజ స్థితి. అది అన్ని చిత్తభూములలోను కలగ వచ్చు. అయితే శుద్ధి సంస్కారము లేకుండా కలిగే సమాధిశక్తులు లోకానికి అపకారమే చేస్తాయి. మన పురాణాలలోని హిరణ్యకశిపుడు రావణుడు మొదలైనవారు ఉగ్ర తపస్సు(సమాధి) చేసి సాధించిన మానవాతీత శక్తులు లోకానికి ఎంతహాని కలిగించాయో మనకందరికీ తెలుసు. వారు సాధించిన సమాధులు , మూఢ క్షిప్త చిత్తస్థితులనుంచి వచ్చినవి.

యోగసూత్రములలోని మూడవ భాగమైన విభూతి పాదములో ఈ అతీంద్రియ శక్తుల గురించిన పూర్తి వివరాలు లభిస్తాయి.

చిత్తభూములలో రకములు :

పతంజలి యోగ సూత్రముల భాష్యకర్త వాచస్పతిమిశ్రుడు చిత్తభూములు రెండు రకాలుగా ఉంటాయని చెప్పాడు.

1. మొదటి రకం: క్షిప్త, మూఢ, విక్షిప్త స్థితులలో కలిగే సమాధి స్థితులు. వీటిని అయోగిక సమాధులంటారు. ఇవి హేయమైనవి. ఇవి ఒకరకమైన పూనకాలు అని చెప్పవచ్చు. ఇవి ఆధ్యాత్మిక ప్రగతికి అడ్డుగోడలు, విడిచిపెట్టవలసినవి.

2. రెండవ రకం: ఏకాగ్ర, నిరుద్ధ చిత్తస్థితులలో ఏర్పడే సమాధిస్థితులు. ఇవి కోరదగినవి. వీటిని యోగిక సమాధులు అంటారు. ఇవి ఆధ్యాత్మిక వికాసానికి దారితీస్తాయి.

సమాధి అనేది పరిశుద్ధమైన మనసులో మాత్రమే కలిగేది కాదని, తగిన సాధన ఉంటే కలుషిత మనఃస్థితిలో కూడా కలుగవచ్చని యోగ శాస్త్రం చెబుతోంది. కానీ ఆ రెండు సమాధులమధ్య రామ రావణులమధ్య, నరసింహ హిరణ్యకశిపుల మధ్య ఉండేంత తేడా ఉంటుంది. వారి వారి చరిత్రలు ఒకటి లోకాన్ని రక్షించేదిగాను, మరొకటి లోకాన్ని చేటు తెచ్చేదిగాను ఉండటం మనకు తెలుసు.

అయోగిక చిత్త భూములు :

ఈ అయోగిక సమాధి స్థితులు లేక హేయ సమాధి స్థితుల గురించి మనకి తెలిసి ఉండటం అవసరం. అది హేయ సమాధి స్థితిలో జీవించిన అనేకమంది మత ప్రవక్తలు, రాజకీయ నాయకులు ఇతర ప్రముఖ వ్యక్తులు, వారు నడిపిన మత, రాజకీయ, సామాజిక ఉద్యమాల వల్ల సమాజానికి కలిగిన హానిని అర్థంచేసుకోవటానికి ఉపయోగపడుతుంది.

కొత్త మతాలు, సిద్ధాంతాలు లేదా ఉద్యమాలు ప్రారంభంలో ఉదాత్తంగా కనిపించినా వాస్తవానికి అవి అహంకారం, కోరిక, ద్వేషం లేదా మోహం



యోగం సిద్ధులకొరకు కాదు – పరమ

ఒక వ్యక్తికి ఇద్దరు కుమారులు ఉండేవారు.

పెద్ద కుమారునికి యౌవనంలోనే వైరాగ్యం కలిగింది.

అతడు సన్యాసిగా మారి ఇంటిని విడిచిపెట్టాడు. కాగా చిన్న కుమారుడు విద్యాభ్యాసం చేసి పాండిత్యాన్ని, సద్గుణాలను సంపాదించాడు.

తరువాత అతడు వివాహం చేసుకొని, గృహస్థుగా తన కర్తవ్యాలను నిర్వర్తించడంలో తన మనస్సును నిమగ్నం చేశాడు.

సన్యాసులలో ఒక సంప్రదాయం ఉంది. వారు కోరుకుంటే పన్నెండు సంవత్సరాలు పూర్తయిన తరువాత ఒక్కసారి తమ జన్మస్థలాన్ని దర్శించవచ్చు.

ఆ సన్యాసి కూడా ఆ విధంగానే తన జన్మస్థలాన్ని చూడటానికి వచ్చాడు.

తన తమ్ముని భూములు, పంటలు, సంపదలు, ఇతర ఆస్తిపాస్తులను పరిశీలిస్తూ అతడు అతని ఇంటి గుమ్మం వద్దకు వచ్చి నిలబడి, అతని పేరుపెట్టి పిలిచాడు.

ఆ పిలుపు విన్న సోదరుడు బయటకు వచ్చి తన అన్నను చూశాడు.

ఎంతోకాలం తరువాత అన్నను కలుసుకోవడంతో సోదరుడు అపారమైన ఆనందానికి లోనయ్యాడు. అతడు అన్నకు నమస్కరించి, ఇంటిలోనికి ఆహ్వానించి, అతని పక్కన కూర్చొని అనేక విధాలుగా సేవ చేయడం ప్రారంభించాడు.

భోజనం చేసిన తరువాత ఆ ఇద్దరు సోదరులు అనేక విషయాల గురించి సంభాషించారు.

అప్పుడు తమ్ముడు అన్నని ఇలా అడిగాడు: "అన్నయ్యా! మీరు ఈ లోకసుఖాలన్నిటినీ త్యజించి, ఇంత దీర్ఘకాలం సన్యాసిగా సంచరించారు. దాని ద్వారా మీరు ఏమి పొందారో దయచేసి నాకు చెప్పండి."

ఈ మాటలు విన్న వెంటనే అన్న, "దానిని చూడాలనుకుంటున్నావా?

చేత ప్రేరేపించబడినవై ఉంటాయి. కానీ ఇవి ఒక తీవ్రమైన సమాధి/మానసిక స్థితి నుంచి పుట్టాయి కాబట్టి, వాటికి అమితమైన జనాకర్షణ శక్తి ఉంటుంది. ఆయా వ్యక్తుల మత బోధనలు నమ్మేవారిలో గ్రుడ్డి నమ్మకం, మొండి పట్టుదల ప్రపంచాన్నంతటినీ తమలో కలుపుకోవాలనే కోరిక ఏర్పడుతుంది.

శ్రీ రాం స్వరూప్ అనే యోగి, తత్వవేత్త అభిప్రాయం ప్రకారం అధమస్థాయి చిత్తభూములు కూడా తమవైన దేవుళ్లను, ప్రవక్తలను, ఉగ్ర మతాలను సృష్టించగలవు. అయితే అవి యోగిక చిత్తభూమి నుంచి పుట్టే దైవభావనలకు, ధార్మిక భావనలకు పూర్తిగా వ్యతిరేకమయినవి. యోగిక చిత్తభూమిలో దర్శనమయ్యే దేవతలు మానవ జీవితాన్ని ఆనందమయం చేసి వారిని పరమార్థం వైపు నడిపిస్తాయి. మరొకవైపు అయోగిక చిత్తభూముల నుంచి పుట్టే ప్రవక్తలు వారి దేవుళ్లు ఆ మతస్థుల్లో కామం, క్రోధం, ద్వేషం, అహంకారం, ఈర్ష్య, దురాక్రమణతత్వం, మోసకారితనం మొదలైన లక్షణాలను కలిగిస్తాయి.

అయోగిక చిత్తభూములలో పుట్టిన మతాల దైవం తమవారిని మాత్రమే ప్రేమిస్తాడు. తన మతానికి వెలుపల ఉన్నవారిని ద్వేషించమని బోధిస్తాడు. తన మతంలోనివారు తనను మాత్రమే ఆరాధించాలని దేవిరిస్తాడు. ఒక్క మాటలో చెప్పాలంటే భయ, ప్రలోభాల ద్వారా ఇటువంటి మతాలు వ్యాపిస్తాయి. సమాజానికి చేటుతెస్తాయి.

ఈ రకమైన మతాలలో ఆరంభ దశల్లో కలిగే భక్తి, ఉత్సాహం, విశ్వాసం వంటివి, క్రమేణ జ్ఞానంగా, సమత్వంగా మారకపోవడంవల్ల అవి ప్రమాదకరంగా మారతాయి.

భక్తి – మతోన్మాదంగా,

విశ్వాసం – అంధ విశ్వాసంగా,

ఉత్సాహం – హింసాత్మక మతోత్సాహంగా,

ఆత్మవిశ్వాసం – అహంకారంగా మారుతుంది.

ఈ మనస్తత్వ ధోరణితో God verses Gods, God verses Goddess , God verses Science, God verses King, God verses Places of worship ల పేరుతో సమాజంలో సంఘర్షణ తలెత్తుతాయి. అవి సమాజంలో అరాజకానికి దారితీస్తాయి.

అందుకే చరిత్రలో చాలామంది తత్వవేత్తలు, మేధావులు ఇటువంటి దేవతా భావనలను ప్రశ్నించారు. కొందరు పూర్తిగా తిరస్కరించారు.

యోగదృష్టిలో ఇలాంటి దేవతలు నిజమైన పరమాత్మ స్వరూపాలు కావు; అవి మనిషి మనస్సులోని లోతైన కోరికలు, భయాలు, ద్వేషాలు, ఆశలు, అహంకారాల నుంచి ఉద్భవించిన మానసిక–ఆధ్యాత్మిక రూపాలు.

దైవదర్శనంలా కనిపించే ప్రతి అనుభవం కూడా పరమ సత్యాన్ని ప్రతిబింబించదు. అది మనస్సులోని కోరిక, ద్వేషం, అహంకారం లేదా మోహం నుంచి

వచ్చిన లోపాలను ఇతరులపై ఆపాదించడం కూడా కావచ్చు.

అందువల్ల నిజమైన ఆధ్యాత్మికతను గుర్తించడం అత్యంత అవసరం.

సనాతన వైదిక ధర్మంలో ఇలాంటి అయోగిక చిత్తభూముల నుంచి ఉత్పన్నమయిన 72 అవైదిక మతాలను ఆదిశంకరులు తమ ప్రజ్ఞాపాటవముల ద్వారా అణచివేసి సనాతన వైదిక ధర్మాన్ని పునరుద్ధరించారు. ఇటువంటి శుద్ధి మరే ఇతర మతాలలో జరగలేదు.

యోగిక చిత్తభూములు :

యోగిక చిత్తభూములలో ఏర్పడిన సమాధి నుంచి ఉద్భవించే దేవతాభావన పైవాటికి పూర్తి భిన్నంగా ఉంటుంది. సాధకుని అంతరంగం, ముందే పూర్వ అంగములందు అంటే యమ, నియమ, ఆసన, ప్రాణాయామ, ప్రత్యాహారములో క్రమ క్రమముగా వండుతూ ధ్యాన, సమాధులను అభ్యసించటం వల్ల దిగువస్థాయి చిత్తభూములయిన క్షిప్త, మూఢ, విక్షిప్తలను దాటి ఏకాగ్ర చిత్తభూమి యందు స్థిరతను, స్వచ్ఛతను కలిగి ఉంటుంది. ఆ స్థితిలో విశ్వచైతన్యాన్ని దర్శించగలుగుతుంది. ప్రాణ(శ్వాస)శక్తి దానితో తాదాత్మ్యం చెందుతుంది. అహింస, సత్యం, అస్తేయం, బ్రహ్మచర్యం, అపరిగ్రహం, శౌచం, సంతోషం, స్వాధ్యాయం, తపస్సు, ఈశ్వరప్రణిధానములతో కూడిన జీవనశైలి వల్ల సాధకునిలోని శక్తి అపరిమితమై, అకుంఠితమై విస్తృతిని సంతరించుకుంటుంది. దివ్యత్వాన్ని కైవసం చేసుకోగలుగుతుంది. ఈ స్థితిలో సాధకుని చిత్తము

సత్యదర్శనానికి

అయితే నాతో రా" అని అన్నాడు.

అని చెప్పి తన తమ్మునితో కలిసి సమీపంలోని నదీతీరానికి వెళ్లి, "ఇప్పుడు చూడు" అని అన్నాడు.

వెంటనే అతడు నదీ జలాలపై నడుచుకుంటూ అవతలి ఒడ్డుకు చేరి, తన తమ్ముని పిలుస్తూ,

"ఇప్పుడు చూశావా?" అని అడిగాడు.

తమ్ముడు పడవవాడికి అర పైసా ఇచ్చి, పడవలో నదిని దాటి, తన అన్న దగ్గరకు వెళ్లి ఇలా అన్నాడు:

"అన్నయ్యా! మీరు నీటిమీద నడిచి నదిని దాటారు. నేను మాత్రం పడవవాడికి అర పైసా ఇచ్చి అదే నదిని దాటాను. మీరది సాధించడానికి పన్నెండు సంవత్సరాల కఠోర తపస్సు, అనేక కష్టాలు, అపారమైన శ్రమ చేశారు. నేను మాత్రం అర పైసాతో అదే పనిని క్షణాల్లో పూర్తి చేశాను. అయితే మీరు ఇన్ని సంవత్సరాల సాధన ద్వారా పొందిన ఫలితం అంతేనా? అర పైసాతో పొందగలిగిన ఫలితం కోసమే మీరు మీ జీవితంలోని 12 అమూల్యమైన సంవత్సరాలను వెచ్చించారా?" అని అన్నాడు.

తమ్ముని మాటలు అన్న హృదయంలో పిడుగులా పడ్డాయి. అతడు ఒక్కసారిగా తనను తాను పరిశీలించుకున్నాడు. నిజంగా తాను సాధించినది ఏమిటి? భగవంతుని సాక్షాత్కారమా? ఆత్మజ్ఞానమా? లేక ప్రజలను ఆశ్చర్యపరిచే ఒక చిన్న యోగసిద్ధి మాత్రమేనా?

ఆ క్షణమే అతనికి జ్ఞానోదయం కలిగింది. యోగసిద్ధులు, అద్భుత శక్తులు, అసాధారణ సామర్థ్యాలు ఆధ్యాత్మిక జీవితపు పరమలక్ష్యం కాదని గ్రహించాడు. అవి సాధకుని దృష్టిని అసలు గమ్యం నుండి మరల్చగల ఉపఫలితాలు మాత్రమేనని తెలుసుకున్నాడు.

అప్పటి నుండి అతడు సిద్ధుల పట్ల ఆసక్తిని విడిచిపెట్టి, తన మనస్సును సంపూర్ణంగా భగవంతుని సాక్షాత్కారంపైనే కేంద్రీకరించాడు. ఆత్మజ్ఞానం, భగవదానుభూతి, పరమసత్య దర్శనం– ఇవే మానవ జీవితపు నిజమైన పరమపురుషార్థమని గ్రహించి, ఆ దిశగా తన సాధనను కొనసాగించాడు.

(శ్రీరామకృష్ణ పరమహంస చెప్పిన కథ)

దుర్యోధనుడు – క్షిప్త, మూఢ, విక్షిప్తచిత్తాల కలయిక

దుర్యోధనుడు మహాభారతంలోని అత్యంత ఆసక్తికరమైన పాత్ర.

అతను తెలివితక్కువవాడు కాదు.

పిరికివాడు కాదు.

పరాక్రమం లేనివాడు కూడా కాదు.

అయితే అతని జీవితాన్ని నాశనం చేసింది చిత్త అస్థిరత.

దుర్యోధనుడి సమస్య ఏమిటంటే, ఇతరుల అభివృద్ధిని చూసి ఓర్వలేకపోవటం.

బీడుబారిన ఖాండవ వనాన్ని పాండవులు కష్టపడి శ్రద్ధతో, పరిశ్రమించి వైభవంగా నిర్మించుకుని ఇంద్రప్రస్థంగా మలచుకున్నారు.

అఖండ సిరి సంపదలకు, భోగభాగ్యాలకు నిలయమైన ఆ ఇంద్రప్రస్థాన్ని చూసినప్పుడు అతనిలో అసూయ అనే మంట మొదలైంది.

తాను సుఖంగా ఉన్నా, పాండవులు సుఖంగా ఉండకూడదనే భావన పెరిగింది.

ఇది పతంజలి చెప్పిన "ద్వేష", "అస్మిత" క్లేశాల ప్రత్యక్ష రూపం.

క్షిప్త చిత్తం ఉన్న వ్యక్తి తన భావోద్వేగాలకు బానిస అవుతాడు.

భీష్ముని మాట వినలేదు, విదురుని సలహా వినలేదు, శ్రీకృష్ణుని శాంతి ప్రతిపాదనను తిరస్కరించాడు. ఎందుకంటే క్షిప్త చిత్తం వినదు; అది కేవలం స్పందిస్తుంది.

"అగ్నిదో గరదశ్చైవ శస్త్రపాణి ర్ధనాపహ:
క్షేత్రద్దర హరశ్చైవ షడేతే ఆతతాయిన:"

ఇండ్లకు నిప్పుపెట్టువాడు, ఇతరులకు విషము పెట్టువాడు, ఆయుధములు తాల్చువాడు, ధనము దొంగిలించువాడు, పరుల భూములను, భార్యలను హరించువాడు – ఈ ఆరుగురిని ఆతతాయి (రాక్షసులు)లు అంటారు.

ఈ ఆరు దుర్మార్గాలను తుచ తప్పక అమలు పరచిన మూఢ అనే రాక్షస చిత్తముగలవాడు దుర్యోధనుడు.

పాండవులుంటున్న ఇంటికి నిప్పు పెట్టించాడు, భీమునికి విషము పెట్టి చంపే ప్రయత్నం చేశాడు, రాజసూయాగానంతరం పాండవుల ధనాన్ని దొంగిలించాడు, పాండవుల భూమిని, పాండవుల పత్నిని హరించే ప్రయత్నం చేశాడు.

ఒక సందర్భంలో "జానామి ధర్మం నచమే ప్రవృత్తిః జానామి అధర్మం న చమే నివృత్తి:" అని చెప్తాడు. అంటే ధర్మం తెలుసు, పాటించలేదు. అధర్మం తెలుసు, చేయకుండా ఉండలేదు. ఇదే ధోరణిని తరచు అనుసరిస్తుండటం దుర్యోధనుని లోని విక్షిప్త చిత్త స్థితిని తెలియజేస్తున్నది.

నేటి సమాజంలో కూడా దుర్యోధన మనస్తత్వాన్ని కలిగినవారున్నారు. వారిపట్ల తస్మాత్ జాగ్రత్త.

ఈ దివ్యత్వాన్ని పురుష రూపంలోగానీ, స్త్రీ రూపంలో గానీ లేక ఏ రూపము లేని నిర్గుణతత్వంగా కానీ భావనచేయగలుగుతుంది. జీవుడు, జగత్తు, ఈశ్వరుల మధ్య ఏకత్వాన్ని దర్శించగలుగుతుంది.

ఈ యోగమార్గమును అనుసరించి రుషులు విశ్వంలోని అంతరాంతరాలలో దాగి ఉన్న శాశ్వత సత్యాలను గ్రహించి లోకకళ్యాణానికై వాటిని శాస్త్రముల రూపంలో పొందుపరచి ఉంచారు. మానవ జీవన శైలిని చక్కదిద్దగలిగారు. God verses Gods, God verses Gender, God verses Science వంటి సంఘర్షణలు తలెత్తకుండా జాతిని కాపాడారు. భగవంతుడు జీవితంలో ఒక భాగం మాత్రమే కాదు, ఆయన మన అస్తిత్వంలో అంతర్భాగమన్న ప్రజ్ఞతో కూడిన ఎరుకను నిలబెట్టారు. భగవత్ చైతన్యమే వ్యక్తి దేహంలో నిరంతరం ప్రవహిస్తూ ఉనికికి, ఉనికి కోల్పోవడానికి కారణమౌతున్నదని సామాన్య ప్రజానీకానికి అర్థమయ్యేలా చెప్పారు. సర్వత్రా ఏకాత్మ దర్శనమును చేయించారు. సర్వత్రా ఏకాత్మ దర్శనమును గావించుతూ, ఉపాధి ధర్మములను అనుసరించి సమన్వయబుద్ధితో వ్యవహరించుతూ సుఖ శాంతులను అనుభవించేలా మార్గనిర్దేశం చేశారు.

ఇలా యోగిక చిత్తభూమిలో పరమాత్మ దివ్యత్వాన్ని దర్శించినవారి వలననే భారతీయ సనాతన వైదిక హిందూ మతము అనాదిగా అఖండ జీవన పరంపరని కొనసాగిస్తున్నది. నాటి వాల్మీకి, వ్యాస రుషుల నుంచి నేటి భగవాన్ రమణులు, రామకృష్ణ పరమహంసల వరకు ఈ ఆధ్యాత్మిక జీవన సరళి మానవాళికి ఆదర్శంగా నిలబడి మార్గనిర్దేశము చేస్తున్నది.

ప్రపంచ దేశాలకు భారత్ పిలుపు :

ఇటీవలి కాలంలో భారతీయ విద్యలకు, విజ్ఞానానికి ప్రపంచ స్థాయి గుర్తింపు లభించింది. ఉదా : యోగవిద్యను గుర్తిస్తూ అంతర్జాతీయ యోగ దినంగా ప్రకటించడం, సస్వర వేద పఠనాన్ని ప్రపంచ అమూర్త వారసత్వ సంపదగా గుర్తించడం దీనికి ఉదాహరణలు.

యోగం కేవలం బహిరంగమైన ఆసన ప్రాణాయామములే కాదు అది మానవ ప్రవర్తనను, ఆలోచనాధోరణిని ఉన్నతపరచి ప్రపంచంలో మానవీయ సమాజాన్ని స్థాపించగలిగే అద్భుత అంతరంగ శాస్త్రమని చెప్పవచ్చు.

నేడు ప్రపంచం ఎదుర్కొంటున్న పర్యావరణ ఉత్పాతం, యుద్ధభయం, అణ్వస్త్ర దురుపయోగం మొదలైన విశ్వవ్యాప్త ప్రమాదాలను అరికట్టగలిగే మానసిక స్థైర్యాన్ని యోగ కలుగజేస్తుందనడంలో సందేహం లేదు.

ఈ యోగవిజ్ఞానం ద్వారా ప్రపంచంలోని వివిధ మతాలు వాటి ప్రవర్తనా తీరుతెన్నులు, అవి ఏయే చిత్తభూముల సౌధాలపై నిలబడి ఉన్నాయో సరిచూసుకొని, దిద్దుకొని విశ్వమానవ కళ్యాణానికి తమవంతు పాత్రను పోషించాలని భారత్ ఆహ్వానిస్తున్నది.

మనిషి మనస్సులోని ద్వేషాన్ని ప్రేమగా, అహంకారాన్ని వినయంగా, అసూయను ఆనందంగా, భయాన్ని ధైర్యంగా మార్చగల శక్తి ఒక్క యోగసాధనలో మాత్రమే ఉన్నది.

'యోగం ఒక అంతరంగ శాస్త్రం, ఇది సాధారణ వ్యక్తిని అసాధారణ వ్యక్తిగా తీర్చిదిద్దగల దివ్యమైన మనో విజ్ఞానం' అన్న స్వామి వివేకానంద వాణికి బలం చేకూర్చేలా ప్రవర్తించుదాం.

సమాజాలను మార్చాలంటే ముందుగా చిత్తాన్ని మార్చుకోవాలి. ఇది యోగం ద్వారా మాత్రమే సాధ్యం.

గుండవరపు వెంకట రమణ

యోగాచార్య

యోగదర్శనం ప్రకారం చిత్తానికి ఐదు భూములు ఉన్నాయి

చిత్తభూమి	స్వభావం	యోగయోగ్యత
క్షిప్త	రజోగుణ ప్రాబల్యం, తీవ్ర చంచలత్వం.	×
మూఢ	తమోగుణ ప్రాబల్యం, జడత్వం.	×
విక్షిప్త	చంచలత్వం మధ్య అప్పుడప్పుడు స్థిరత్వం.	×
ఏకాగ్ర	యథార్థ విషయంపై నిరంతర స్థిరత్వం.	✓
నిరుద్ధ	సమస్త వృత్తుల సంపూర్ణ నిరోధం.	✓ (పరాకాష్ట)

అందువల్ల యోగశాస్త్ర దృష్టిలో క్షిప్త, మూఢ, విక్షిప్త చిత్తాలు హేయమైనవి (త్యాజ్యమైనవి); ఏకాగ్ర, నిరుద్ధ చిత్తాలు ఉపాదేయమైనవి (సాధనీయమైనవి). యోగసాధన అనలు ప్రయాణం విక్షిప్త స్థితిని దాటి ఏకాగ్రతలో ప్రవేశించి, చివరికి నిరుద్ధ చిత్తస్థితిని పొందడమే.

కర్మ - కర్మ యోగము

మనం చేసే ప్రతి కర్మ రెండు రకాలైన ఫలితాలనిస్తుంది. ఒకటి వ్యక్తిగతం, రెండవది సామూహికం. వ్యక్తిగత ఫలితాన్నే ఫలము అంటాము. సామూహిక ఫలితాన్ని ప్రయోజనము అంటాం.

ఉదా : ఒక బ్రిడ్జిని నిర్మాణం చేసే సివిల్ ఇంజనీర్ నెలరోజులు పనిచేసినందుకు జీతాన్ని పొందుతాడు. జీతం వ్యక్తిగత ఫలితం. సివిల్ ఇంజనీర్‌గా నెలరోజులు తాను నిర్మించిన బ్రిడ్జి సామూహిక ప్రయోజనము.

వ్యక్తిగత ఫలముగా వచ్చిన జీతం తాత్కాలికం మాత్రమే. 'ఫలుగుటయా ఇతి ఫలం', అంటే ఫలము కొన్ని రోజులు మాత్రమే ఉంటుంది. కానీ మధురమైన రుచి ఉంటుంది. కొన్నిరోజుల తరువాత అది కుళ్లిపోవడమో, చెడిపోవడమో జరుగుతుంది. అదే విధంగా జీతం కూడా కొంత కాలానికి మాత్రమే పరిమితం. కానీ అది వచ్చినప్పుడు చాలా ఆనందంగా ఉంటుంది. కొద్ది కాలం తరువాత మళ్లా జీతం ఎప్పుడొస్తుందా అని ఎదురు చూస్తుంటాం.

ఇంజనీర్ నిర్మించిన బ్రిడ్జి రెండవ రకమైన ఫలితము. ఇది సామూహిక ఫలితం. ఈ బ్రిడ్జి నిర్మాణ కర్మ అనేది సమిష్టి జీవనానికికై ఉపయోగపడుతుంది.

ఉద్యోగిగా ఇంజనీర్ వ్యక్తిగత ఫలముపైనే దృష్టిని, అభిరుచిని, ఉత్సాహాన్ని చూపకుండా, సమిష్టి ఫలితంపైన కూడా దృష్టిని, అభిరుచిని, ఉత్సాహాన్ని ఉంచి బ్రిడ్జి నిర్మించినప్పుడు మాత్రమే కర్మ పరిపూర్ణమవుతుంది. అదే కర్మ యోగమవుతుంది.

అంటే సమాజ రూపంలో ఉన్న సర్వేశ్వరుడు నడయాడే బ్రిడ్జిని నిర్మిస్తున్నట్లుగా ఇంజనీర్ తన ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తిస్తే, అది మనో, బుద్ధి, అహంకారాలకు తృప్తినిచ్చి చిత్తమునకు ప్రశాంతతని కలుగజేస్తుంది. ఆ బ్రిడ్జి నుంచి వెళ్లేవారందరి మన్ననలకు పాత్రుడు కాగలుగుతాడు. ఈ రకమైన దృష్టి కర్మ పట్ల ఉన్నవాడు అవినీతి వంటి మహమ్మారి నుంచి దేశానికి విముక్తి లభిస్తుంది.

ఆధునిక దౌత్యంలో

'సరతి చరతీతి సూర్యాః' అంటుంది సనాతన ధర్మం. సూర్య భగవానుడు సంచార క్రమంలో తన దిక్కును మార్చుకుని ఉత్తరం వైపు పయనం సాగించే ఉత్తరాయణంలోనే యోగా డే జరుపుకుంటాం. ఉష్ణతాపానికి యోగాభ్యాసం విరుగుడు. 47 ముస్లిం దేశాలు సహా ప్రపంచంలోని 193 దేశాలు యోగాను ఆచరిస్తున్నాయి. సౌదీ అరేబియా, యూఏఈ, ఈజిప్టు, ఖతార్ వంటి దేశాల్లో మహిళలు క్రమం తప్పకుండా యోగాభ్యాసం చేస్తున్నారు. 'నాసా' వ్యోమగాములు మొదలు న్యూయార్క్ ఆసుపత్రుల్లో రోగుల వరకూ యోగాను పాటిస్తున్నారు.

కేంద్రం ఆధునిక దౌత్యానికి ప్రాచీన అభ్యాసాన్ని జోడించడంలో భాగంగా యోగాను విశ్వవ్యాప్తం చేసింది. ఇదే ఇప్పుడు 'గ్లోబల్ యోగా డే'గా మారింది. భారత్ నుంచి బాలీ వరకు, టోక్యో నుంచి టొరంటో వరకూ ప్రతిచోటా యోగా కేంద్రాలు వెలిశాయి. ప్రపంచ వ్యాప్తంగా ఉద్యమంగా మారిన యోగా భారీ పరిశ్రమ స్థాయికి ఎదిగి వందల కోట్లు ఆర్జిస్తోంది.

ఈజిప్టు రాజధాని కైరోలోని బరెన్ సౌధం యోగా డే కోసం ముస్తాబవుతోంది. సరిగ్గా 11ఏళ్ల క్రితం యోగాను అంతర్జాతీయ దినోత్సవంగా చేయాలని భారత ప్రధాని నరేంద్ర మోదీ ఐక్యరాజ్యసమితిని కోరినప్పుడు పశ్చిమ దేశాలు మినహా ముస్లిం దేశాలు పెద్దగా ఆసక్తి చూపలేదు. తర్వాత కాలంలో పరిస్థితి మారింది. గల్ఫ్ దేశాల్లో ముస్లిం మహిళలు ప్రత్యేక స్టూడియోలు ఏర్పాటు చేసి మరీ శిక్షణ ఇస్తున్నారు. కైరో నగరంలోని 'బరోన్ సౌధం'లో ప్రతి ఏటా యోగాడేను ఘనంగా నిర్వహిస్తారు.

భారత్ 2014 సెప్టెంబర్‌లో యోగాను అంతర్జాతీయం చేయాలని ఐక్యరాజ్యసమితి ముందు తీర్మానం ప్రవేశ పెట్టగానే 175 సభ్య దేశాలు ఆమోదం తెలిపాయి. గడచిన పుష్కరకాలంలో మరిన్ని దేశాలు యోగాను ఆచరించడం మొదలు పెట్టాయి. అరబ్బు ప్రపంచంలో యోగా సాధన దినచర్యగా మారింది. మత విశ్వాసాలతో సంబంధం లేకుండా యోగాను ఆచరిస్తున్నారు. అయితే కొన్ని దేశాల్లో సూర్యనమస్కారాన్ని మినహాయించి యోగాభ్యాసం చేస్తున్నదాఖలాలు ఉన్నాయి.

ఉగ్రవాదం, యుద్ధంలో ఉన్న లెబనాన్, సిరియా దేశాల ప్రజలు యోగాతో ఒత్తిడిని జయిస్తున్నారని అంతర్జాతీయ మీడియా కథనాలు చెపుతున్నాయి. దుబాయ్, అబూదబి, కైరోల్లో పెద్ద ఎత్తున యోగా స్టూడియోలు వెలుస్తున్నాయి. ఆరంభంలో కొన్ని ముస్లిం దేశాలు యోగాను మతవరమైన వ్యవహారమని భావించాయి. తర్వాత కాలంలో ప్రజల్లో ఆదరణ పెరిగే సరికి మిన్నకుండిపోయాయి.

2023 నుంచి సౌదీ అరేబియాలో యోగాభ్యాసం చేసేవారి సంఖ్య విపరీతంగా పెరిగింది. మరీ ముఖ్యంగా ఇస్లామిక్ దేశాల్లో మహిళలు యోగాను పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. 'సౌదీ అరేబియా యోగా స్కూల్" పేరిట 2004లోనే శిక్షణకేంద్రం ఏర్పాటు చేశారంటే. ముస్లిం దేశాల్లో యోగాకు పెరుగుతున్న ఆదరణ అర్థమవుతుంది. 2019నాటికే సౌదీ అరేబియా వ్యాప్తంగా 7వందల మంది యోగా టీచర్లు ఉన్నారు.

సౌదీ అరేబియా యోగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుమారు 10వేల మంది విద్యార్థులకు కేవలం ఏడాది వ్యవధిలో యోగా శిక్షణ ఇచ్చారు. టర్కీ, ఇరాన్, కువైట్, ఒమన్ దేశాల్లో దశాబ్ద కాలంగా యోగా కమ్యూనిటీలు ఔత్సాహికులకు శిక్షణ ఇస్తున్నాయి. అమెరికా సహా ఐర్లాండ్, కెనడా, సింగపూర్, ఆస్ట్రేలియా దేశాల్లో యోగాభ్యాసం విరివిగా ఉంది. ప్రపంచ వ్యాప్తంగా సుమారు 44కోట్ల మంది యోగాను అభ్యసిస్తున్నట్లు గణాంకాలు చెపుతున్నాయి. కెనడాలో 20శాతం ప్రజలు యోగా చేస్తున్నట్టు తెలుస్తోంది.

సింగపూర్ తీర ప్రాంతంలో ప్రతిరోజూ కొన్ని వేల మంది యోగాభ్యాసం చేస్తారు. ఆస్ట్రేలియాలో 12శాతం మంది ప్రజలు యోగా చేస్తారని 'ది ఆస్ట్రేలియన్" పత్రిక ఇటీవల ప్రచురించిన ఓ కథనంలో పేర్కొంది. వాయవ్య యూరప్ దేశమైన ఐర్లాండ్‌లోని పర్వత ప్రాంతాల్లో ప్రత్యేక శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేసి మరీ యోగా నేర్పిస్తున్నారు. ఐర్లాండ్ రాజధాని డబ్లిన్ లో సుమారు డజనుకు పైగా యోగా శిక్షణ కేంద్రాలున్నాయి. సుమారు ముప్పై లక్షల మంది అమెరికన్లు ప్రతిరోజూ యోగా కేంద్రాలకు వెళుతున్నట్టు 'మై విన్యాసా" వెబ్ సైట్ పేర్కొంది. కాలిఫోర్నియాలో బీచ్ యోగా, న్యూయార్క్‌లో హాట్ యోగా చాలా ప్రసిద్ధి. నిత్యం యుద్ధమైదానాలకు తరలిపోయే అమెరికా సైనికులు, ఉద్యోగ విరమణ చేసిన సైనికులు సమయం దొరికితే యోగా చేస్తున్నారని తెలుస్తోంది.

పశ్చిమ తీరంలోని సాన్ ఫ్రాన్సిస్కోలో పెద్ద ఎత్తున యోగా శిక్షణా కేంద్రాలున్నాయి. మన దేశంలో 13వేల నాలుగు వందల యోగా కేంద్రాలుంటే... అమెరికా వ్యాప్తంగా 24వేల యోగా స్టూడియోలున్నాయి. యూకేలో 4వేల 5వందల కేంద్రాలు, బ్రెజిల్‌లో 3 వేల 336, స్పెయిన్‌లో 2వేల 780, నెదర్లాండ్స్‌లో 1,980, మెక్సికోలో 1,977, ఇటలీలో 1,892, ఫ్రాన్స్‌లో 15వందలు, 1,225 యోగా శిక్షణ కేంద్రాలున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా సుమారు 70 వేల నుంచి లక్ష యోగా కేంద్రాలున్నాయనేది ఒక అంచనా.

థాయిలాండ్, ఇండోనేసియా, జపాన్ , కొరియా

దేశాల్లో ఈ మధ్య కాలంలో యోగాకు ఆదరణ పెరిగింది. తూర్పు ఆసియా దేశాల్లో వందలాది మంది యోగా ట్రయినర్లు స్టూడియోలు నిర్వహిస్తున్నారు. 35 దేశాల్లోని ఔత్సాహికులు ఆన్ లైన్ యోగా శిక్షణ తీసుకుంటున్నారు. థాయిలాండ్‌లోని బాలీ నగరంలో డజన్ల సంఖ్యలో యోగా స్టూడియోలున్నాయి. స్పెయిన్‌లోని బార్సిలోనా నగరం యోగా కేంద్రాలకు ప్రసిద్ధి. చైనాలో కోటి మంది యోగాను ప్రాక్టీస్ చేస్తున్నారు. 10 శాతం మంది చైనా కుబేరులు యోగాపై ఆసక్తి చూపిస్తున్నారు.

అరవయ్యో దశకం నుంచే విదేశాల్లో యోగాకు ప్రాచుర్యం ఉంది. అయితే గడచిన దశాబ్ద కాలంలో ఇది మరింత విస్తృతమైందంటారు రచయిత డేవిడ్ ఫ్రాలీ. పతంజలి యోగా సూత్రాలను ఇరానియన్ చరిత్రకారుడు ఆల్ బైరూనీ సిర్కా 1050లోనే అనువదించాడు. 19వ శతాబ్దం నాటికి దక్షిణాసియా

ప్రాచీన అభ్యాసం

వ్యాప్తంగా పర్షియా భాషలో యోగా విస్తారమైన సాహిత్యం వచ్చింది. పశ్చిమ దేశాల్లో పెరిగిపోతున్న విశృంఖలతను నివారించడానికి పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రులు, జైళ్లలో సైతం యోగా శిక్షణ ఇస్తున్నారు. 2014లో యోగాను అంతర్జాతీయ దినోత్సవంగా ప్రకటించిన తర్వాత ప్రాచీన అభ్యాసంపై ప్రపంచ వ్యాప్తంగా వేల సంఖ్యంలో అధ్యయనాలు జరిగాయి. సుమారు లక్ష పుస్తకాలు



యోగాపై వచ్చాయంటే ప్రాచుర్యం ఏ స్థాయిలో పెరిగిందో అంచనా వేయవచ్చు.

దక్షిణ కొరియాలో అత్యధికంగా 43శాతం మంది మహిళలు యోగా ఆచరిస్తున్నారు. అమెరికా, యూకే, స్పెయిన్ లో 33శాతం మంది మహిళలు, 10శాతం మంది పురుషులు యోగాభ్యాసం చేస్తున్నారు. 'యోగా అలియన్స్'' సంస్థ లెక్కల ప్రకారం అమెరికాలో యోగా ట్రయినర్లు 87శాతం మంది మహిళలే అని అంచనా వేసింది. 59శాతం మంది అమెరికా యోగా ట్రయినర్లు ఏడాదికి సగటున 75వేల డాలర్లు సంపాదిస్తున్నట్టు 'యోగా అలియన్స్'' అంచనా వేసింది. మరో 30శాతం మంది లక్ష డాలర్లు ఆర్జిస్తున్నారు.

2016 తర్వాత అమెరికాలో యోగాపై ఆసక్తి విపరీతంగా పెరిగింది. పశ్చిమాసియా, యూరప్ మాత్రమే కాదు ఆఫ్రికా దేశాలకూ యోగా వెళ్లింది. టునీషియా, అల్జీరియా, మొరాకో వంటి దేశాలకూ పాకింది. కోవిడ్ తర్వాత ప్రపంచ దేశాల్లో యోగాపై ప్రత్యేక ఆసక్తి పెరిగింది. అత్యాధునిక చికిత్సా విధానంగా భావించే అలోపతి సైతం కోవిడ్ సమయంలో నిశ్చేష్టగా మారిన నేపథ్యంలో ప్రాచీన భారతీయ అభ్యాసంపై మక్కువ పెరిగింది.

2012లో 17.8శాతం మంది యోగా ప్రాక్టీషనర్లు ఉంటే 2016లో అదికాస్త 28శాతానికి పెరిగింది. ఏటా అమెరికన్లు యోగాకోసం చేసే ఖర్చు 18 బిలియన్ డాలర్లు కాగా తలసరి ఖర్చు 63వేల డాలర్లుగా 'యోగా అలియన్స్'' సంస్థ అంచనా వేసింది. 2025నాటికి అమెరికా యోగా పరిశ్రమ 27బిలియన్ డాలర్లు ఆర్జించింది.

గడచిన దశాబ్ద కాలంలో యోగా మల్టీ బిలియన్ డాలర్ల బిజినెస్‌గా ఎదిగింది. ఒకప్పుడు ఆధ్యాత్మిక సాధనంగా ఉన్న యోగా, ఇప్పుడు ఫిట్నెస్ ట్రెండ్గా, ఆదాయ వనరుగా ఉపయోగపడుతోంది. ఆన్లైన్ కోర్సులు, శిక్షణా కేంద్రాలు, యోగాలో వాడే వస్తువుల అమ్మకాలతో యోగా ఒక పెద్ద వ్యాపారంగా మారిపోయింది. ప్రస్తుతం యోగా ప్రపంచంలోని టాప్ ఫిట్నెస్ ట్రెండ్స్లో ఒకటిగా మారింది. దీని కారణంగా యోగా రూ.లక్షల కోట్ల వ్యాపార సామ్రాజ్యమైంది.

2023లో ప్రపంచ యోగా పరిశ్రమ విలువ సుమారు 107.1 బిలియన్ డాలర్లుగా ఉందని గణాంకాలు చెపుతున్నాయి. 2030 నాటికి యోగా బిజినెస్ సుమారు 9.4శాతం వార్షిక వృద్ధి రేటుతో పురోగమిస్తుందని అంచనాలు వెలువడుతున్నాయి. ఇక ప్రపంచవ్యాప్తంగా 2026 చివరి నాటికి 215 బిలియన్ డాలర్ల నుంచి 370 బిలియన్ డాలర్ల వరకు పైగా చేరుకుంటుందని అంచనాలు ఉన్నాయి.

గడిచిన దశాబ్ద కాలంలో దాదాపు ప్రపంచంలోని అన్ని దేశాల్లోనూ యోగా అడుగు పెట్టింది. ఫలితంగా యోగా కేంద్రంగా వ్యాపార సంస్థలు పుట్టుకొచ్చాయి. యోగాశ్రమాలు, ట్రైనింగ్ సెంటర్లు, రిట్రీట్ సెంటర్లంటూ.. యోగాను చాలా మంది అనేక విధాలుగా ఆదాయం వనరుగా మలచుకున్నారు. యోగా శిక్షణ ద్వారా ప్రచారం కల్పిస్తూ ఎఫ్ఎమ్సీజీ కంపెనీలనే స్థాపించారు.

యోగా రెసిడెన్షియల్ ప్రోగ్రాంలు సహా ప్రపంచ వెల్నెస్ రిట్రీట్ బిజినెస్ 2024 నాటికి 225.5 బిలియలన్ డాలర్లుగా ఉందని గణాంకాలు చెబుతున్నాయి. ఇది ఈ ఏడాది చివరి నాటికి 10.5 శాతం సీఏజీఆర్-కాంపౌండ్ యాన్యువల్ గ్రోల్ రేట్ తో 249.59 డాలర్లకు చేరుకుంటుందని అంచనా. అలాగే 2029 నాటికి 366.82 బిలియన్ డాలర్లకు పెరిగే అవకాశం ఉన్నట్లు నిపుణులు అంచనా వేస్తున్నారు. ఒక్క యూకేలో నాలుగు వేలకు పైగా యోగా ఆధారిత పరిశ్రమలు, సంస్థలు స్థాపించారు.

ఐక్యరాజ్య సమితి 2015లో యోగాను అంతర్జాతీయ దినంగా ప్రకటించిన తర్వాత ప్రపంచంలోని అనేక దేశాలు యోగాను తమ తమ స్థానిక సంస్కృతులకు, స్థానికతకు అనుగుణంగా మార్చుకుంటూ..సరికొత్త అభ్యసన ప్రక్రియను ఆరంభించాయి. అమెరికాలో హాట్ యోగా, బిక్రం యోగా, బీచ్ యోగా చాలా ప్రసిద్ధి చెందాయి. తూర్పు ఆసియా దేశాలైన చైనా, జపాన్, ఉత్తర కొరియా, దక్షిణ కొరియా, మంగోలియా, తైవాన్ దేశాల్లో యోగాను మార్షల్ ఆర్ట్స్‌తో సమ్మిళితం చేసే ప్రయత్నం చేసి, ఔత్సాహికులను ఆకర్షిస్తున్నాయి.

ప్రాణాయామాన్ని 'బ్రీత్ వర్క్'పేరిట పరిచయం చేశాయి. ఆగ్నేయాసియా దేశాల్లో సైతం ఇదే తరహాలో యోగాను స్థానికతకు అనుగుణంగా మార్చుకున్నాయి. ఇండోనేసియాలోని బాలీ ద్వీపంలో 'బాలినీస్ హిందూ ఇజం'లోకి తర్జుమా చేసుకుని బాలినీస్ ఆశ్రమాలను స్థాపించారు. ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాల్లో యోగాను థెరపీగా చికిత్సా పద్ధతుల్లో వాడుతున్నట్లు తెలుస్తోంది. అమెరికాలో విన్యాస యోగా, రిస్టోరేటివ్ యోగాపై అమితమైన ఆసక్తి ఉన్నట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. కెనడాలో 'ఆక్రోయోగా', ఈజిప్టులో కెనెటిక్ యోగా, యూరప్ లో థెరపీ యోగాలు చాలా ప్రసిద్ధి. విదేశాల్లో నిర్మిస్తున్న యోగా స్టూడియోలకు కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు.

చిత్తశుద్ధి కోసం పతంజలి మహర్షి యోగ శాస్త్రాన్ని, వాక్‌శుద్ధి కోసం పాణిని వ్యాకరణాన్ని, కర్మశుద్ధి కోసం చరకుడు ఆయుర్వేద శాస్త్రాన్ని మనకు ప్రసాదించారు. ఇదే భారతదేశ గొప్పతనం. ప్రాచీన యోగ శాస్త్రాన్ని ప్రపంచానికి పరిచయం చేయాలనే సంకల్పం ఉన్నతమైంది. అయితే అది వ్యాపారంగా మారడం వల్ల విస్తృతి తగ్గుతుంది. యోగా సంస్థలు, ఔత్సాహిక యోగా శిక్షకులు చేసే ప్రయత్నాలు యోగా వ్యాపారీకరణను కొంతమేర నివారిస్తాయి.

ప్రీశాంత్ జోషి
సీనియర్ జర్నలిస్ట్

యోగా దినోత్సవానికి వేళాయే...

అంతర్జాతీయ యోగ దినోత్సవం-2026ను ఘనంగా, ప్రభావవంతంగా నిర్వహించే దిశగా ఆయుష్ మంత్రిత్వ శాఖ చర్యలు తీసుకుంటోంది. గత యోగా దినోత్సవాల అపూర్వ విజయాన్ని, గత ఏడాది(2025)లో సాధించిన విస్తృత ప్రచారం ఆధారంగా అంతర్జాతీయ యోగ దినోత్సవం-2026 కోసం సమగ్ర దృక్పథాన్ని అనుసరిస్తున్నట్లు ఆ మంత్రిత్వ శాఖ పేర్కొంది. 'ఆరోగ్యం, సామరస్యం, సామూహిక శ్రేయస్సు కోసం యోగా ఒక శక్తిమంతమైన సాధనమని, అన్ని మంత్రిత్వ శాఖలు, భాగస్వాముల సమన్వయ ప్రయత్నాలు యోగా అంతర్జాతీయ స్థాయిని మరింత పెంచుతాయని ఆ మంత్రిత్వ శాఖ కార్యదర్శి వైద్య రాజేష్ కొటేచా అన్నారు. గత సంవత్సరాల్లో ఏర్పరచిన బలమైన పునాదిపై అంతర్జాతీయ యోగ దినోత్సవం 2026 నిర్మితమవుతోందని అన్నారు. ప్రజా భాగస్వామ్యం, అంతర్జాతీయ సహకారంతో కొత్త కోణాలను ప్రవేశ పెడుతుందని చెప్పారు.

తెలుగు రాష్ట్రాల్లో ఏటా మాదిరిగానే ఈ సంవత్సరం కూడా (జూన్ 21) అంతర్జాతీయ యోగా దినోత్సం నిర్వహణకు ఏర్పాట్లు ముమ్మర మయ్యాయి. జాతీయ స్థాయిలో నిర్ణయించిన ముహూర్తం మేరకు ఈ నెల 21వ తేదీ ఉదయం 6 గంటలు సామూహిక యోగా కార్యక్రమం నిర్వహించేలా ప్రణాళిక ఖరారైంది. తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ ఎల్బీ స్టేడియం,గచ్చిబౌలి స్టేడియం. కేబీబఆర్ పార్కు, కన్హాశాంతివనం, పీవీ నర్సింహా రావు మార్గ్, సంజీవయ్య పార్క్, వివిధ యోగా కేంద్రాలలో ప్రత్యేక సామూహిక యోగా శిబిరాలు, తదితర ప్రదేశాలలో యోగా దినోత్సవం నిర్వహిస్తారు. అందుకోసం రాష్ట్ర ప్రభుత్వం, ఆయుష్ శాఖ,స్థానిక సంస్థల సంయుక్త సహకారంతో ప్రత్యేక ఏర్పాట్లు జరుగుతున్నాయి.

యోగా దినోత్సవానికి 50-100 రోజుల పాటు ఉచిత శిక్షణ శిబిరాలు నిర్వహించారు. పాఠశాలలు, కళాశాలలు, కార్పొరేట్ సంస్థలలో యోగా అవగాహన కార్యక్ర మాలు జరిగాయి. విద్యార్థులు, వృద్ధులు, ఉద్యోగులు.. అన్ని వర్గాల ప్రజలు పాల్గొనేలా ప్రత్యేక పిలుపునిచ్చారు.

అంతర్జాతీయ యోగాదినోత్సవాన్ని విజయవంతం చేయాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. 'యోగా కేవలం వ్యాయామం కాదు... అది ఒక సంపూర్ణ జీవన శైలి.కరోనా తరువాత ఆరోగ్యంపై అవగాహనతో పాటు యోగా ప్రాముఖ్యత మరింత పెరిగింది. శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతతకు నిత్యం యోగా చేయడం ఎంతో అవసరం. యువత యోగా అలవాటు చేసుకుంటే ఆరోగ్యకరమైన సమాజం ఏర్పడుతుంది' అని తమ సందేశంలవో పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యోగా దినోత్సవం నిర్వహణలో గత ఏడాది గిన్నిస్ బుక్ ఘనత సాధించిన నేపథ్యంలో ఈసారి రెట్టించిన ఉత్సాహంతో ఈ ఉత్సవ నిర్వహణకు కృషి చేస్తోంది. ప్రభుత్వం 'యోగాంధ్ర-2026' పేరుతో కోటి మంది భాగస్వామ్యంతో రాష్ట్రవ్యాప్తంగా 14 రోజుల పాటు (జూన్ 7 నుంచి 21 వరకు) ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టింది. 21వ తేదీన రాజధాని అమరావతిలో జరిగే ప్రధాన కార్యక్రమంలో కృష్ణానదిపై గల బైపాస్ వంతెనపై సుమారు 25 వేల మందితో యోగా ప్రదర్శన నిర్వహిస్తారు. వృద్ధాప్యంలోనూ ఆరోగ్యంగా జీవించేందుకు యోగాను జీవన విధానంగా ఎలా మలచుకోవాలి (యోగా ఫర్ హెల్దీ ఏజింగ్)అనే ప్రధాన ఇతివృత్తంతో యోగాంధ్ర' కార్యక్రమాన్ని తలపెట్టారు. దీనితో పాటు రాష్ట్రంలోని 28 జిల్లాల్లో ఒక్కొక్క విభిన్న ఇతివృత్తంతో ప్రముఖ పర్యాటక ప్రాంతాలు సహా మొత్తం 56 ప్రాంతాల్లో కోటి మందికిపై పాల్గొనేలా యోగా ప్రదర్శనలు ఏర్పాటవుతున్నాయి. అందుకోసం రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర పోర్టల్ ద్వారా ప్రత్యేక రిజిస్ట్రేషన్లు, డిజిటల్ లెర్నింగ్, జియో ట్యాగింగ్ సౌకర్యాలను అందుబాటులోకి తెచ్చింది.మన దేశం ప్రపంచానికి అందించిన అమూల్య జీవని విధానం యోగా. రోజువారీ జీవితంలో పెరుగుతున్న ఒత్తిళ్లు, ఆందోళనలు, అనారోగ్య సమస్యల పరిష్కారానికి యోగా అత్యుత్తమ ఔషధం' అని యోగాంధ్ర-2026 పోస్టర్ విడుదల సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు.

డా॥ ఆరవల్లి జగన్నాథస్వామి
సీనియర్ జర్నలిస్ట్

SURYA

Shaping Structures That Shape Tomorrow

Steel is what turns plans into lasting structures. Surya provides high-quality steel solutions that support construction, infrastructure, and development. Engineered for strength and consistency, they help projects move forward with confidence.

Because the future is built on what holds firm today.



SURYA HAI TOH BHAROSA HAI

Lighting | Wires and Cables | Professional Lighting | Fans | Appliances | Water Pumps | PVC and Water Tanks | Steel Pipes

I am SURYA | 50 YEARS OF TRUST | DURABLE PRODUCTS | ASSURED QUALITY

SURYA ROSHNI LIMITED | consumercare@surya.in | www.surya.co.in

TOLL FREE 1800 102 5657

'హిట్లర్' వ్యాఖ్య

హైడ్రా.. హిట్లర్.. ఈ రెండింటికీ అవినాభావ సంబంధం ఉందా? హైడ్రాకు హిట్లరే ఆదర్శమా? ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఓ బహిరంగ వేదికపై చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు రాష్ట్రంలో దుమారం రేపుతున్నాయి. ఓవైపు రాజకీయంగా ప్రకంపనలు పుట్టిస్తుండగా, మరోవైపు ముఖ్యమంత్రి తీరుపై జనం కూడా ముక్కున వేలేసుకుంటున్నారు. ఇటీవల బెంగళూరులో జరిగిన ఓ సదస్సులో హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) పేరుకు సంబంధించిన వివరణ ఇస్తూ, రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు జాతీయ స్థాయిలోనూ తీవ్ర చర్చకు దారితీశాం.

హైదరాబాద్‌లో చెరువులు, ప్రభుత్వ భూముల పరిరక్షణ పేరుతో రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా రూపొందించిన వ్యవస్థ 'హైడ్రా'. ఇది ఏర్పాటైనప్పటి నుంచి దాని పనితీరు వివాదాస్పదంగానే కొనసాగుతోంది. చెరువులు, ప్రభుత్వ భూములు, పార్కులు, రహదారులు, ఫుట్‌పాత్‌ల ఆక్రమణలను తొలగించడంలో ఈ సంస్థ సమర్థంగా వ్యవహరిస్తోందని ప్రభుత్వం చెబుతుండగా, ప్రతిపక్షాలు మాత్రం తీవ్రంగా విమర్శిస్తున్నాయి. అంతేకాదు.. క్షేత్రస్థాయిలో నిరుపేదలు, మధ్యతరగతి ప్రజలు గూడు లేని వాళ్లుగా రోడ్డున పడుతున్నారన్న వాదనలు ఉన్నాయి.

కేటీఆర్

ఇలాంటి సమయంలో ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా మరింత ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.

బెంగళూరులో ఓ వార్తాసంస్థ నిర్వహించిన ఒక సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా గురించి మాట్లాడుతూ.. "హైడ్రా" అనే పదానికి హిట్లర్‌తో సంబంధం ఉందని పేర్కొన్నారు. హిట్లర్ కోర్ టీమ్ పేరు హైడ్రా అని, అదే స్ఫూర్తితో తెలంగాణలో హైడ్రా అనే సంస్థను ఏర్పాటు చేశామని వ్యాఖ్యానించారు. బాధ్యతాయుతమైన ముఖ్యమంత్రి పదవిలో ఉండి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం పట్ల విపక్షాలు తీవ్రస్థాయిలో విమర్శలు లేవనెత్తాయి. ప్రపంచ చరిత్రలో అత్యంత వివాదాస్పద వ్యక్తుల్లో ఒకడైన అడాల్ఫ్ హిట్లర్ పేరును ఒక ప్రజాస్వామ్య దేశంలోని ముఖ్యమంత్రి ప్రస్తావించడం సహజంగానే చర్చకు దారి తీసింది. ముఖ్యంగా ప్రజా ఆస్తుల పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన ప్రభుత్వ సంస్థను హిట్లర్‌తో అనుసంధానం చేయడం వివాదాస్పదంగా మారింది.

హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (HYDRAA)ను తెలంగాణ ప్రభుత్వం 2024లో ఏర్పాటు చేసింది. చెరువులు, కుంటలు, నదులు, ప్రభుత్వ భూములు, పార్కులు వంటి ప్రజా ఆస్తులను ఆక్రమణల నుంచి రక్షించడం దీని ప్రధాన లక్ష్యంగా ప్రకటించారు. అక్రమ నిర్మాణాల తొలగింపు, ఆక్రమణల నిర్మూలన వంటి అంశాల్లో ఈ సంస్థ కీలకంగా వ్యవహరిస్తోంది. ప్రభుత్వం వివరణ ప్రకారం వేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములు, జలవనరులను తిరిగి స్వాధీనం చేసుకోవడంలో హైడ్రాను ఓ వాహకంగా ప్రభుత్వం వినియోగించుకుంటోంది. ఈ క్రమంలోనే హైడ్రాకు ప్రత్యేక అధికారాలు కట్టబెట్టింది. ఆ అధికారాలను అడ్డం పెట్టుకొని హైడ్రా హద్దులు దాటుతోందన్న విమర్శలు కూడా ఉన్నాయి. పలుమార్లు న్యాయస్థానాల నుంచి మొట్టికాయలు కూడా పడుతున్నాయి. కొన్ని సందర్భాల్లో హైకోర్టు కూడా హైడ్రా చర్యలపై ప్రశ్నలు లేవనెత్తింది. అయినప్పటికీ.. నిర్మాణాల కూల్చివేతల సమయంలో నోటీసులు, న్యాయపరమైన ప్రక్రియలు పాటించడం లేదన్న ఆరోపణలు తొలినుంచీ వస్తున్నాయి.

రాష్ట్రంలో హిట్లర్ వేడి

హిట్లర్ స్ఫూర్తితోనే 'హైడ్రా' ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో వేడి పుట్టించాయి. రేవంత్ వ్యాఖ్యలపై బీజేపీ, బీఆర్ఎస్‌లు విమర్శనాస్త్రాలు ఎక్కుపెట్టాయి. హిట్లర్, తుగ్లక్ కలిస్తే రేవంత్‌రెడ్డి అని బీజేపీ ఆగ్రహం వ్యక్తం చేసింది. రేవంత్ రెడ్డికి హిట్లర్ స్ఫూర్తి అని బీఆర్ఎస్ విమర్శించింది.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రమాదకరమైన హిట్లర్, ఎమర్జెన్సీ మైండ్‌సెట్ మరోసారి బహిర్గతం అయ్యిందన్నారు. యుద్ధంతో అతలాకుతలమైన ఇరాన్, ఇజ్రాయెల్ వంటి దేశాలలో జరిగే విధ్వంసాలతో హైదరాబాద్‌లోని కూల్చివేతలను పోలుస్తూ..తన నాయకుడు రాహుల్ గాంధీ భాషలోనే రేవంత్‌రెడ్డి కూడా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఎమర్జెన్సీ రోజుల నుండి హిట్లర్ దాకా కాంగ్రెస్ ఎప్పుడూ ప్రజల గొంతు నొక్కడానికే ప్రయత్నించిందని ఆరోపించారు. హిట్లర్ నుంచి స్ఫూర్తి పొందినట్లు బహిరంగంగా చెప్పడం ఆందోళనకరమని పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డి సిగ్గుతో తలదించుకోవాలని, తెలంగాణ ప్రజలకు భేషరతుగా క్షమాపణ చెప్పాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు మరింత ఘాటుగా స్పందించారు. హిట్లర్‌ను ఆదర్శంగా తీసుకున్నవారికి చరిత్రలో ఏర్పడిన పరిణామాలే ఎదురవుతాయని హెచ్చరించారు. హిట్లర్‌ను అనుసరిస్తున్న రేవంత్‌రెడ్డికి కూడా హిట్లర్‌కు పట్టిన గతే పడుతుందన్నారు. బీజేపీ కార్యకర్తలు తలుచుకుంటే సీఎం గ్రామాల్లో తిరగలేరని హెచ్చరించారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన ముఖ్యమంత్రి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదన్నారు. మరోవైపు.. బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి కూడా రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. హిట్లర్, తుగ్లక్ ఇద్దరి లక్షణాలు కలిసిన నాయకత్వంలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. హైడ్రా పేరుతో

్యలతో రాజకీయ దుమారం

పేదలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై స్పందిస్తూ, హైడ్రా ఒక 'హంతక ముఠా'లా పనిచేస్తోందని బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాక అధ్యక్షుడు కె.తారకరామారావు ఆరోపించారు. ప్రజల ఇళ్ల కూల్చివేతలను గొప్పగా చెప్పుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని వ్యాఖ్యానించారు. రేవంత్ డిక్టేటర్లను పూజిస్తారని, కూల్చివేతల గురించి గొప్పలు చెప్పుకుంటారని ధ్వజమెత్తారు. తెలంగాణ ప్రజలకు ఈ విషయం ముందే తెలుసని, రేవంత్ రెడ్డి మనస్తత్వం ఇప్పుడు దేశం మొత్తం ముందు బయటవడిందని విమర్శించారు.

జాతీయ స్థాయిలోనూ చర్చ

ముఖ్యమంత్రి వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాలకే పరిమితం కాలేదు. ఈ అంశంపై జాతీయ స్థాయిలోనూ చర్చ జరుగుతోంది. రేవంత్ రెడ్డి అనూహ్యంగా హిట్లర్‌ను కీర్తించడంపై పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ఈ విషయంపై స్పందిస్తూ, ఇవే వ్యాఖ్యలు ఒక బీజేపీ ముఖ్యమంత్రి చేసి ఉంటే దేశవ్యాప్తంగా ఫాసిజం, నాజీయిజం ఆరోపణలు వచ్చేవని అన్నారు.

జాతీయ మీడియా కూడా దీనిపై కథనాలు ప్రచురించింది. ప్రజాస్వామ్య వ్యవస్థలో పనిచేస్తున్న ప్రభుత్వ సంస్థను హిట్లర్‌తో అనుసంధానం చేయడం సరైనదేనా? అనే ప్రశ్నలను లేవనెత్తింది. కొందరు విశ్లేషకులు దీనిని రాజకీయ అతిశయోక్తిగా అభివర్ణించగా, మరికొందరు ప్రజా నాయకులు చారిత్రక అంశాలపై మరింత జాగ్రత్తగా మాట్లాడాలని సూచించారు.

హైడ్రా ఏర్పాటైనప్పటి నుంచి అనేక వివాదాలు ఎదుర్కొంటోంది. అక్రమ నిర్మాణాల తొలగింపు చర్యల్లో దుందుడుకు చర్యలు ఆందోళనకు కారణ మయ్యాయి. ఒకవైపు చెరువులు, నదులు, ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం కఠిన చర్యలు అవసరమని ప్రభుత్వం వాదిస్తోంది. మరోవైపు ఆ చర్యల్లో పారదర్శకత, నోటీసులు, న్యాయపరమైన ప్రక్రియలు పాటించడం లేదని విమర్శలు వస్తున్నాయి.

చరిత్రకారులు ఏమంటున్నారు?

ఈ వివాదంలో మరో ఆసక్తికర అంశం చూస్తే.. చారిత్రక వాస్తవాలపై జరిగిన చర్చ. కొన్ని వార్తా సంస్థలు, చరిత్రకారుల అభిప్రాయాలను ఉటంకిస్తూ హిట్లర్ కోర్ టీమ్‌కు "హైడ్రా" అనే పేరు ఉన్నట్లు ఆధారాలు లేవని పేర్కొన్నాయి. వాస్తవానికి రెండో ప్రపంచ యుద్ధ సమయంలో బ్రిటన్ నిర్వహించిన "ఆపరేషన్ హైడ్రా" అనే సైనిక చర్య చరిత్రలో ఉంది. అలాగే పాపులర్ కల్చర్‌లో, ముఖ్యంగా మార్వెల్ కామిక్స్, సినిమాల్లో "హైడ్రా" అనే కల్పిత నియో-ఫాసిస్ట్ సంస్థ ప్రసిద్ధి చెందింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యల్లో ఈ రెండు అంశాలు కలగలిసిపోయి ఉండవచ్చన్న విశ్లేషణలు కూడా వెలువడ్డాయి.

హైడ్రా చుట్టూ వివాదాలు

హైడ్రా ఏర్పాటైనప్పటి నుంచి అనేక వివాదాలు ఎదుర్కొంటోంది. అక్రమ నిర్మాణాల తొలగింపు చర్యల్లో దుందుడుకు చర్యలు ఆందోళనకు కారణ మయ్యాయి. ఒకవైపు చెరువులు, నదులు, ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం కఠిన చర్యలు అవసరమని ప్రభుత్వం వాదిస్తోంది. మరోవైపు ఆ చర్యల్లో పారదర్శకత, నోటీసులు, న్యాయపరమైన ప్రక్రియలు పాటించడం లేదని విమర్శలు వస్తున్నాయి. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగంపై కూడా హైడ్రా ప్రభావం పడిందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఇప్పుడు హిట్లర్ వ్యాఖ్యల నేపథ్యంలో హైడ్రా చుట్టూ ఇప్పటికే అలుముకున్న వివాదం మరింత పెరిగింది. హైడ్రా వివాదం, హిట్లర్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ చరిత్రతో అనుసంధానం చేస్తూ బీజేపీ విమర్శిస్తోంది. మరోవైపు.. బీఆర్ఎస్ హైడ్రా చర్యల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారనే వాదనను ముందుకు తెస్తోంది. ఈ వివాదం భవిష్యత్తులో తెలంగాణ రాజకీయాల్లో చర్చల్లో కూడా ప్రధానంగా ప్రభావం చూపించే అవకాశం కనిపిస్తోంది.

ప్రజాస్వామ్యంలో నాయకులు చేసే ప్రతి వ్యాఖ్యకు ప్రాధాన్యత ఉంటుంది. ముఖ్యంగా చరిత్రలో వివాదాస్పద వ్యక్తుల పేర్లు ప్రస్తావించినప్పుడు మరింత జాగ్రత్త అవసరం. అది కూడా రాజ్యాంగయుత పదవుల్లో ఉన్నవాళ్లు చేసే వ్యాఖ్యలు మరింత చర్చకు కారణమవుతాయి. ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న హైడ్రా-హిట్లర్ వివాదం కూడా దీనికి నిదర్శనంగా నిలుస్తోంది.

మొత్తానికి హైడ్రా పేరుపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో కొత్త చర్చకు నాంది పలికాయి. ప్రతిపక్షాలు బీజేపీ, బీఆర్ఎస్ రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేయగా, చరిత్రకారులు కూడా రేవంత్ వ్యాఖ్యల చారిత్రక ప్రామాణికతపై ప్రశ్నలు లేవనెత్తారు. మరోవైపు హైడ్రా పనితీరు, కూల్చివేతలు, ప్రజా ఆస్తుల పరిరక్షణ వంటి అంశాలు మళ్లీ చర్చకు వచ్చాయి. అయితే, ఈ వివాదం చివరికి ఒక కీలక ప్రశ్నను ముందుకు తెచ్చింది. ప్రజా ఆస్తుల పరిరక్షణ కోసం కఠిన చర్యలు అవసరమా? అవసరమైతే అవి ప్రజాస్వామ్య విలువలు, న్యాయపరమైన ప్రక్రియల పరిధిలోనే కొనసాగుతున్నాయా? ఈ ప్రశ్నలు భవిష్యత్తులో హైడ్రా పనితీరు, తెలంగాణ రాజకీయాలపై ప్రజల తీర్పును నిర్ణయించే అవకాశం కనిపిస్తోంది.

సుజాత గోపగోని
సీనియర్ జర్నలిస్ట్, 6302164068

కాలుష్య కోరల్లో గ

దక్షిణ గంగగా, జీవనదిగా ఖ్యాతిపొందిన గోదావరి నది నేడు కాలుష్య కోరల్లో కొట్టుమిట్టాడుతోంది. ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల మీదుగా ప్రవహించే ఈ నది లక్షల ఎకరాలకు సాగునీరు, కోట్లాది మందికి తాగునీరు అందిస్తూ పారిశ్రామిక అవసరాలను సైతం తీరుస్తోంది. కానీ పారిశ్రామిక వ్యర్థాలు, గృహ మురుగు, ప్లాస్టిక్ వినియోగం వల్ల ఈ పుణ్యనది 'గరళ గోదావరి'గా మారుతోంది.

గోదావరి నదికి సంబంధించి ధవళేశ్వరం బ్యారేజీ నుంచి మూడు ప్రధాన కాలువలు ఉమ్మడి జిల్లాలో తూర్పు, మధ్య డెల్టాల పరిధిలో సుమారు 2,400 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్నాయి. మధ్య డెల్టా కింద కోనసీమకు అమలాపురం కాలువ, గన్నవరం కాలువల ద్వారా అమలాపురం, రావులపాలెం, కొత్తపేట ప్రాంతాలకు సాగు,తాగునీరు సరఫరా అవుతోంది. తూర్పు డెల్టా కింద ధవళేశ్వరం నుంచి కాకినాడ వరకు కాలువల ద్వారా గోదావరి నీరు ప్రవహిస్తోంది. ఈ కాలువ ద్వారా కాకినాడ, పెద్దాపురం, సామర్లకోట, రామ చంద్రాపురం మునిసిపాలిటీలతో పాటు వందలాది గ్రామాలకు ఈ నీళ్లే ప్రధాన దిక్కు. పశ్చిమ డెల్టా కాలువ పశ్చిమ గోదావరి జిల్లాలోని నిడదవోలు, భీమవరం, ఏలూరు, నరసాపురం, పాలకొల్లు ప్రాంతాలకు కాలువ ద్వారా నీరు అందుతోంది. సురక్షితంగా కాపాడుకోవాల్సిన ఈ కాలువలను ఎక్కడికక్కడ వ్యర్థాలతో నింపేస్తున్నారు. కోళ్ల ఫారాల దగ్గర నుంచి రొయ్యల చెరువుల వ్యర్థాల వరకు, ఇంట్లో చెత్తాచెదారం నుంచి వాణిజ్య దుకాణాల వృథా వస్తువుల వరకు అన్నీ కాలువల్లోనే కలిపేస్తున్నారు. అనపర్తి, కడియం, బిక్కవోలు, ద్వారపూడి, సామర్ల కోట, కాకినాడ, కోనసీమ పరిధిలోని కాలువల్లో ఈ తరహా వ్యర్థాలు భయంకరంగా కలుస్తున్నాయి. పరిశ్రమల సైతం కాలుష్య జలాలను గుట్టుచప్పుడు కాకుండా కాలువల్లోకే మళ్లించేస్తున్నాయి. ఈ కాలువలన్నీ కలిసేది గోదావరి పాయల్లోనే. ఇక గోదావరి నదీతీరాన్ని ఆనుకొని ఉన్న సూక్ష్మ, భారీ పరిశ్రమలు, ప్రధానంగా పేపరు మిల్లుల నుంచి రసాయనాలతో కూడిన వ్యర్థ జలాలను శుద్ధి చేయకుండానే నేరుగా పైపుల ద్వారా వెంకటనగరం, తొర్రేడు ప్రాంతాల్లో వదిలేస్తున్నారు. వేమగిరి నుంచి సామర్లకోట వరకు అనేక గ్రామాల్లోని డ్రెయినేజీ అవుట్‌లెట్లు, సెప్టిక్ ట్యాంకుల పైపులు కాలువల్లోనే ఉంటున్నాయి.

తురగా నాగభూషణం
సీనియర్ జర్నలిస్ట్

విషపూరితమవుతున్న జలాలు

ప్రజారోగ్యంపై ప్రభావం కాలువల వెంబడి ఉన్న పంచాయతీలు, మునిసిపాలిటీలు మురుగును కాలువల్లోకి వదలడంవల్ల పవిత్ర జలాలు విషతుల్యంగా మారుతున్నాయి. తూర్పు, మధ్య డెల్టాల పరిధిలో 175 చోట్ల గోదావరి కాలువల నీళ్లు విషతుల్యంగా మారినట్లు మూడున్నరేళ్ల కిందటే జలవనరుల శాఖ గుర్తిం చింది. కాలువల వెంబడి వ్యర్థాలపై డ్రోన్లతో పంచాయతీలు, మునిసిపాలిటీలు సర్వే చేశాయి. కోనసీమ పరిధిలో రొయ్యల చెరువుల్లో వాడిన నీటిని పైపులతో గోదావరి కాలువలకు మళ్లించడం వల్ల నీరు విషమయం అవుతుండగా, ఆ నీటిని తాగే మూగజీవాలు తరచూ మృత్యువాత పడుతున్నాయి. నదీ జలాల్లో సాధారణ స్థాయి కంటే 10 రెట్లు అధికంగా ఇకోలీ, ఇతర బ్యాక్టీరియా ఉన్నట్లు ఓ అధ్యయనంలో తేలింది. ఇంతటి విషపూరితమైన నీటినే, నల్లాచానల్ నుంచి సుమారు 800 మీటర్ల దూరం ప్రవహించగానే ప్రధాన మంచినీటి విభాగం ఇంటెక్ పాయింట్ నుంచి లిఫ్ట్ చేసి, ఆ నీటినే శుద్ధిచేసి రోజుకు 175 ఎంఎల్‌డీ తాగునీరుగా రాజమహేంద్రవరం ప్రజలకు సరఫరా చేస్తున్నారు. అలాగే నగర పరిధిలో రోజుకు సగటున విడుదలయ్యే 60 ఎంఎల్‌డీల మురుగుకు గమ్యస్థానం గోదావరే అవుతోంది. ప్రతి రోజు సగటున 200 ఎంఎల్‌డీ వ్యర్థ జలాలు గోదావరిలో కలిసిపోతున్నాయి. కైలాసభూమిలో శవాల అవయ వాలు గోదావరిలోకి తోసేసే పరిస్థితి ఉంది. కళేబరాలు నదిలో కలుస్తున్నాయి.

విజృంభిస్తున్న ప్లాస్టిక్ మహమ్మారి

గోదావరికి ప్లాస్టిక్ వ్యర్థాలు పట్టిన అతిపెద్ద పీడ. రాజమహేంద్రవరం నగరంలో రోజుకు 160 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తవుతుంటే, అందులో 40 మెట్రిక్ టన్నుల మేర ప్లాస్టిక్ వ్యర్థాలే ఉంటున్నాయి. మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో రోజుకు 5 టన్నుల వరకూ ప్లాస్టిక్ వ్యర్థాలు పోగవుతుండగా, కనీసం 3 టన్నుల వరకూ నేరుగా గోదావరిలో కలిసిపోతున్నాయి. కాకినాడ జిల్లాలో ప్రధానంగా 150 టన్నులు, తూర్పుగోదావరి జిల్లాలో రోజుకు 200 టన్నులు, కోనసీమ జిల్లాలో 100 టన్నుల

వరకూ చెత్త ఉత్పత్తి అవుతోంది. మొత్తం 450 టన్నుల చెత్తలో ప్లాస్టిక్ వ్యర్థాల వాటా 50 శాతం పైనే ఉంటుందంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఒక్క ప్లాస్టిక్ కవరు భూమిలో కలవడానికి సుమారు 10 లక్షల ఏళ్లు పడుతుంది. వర్షం నీటిని భూమిలో ఇంకనివ్వక భూగర్భజలాలు తగ్గిపోతున్నాయి, డ్రైన్లు పూడికతో నిండిపోతున్నాయి, జలచరాలు మరణిస్తున్నాయి.

గత (2015) పుష్కరాలకు నదీ తీర ప్రాంతంలో ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించినా రెండేళ్ల తర్వాత పరిస్థితి మామూలే అయిపోయింది. గతేడాది మేలో ప్లాస్టిక్ కట్టడికి 370 దుకాణాల్లో దాడులు చేసి 4.75 మెట్రిక్ టన్నుల ప్లాస్టిక్ స్వాధీనం చేసుకొని, రూ. 10.65 లక్షల అపరాధ రుసుము విధించారు. అయినప్పటికీ రాజమహేంద్రవరంలో ఎస్వీజీ మార్కెట్, మెయిన్ రోడ్డు లాంటి ప్రాంతాల్లో ఒకసారి వినియోగించే ప్లాస్టిక్ అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. రెండేళ్ల కిందట అమృత్ 2.0లో 'నమామి గోదావరి' పేరిట కేంద్రం రూ.89 కోట్లు విడుదల చేయగా ఆవలో 50 ఎంఎల్‌డీ ఎస్‌టీపీ నిర్మిస్తున్నారు. శిథిలావస్థలో ఉన్న 30 ఎంఎల్‌డీ ప్లాంట్‌ను వినియోగంలోకి తీసుకురావడంతో పాటు, కాతేరు, మోరంపూడి వద్ద 20 ఎంఎల్‌డీ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రతిపాదన లున్నాయి. గతంలో రాజమహేంద్రవరం వ్యర్థ జలాలను శుద్ధిచేసి సముద్రంలోకి తరలించేందుకు రూ. 1500 కోట్లతో చేసిన ప్రతిపాదనలు, రూ. 400 కోట్లతో భూగర్భ కాలువ వ్యవస్థ ఏర్పాటు ప్రతిపాదనలు కార్యరూపం దాల్చలేదు.

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మే 25, 26 తేదీల్లో గోదావరి నదీ తీరంలో పర్యటించి, నదిలో మురుగు, ప్లాస్టిక్ వ్యర్థాలు కలవడాన్ని ప్రత్యక్షంగా చూసి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఆంధ్ర పేపర్ మిల్లు నుంచి వెలువడుతున్న వ్యర్థ జలాల నమూనాలను సేకరించాల్సిందిగా అధికారులను ఆదేశించిన ఆయన, పరిశ్రమలు కాలుష్య నిబంధనలను ఉల్లంఘిస్తున్నట్లు గుర్తించారు. ఈ కలుషిత నీటిపై స్పందిస్తూ, "ఈ నీళ్లలో స్నానం చేస్తే పుణ్యం కాదు.. రోగాలు వస్తాయి" అని హెచ్చరించిన పవన్ కల్యాణ్, రాష్ట్రానికి పారిశ్రామిక



అభివృద్ధి ఎంత ముఖ్యమో పర్యావరణ పరిరక్షణ కూడా అంతే ముఖ్యమని స్పష్టం చేశారు. వెంటనే అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించి, 2027 గోదావరి పుష్కరాలకు సుమారు 10 కోట్ల మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున రూ. 8,600 కోట్లతో చేపట్టాల్సిన పనుల జాప్యంపై అధికారుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. గత పుష్కరాల నాటి తొక్కిసలాట వంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టు దిట్టమైన చర్యలు తీసుకోవాలని, ప్రణాళికాబద్ధంగా, నాణ్యతతో కూడిన పనులు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు.

ఈ కాలుష్య మహమ్మారి నుంచి నదికి విముక్తి కలిగించేందుకు 'స్వచ్ఛ గోదావరి – పవిత్ర పుష్కరాలు' పేరిట ఒక సమగ్ర కార్యాచరణ ప్రణాళికను ప్రకటించారు. ఇందులో భాగంగా 5 జిల్లాల పరిధిలో గోదావరిలోకి రోజుకు కలుస్తున్న 104 మిలియన్ లీటర్ల పట్టణ మురుగు, 8.38 మిలియన్ లీటర్ల గ్రామీణ మురుగు, 32 మిలియన్ లీటర్ల పేపర్ మిల్లు వ్యర్థాలు, 13.24 మిలియన్ లీటర్ల ఆక్వా కాలుష్యాన్ని అడ్డుకోవడానికి కఠినమైన ఆదేశాలు జారీ చేశారు. పుష్కరాల నాటికి 262 గ్రామ పంచాయతీలను మురుగు రహితంగా తీర్చిదిద్దాలని, గృహ మురుగు నీటి నిర్వహణకు వీబీజీ రాంజీ పథకం కింద మ్యాజిక్ డ్రైన్లు, బ్లాక్ వాటర్ కోసం సామాజిక ఇంకుడు గుంతలు నిర్మించాలని సూచించారు. పట్టణాల్లో మురుగునీటిని ప్లాంట్ల ద్వారా పూర్తిగా శుద్ధి చేసిన తర్వాతే నదిలోకి వదలాలని, ఇందుకోసం పీసీబీ మంజూరు చేసిన రూ. 100 కోట్లతో పాటు స్వచ్ఛాంధ్ర నిధులను వాడుకోవాలన్నారు. అలాగే, కాలుష్యాన్ని నిరంతరం పర్యవేక్షించడానికి ఆర్టీజీఎస్ తరహాలో సీసీ కెమెరాలతో అనుసంధా నించిన కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసి, దీని పర్యవేక్షణ బాధ్యతను అత్యున్నత స్థాయి టాస్క్‌ఫోర్స్‌కు అప్పగిస్తున్నట్లు వెల్లడించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై దశల వారీగా నిషేధాన్ని పక్కాగా అమలు చేయాలని గోదావరి ప్రాంత మున్సిపాలిటీలను ఆయన ఆదేశించారు.

నదీ జలాలను కాలుష్య కాసారంగా మార్చుకోవడం మొత్తం జీవావరణానికే ప్రమాదకరం. గోదావరిని కాపాడుకోవాలంటే అధికారులలో చిత్త శుద్ధి,ప్రజల్లో చైతన్యం అవసరం. జూట్, వస్త్ర సంచుల వినియోగంపెంచాలి, ఇతర వస్తువుల తయారీకి కుటీర పరిశ్రమలు ప్రోత్సహించాలి. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేస్తేనే జీవనది అయిన గోదావరికి నిజమైన ప్రక్షాళన జరుగుతుంది. ★

కళింగ, ఆంధ్ర రాజ్యాలకు మధ్య అతిపెద్ద శక్తి గోదావరి నది. అనుమకొండ నుండి బయలుదేరిన మహా సైనిక పటాలం ఆ నదీ తీరానికి వచ్చి ఆగింది. తెలుగు సామ్రాజ్యం కోసం అహర్నిశం కృషి చేస్తున్న కాకతీయ రాజ్య యుద్ధ వ్యవస్థలో నదీ నిపుణులు ఎంతో మంది ఉన్నారు. కృష్ణ, గోదావరి, పెన్నా..పెద్ద నదులతో పాటు,పాతిక ఉప, చిన్న నదులు తెలుగునేలపై ఉన్నాయి. కాబట్టి గొప్ప నదీ నిపుణులు ఉండటంలో విశేషం ఏమీలేదు.

గోకర్ణుడు..

ఈ కళింగ యుద్ధవేళ కాకతీయ సైన్యాన్ని గోదావరి నది దాటించడానికి గణపతిదేవుడు ఎంపిక చేసిన నదీ నిపుణుడు కర్ణుడు. యుద్ధ నిపుణుల్లో అత్యంత ముఖ్యుడు. వేల లక్షల సైనిక పారావారాన్ని నదులను దాటించడంలో దక్షిణావర్త రాజ్యాలలో పేరెన్నికగన్న ఒకరిద్దరిలో అగ్రగణ్యుడు. పూర్తిగా తెలుగువాడు. అతని తండ్రి తాతలు కరికాలచోళుని కాలంలో కావేరి నది తీరాల వద్ద జరిగిన యుద్ధాలలో పాల్గొన్నవారు.

గోదావరినదిపైన, నదిలోపల అంగుళం అంగుళం తెలిసినవాడు. నదీ మతల్లి తెలుగు రాజ్యాలలోకి ప్రవేశించిన చోటు నుండి సముద్రంలో కలిసే చోటు వరకు, ప్రధాన నదీ మతల్లితో పాటు ఆమెకు ఎన్ని ఉపనదులు, ఎన్ని పాయలు ఉంటే అన్ని చోట్ల ఎక్కడెక్కడ ఎంతెంత లోతు ఉంటుందో, ఏ కాలంలో ఏ మాసంలో గోదావరి తల్లి వేగం ఎలా ఉంటుందో,రాత్రి అమ్మ ఎలా నిదురిస్తుందో, పగలు ఎలా కబుర్లు చెబుతుందో, కోపం వస్తే ఎలా రెచ్చిపోతుందో.. కొన్ని తాళ్ల లోతున ఆ తల్లి.. అట్టడుగున ఎలా ఉంటుందో క్షుణ్ణంగా తెలిసినవాడు ఈ గోకర్ణుడు.

చిన్నకళ్లు, నిడుపైన ముక్కు. బలుపు తక్కువ-కండ పటిష్టం ఎక్కువ. నీటిలో నాని నాని నాచు పట్టినట్లు నలుపు ఆకుపచ్చల మిశ్రమ శరీర వర్ణం..

ఓ మహా మత్తగజం అంత ఎత్తులో ఉన్నాడు. ఏ వైపునకైనా అతివేగంగా దూసుకుపోయే ఓ చురుకైన మహా మత్స్యంలా కనిపిస్తున్నాడు.

"అంతా సిద్ధమా గోకర్ణా..! ఎక్కడ మనం గోదావరితల్లిని దాటగలమో.. నిర్ణయం తీసుకున్నారా? మనం ఎప్పుడు కదలాలి? వంతెనలు పూర్తి అయ్యాయా? ఎన్ని నిర్మించారు?" అడిగింది రుద్రమదేవి.

చిన్నగా నవ్వాడు గోకర్ణుడు.

"అది అనుకున్నంత చిన్నపని కాదమ్మా.. గోదావరినదిపై ఏమీ నిర్మించలేదు."

"అరె?!.. అనుమకొండలో మహామండ లేశ్వరులు నిర్ణయం తీసుకున్న సమా వేశంలో మీరు కూడా ఉన్నారు కదా..!దాదాపు ఏడాది దాటింది మనం నిర్ణయం తీసుకుని. ఇప్పటివరకు ఎందుకు నిర్మించలేదు?ఇన్ని లక్షలమంది ఇంత సామగ్రితో, ఏనుగులు, గుర్రాలు, ఎడ్లబళ్లు.. ఇవన్నీ ఎలా.. ఎలా.. దాటాలి?" అన్నదామె.

ఎంత ఖడ్గ యోధురాలో.. అంత నిర్వహణా సమర్థురాలు రుద్రమ. దాదాపు పాతికేళ్లుగా తండ్రి గణపతిదేవునికి సహాయంగా నిలబడి.. మహా యోధులతో కలసిమెలసి యుద్ధ తంత్రాలు రచిస్తూ స్వయంగా యుద్ధాలు చేస్తోంది. గొప్ప యోధురాలుగా గుర్తింపు తెచ్చుకుంటోంది.

రుద్రమదేవి ప్రతిభ గోకర్ణుడు విని ఉన్నాడు. కాని ఓ మహానదిని మహా సైనిక పారావారం దాటడం అంటే ఏదో పడవలోనో.. వంతెన మీదనో.. దాటడం అని రుద్రమ భావిస్తున్నట్లు గోకర్ణుడు గుర్తించాడు.

"ఏం గోకర్ణా.. ఎందుకు నిర్మించలేదు??" తన ధోరణిలో మళ్లీ రెట్టించింది.

"నిర్మిస్తే కళింగులు ఇప్పటికే ధ్వంసం చేసేసి ఉండేవారమ్మా.."

నాలిక కరుచుకుంది రుద్రమ. 'అవును కదూ..' మరి ఎలా అన్నట్లు చూసింది.

"ఒకసారి నది వద్దకు వెళదాం యువరాణి.." అన్నాడు వినయంగా తలవాల్చి.

"ఓ.. అది నాకెంతో సంతోషం. పద పద.." ఉత్సాహంగా కదిలింది. ఆమె ప్రధాన పరిచారిక కైక, ప్రధాన సహాయకుడు కుశప్ప, అంగరక్షకుల బృందం అప్పుడే అక్కడికి చేరుకున్నారు. అందరిని గొల్లెనలోనే ఉండమని చెప్పి ఆమె గోకర్ణుని వెంట బయటకు నడిచింది.

పరమపావని గోదావరి నది ప్రశాంతంగా రుద్రమకు స్వాగతం చెబుతోంది. వినీల కుంతలాలు ఉదయపు నీరెండకు ఆరబెట్టు కుంటున్నట్లు..కనుచూపు పొడవునా నేలా నింగి కలిసిన

గణపతిదేవుడు

40

'జాగృతి' నిర్వహించిన స్వర్గీయ కొండపాక కిషన్‌రావు స్మారక నవలల పోటీలో ప్రథమ బహుమతి పొందిన రచన

బిందువు వరకు గోదారమ్మ చిన్నగా కదలాడుతోంది. ఆకాశంలో ఆమెపై రంగురంగుల పిట్టలు ఎగురుతూ ఆమె ఒడిలో కదలాడుతున్న పిల్లచేపలతో కబుర్లు చెబుతున్నాయి. ఆ ముచ్చటగొలిపే పిట్టలతో నీటి నుండి పైకెగసి ఏవేవో ముచ్చట్లు చెబుతున్న చేపలు. అవి తిరిగి నీటిని చేరినప్పటి బుడుంగు శబ్దం.. గిర్రున శబ్దిస్తూ గిరుగిర్రున వేగంగా పల్టీలు కొడుతూ అక్కడే తిరుగుతున్న రకరకాల పిట్టలు.. వెనగ్గా పైన నీలినీలి ఆకాశం..

ఆ దృశ్యం ఎంతో మనోహరంగా ఉంది రుద్రమకు. ఆమె కోసమే ప్రత్యేకంగా కుట్రపు వారు కుట్టిన యుద్ధ దుస్తులలో ఆమె చాలా సౌకర్య వంతంగా కదలుతోంది. శలాకలా..బాగా నూరిన మహాఖడ్గంలా..నిత్యమూ నిర్వహించే వ్యాయామం, యోగాసనాలతో పాటు తపస్సులాంటి ధ్యానంతో నునవుదేరిన బిగుతైన శారీరక పటుత్వంతో మువురమ్మల యువ మూలపుటమ్మలా ఉంది తప్ప ముగ్గురు ఆడ పిల్లల తల్లిలా లేదు రుద్రమదేవి. ఎంతటి మహావీరుడయినా ఎదురుపడితే వినయంగా వంగి నమస్కరించాలనిపించే గొప్ప వ్యక్తిత్వ ఆకర్షణ ఆమె సొంతం. ఆమె స్త్రీలతో ఎంత సౌకర్యవంతంగా ఉండగలదో మగయోధులతోనూ అంతే కలివిడిగా ఉండగలదు.

తాను పోరాడేది మగవీరులతో అని రుద్రమ ఎప్పుడూ మరచిపోదు.

ఉదయపుగాలి సన్నని ఈలపాట పాడుతూ రుద్రమను చుట్టి జానపదాలు అలపిస్తోంది. ఆ ఆహ్లాద ఉదయాన్ని ఆస్వాదిస్తున్న రుద్రమతో...

"అలా..అదిగో..అటు..ఆ దూరంగా ఓసారి దృష్టి సారించండి యువరాణీ.." అన్నాడు గోకర్ణుడు.

"ఎటు?.."

అతడు వేలితో చూపుతున్నవైపు చూస్తూ అక్కడ గోచరమౌతున్న ఏవో కదలికలు గుర్తించడానికి కళ్లు చికిలించి చూస్తోందామే.

"అదిగో..అక్కడ నదికి అవతల. కళింగ సైనికుల శిబిరం అది. మనం సగం గోదాట్లో ఉండగానే విష పుబాణాలో..బరిసేలో విసిరి మనల్ని చంపేస్తారు."

చివ్వున ఆమె చేయి అప్రయత్నంగా కటి వద్ద ఉన్న చురక పైకి వెళ్లింది.

"నదిని దాటడం దిగ్విజయంగా జరిగితే మనం యుద్ధం సగం గెలిచినట్లే.."

కళింగపై యుద్ధం అనగానే తండ్రి అన్నమాట రుద్రమకు స్ఫురించింది. అప్రయత్నంగా అంది.

"మరి.. ఆవల ఒడ్డున శత్రువులు సిద్ధంగా ఉన్నప్పుడు..మనం నదిలోకి రాగానే దాడి చేయ గలిగినప్పుడు.. మనం నదిని దాటడం ఎలా?"

గోకర్ణుడు ఆమె యువరాణి అని కూడా మరచి పెద్దపెట్టున నవ్వాడు.

రుద్రమ కోపగించుకోకపోగా తానే ఏదో తప్పు మాట్లాడినట్లు అమాయకంగా అతన్ని చూస్తోంది.

గోకర్ణుడు తమాయించుకుని, "క్షమించండి యువరాణి. అదే ఖండ ఖండాతరాల నుండి సముద్రాలు దాటి వచ్చి రాజ్యాలు గెలిచినవారు. నదుల అవతల, ఇవతల రాజ్యాల పోరాటాలు.. అన్ని ఈ అంశం చుట్టూనే తిరుగుతాయి.

వేల లక్షల సైన్యాన్ని నదులు దాటించాడంలోనే అసలు సిసలు యుద్ధం ఉంది.అలెగ్జాండరు మన పంచ నదులను ఎలా దాటాలో తెలియక, దాటడానికి నానా కష్టాలు పడి అక్కడే సగం చచ్చాడు." అంటూ కదిలాడు.

"వీడెవడో చిన్నవాడు కాదు..అందుకనే తండ్రి గారు ఇతన్ని అంతగా అభిమానిస్తారు" అనుకుంది రుద్రమ.

గోదావరి నీటి అంచును తాకుతూ నడుస్తూ గోకర్ణుడు ఆమెకు తన ప్రణాళికను వివరిస్తుంటే ఎన్నడూ వినని ఆ గొప్ప విషయాలు విభ్రమంగా ఆలకిస్తూనే.. రేపు అవతల కళింగ సైన్యపు సంసిద్ధతను పరికిస్తోంది రుద్రమ.

దాదాపు గంట కాలం తన ప్రణాళికలు వివరించాడు గోకర్ణుడు.

అతని ప్రతిభకు చేతులెత్తి నమస్కరించాలి అనిపించింది రుద్రమకు.

అంతా విన్నాక మాత్రం ఓ ముఖ్యమైన ప్రశ్న వేసింది.

"నది వెడల్పు ఎక్కువగా ఉన్నచోట నదిని దాటుతారా?లేక నది వెడల్పు తక్కువగా ఉన్నచోట దాటుతారా?"

గోకర్ణుడు ఆమెను అభినందించాడు.

"మంచి ప్రశ్న యువరాణీ!గోదావరి వెడల్పు ఎక్కువగా ఉంటే లోతు తక్కువగా ఉంటుంది. నిజమే. కానీ దాటడానికి ఎక్కువ సమయం పడుతుంది. మనం మునిగినా ప్రాణాపాయం తక్కువ. కానీ శత్రువు వల్ల అపాయం చాలా ఎక్కువ. వెడల్పు తక్కువగా ఉంటే లోతు ఎక్కువగా ఉంటుంది. వెడల్పు తక్కువ వల్ల శత్రువు గుర్తించే లోపుగానే మనం ఆవలి తీరం చేరవచ్చు. కానీ లోతు ఎక్కువ వల్ల మనం మునిగిపోయే ప్రమాదం ఎక్కువ."

రుద్రమ ఆలోచనలో పడిపోయింది. ఏది ఏమైనా నది దాటడం ఓ అద్భుతమే అనుకుంది.

"తమరికి ఆసక్తి ఉంటే నదీగర్భంలోకి వెళ్లి అక్కడ ఏనుగులను ఎలా నిలబెట్టాలో వివరిస్తాను. వస్తారా?" అడిగాడు గోకర్ణుడు.

ఉత్సాహంతో ఆమె కళ్లు పెద్దవి అయ్యాయి. "ఏంటేంటి!! ఏనుగులను నీళ్ల లోతుల్లో నిలబెడ తారా?భలే భలే. ఓ..నేను సిద్ధం.. పదపద.." అంది చిన్నపిల్లలా.

అప్పుడే దగ్గరగా నవ్వుల కలకలం వినిపించింది.

తమ్ముడు మురారిదేవుడు. ఓ బృందంతో గోలగోలగా కబుర్లు చెబుతూ వస్తున్నాడు. అక్కను చూసి చేయి ఊపాడు. ఆ స్నేహితులు చేతులు జోడించి వినయంగా వంగారు. అందరూ కులీన కుటుంబాల యువకుల్లా కనిపించారు.

రుద్రమ ఆశ్చర్యపోయింది. ఇక్కడికి వచ్చి కేవలం రెండు రోజులయ్యింది. ఈ రెండు రోజుల్లోనే పదిమంది కుర్రాళ్లను జేరబెట్టడం..అనుమకొండలో

మత్తి భానుమూర్తి

మురారి తల పంకించి అతని వందనాన్ని స్వీకరించాడు. మళ్లీ రుద్రమ' 'తమ్ముడూ! నేను గోకర్ణుడితో నదీగర్భంలోకి వెళుతున్నాను. అక్కడ వరుసగా ఏనుగులను రెండు వరసలుగా మొహరించి వాటిపై తాత్కాలిక తెప్పలను నిర్మించి సైనికులను దాటిస్తారట. నాకు చాలా ఆసక్తిగా ఉంది. నువ్వూ వస్తావా..?" అడిగింది ఉత్సాహంగా.

మురారి ముఖం చిట్లించుకున్నాడు. "అది ఆ ఉప్పరులు, జాలరుల పని.. మనమెందుకు వెళ్లడం అక్కా! నీకు ఆసక్తి ఉంటే వెళ్లు. నేను రాను. నాకు గోదావరిని దాటే సమయం చెబితే చాలు. నువ్వు ఆయనతో చర్చించి నిర్ణయించు. నేను కళింగ మహారాజు తల నరికి కందుక క్రీడ ఆడడానికి ఉత్సాహపడుతున్నా.."

మిత్రులతో తిరుగుతున్నట్లు తిరగడం చూసి తమ్ముడి తత్వం తెలిసిన రుద్రమకు ఆశ్చర్యం కలిగించలేదు కాని మురారి యుద్ధాన్ని కూడా ఏదో కాలక్షేప ప్రక్రియగా తీసుకుంటున్నాడా?అన్న ఆలోచన కొంత ఇబ్బంది పెడుతోంది.

చురుగ్గా అంది. "మురారీ!ఈయన గోకర్ణుడు. తండ్రిగారు నది దాటడం కోసం నిర్దేశించిన నదీ నిపుణులు."

గోకర్ణుడు అప్పటికే మురారిని పైకి క్రిందికి పరిశీలనగా చూస్తుండగా రుద్రమ చెప్పగానే మోకాళ్లపై కూర్చుని తలవంచి వినయంగా నమస్కరించాడు. "యువరాజులకు వందనాలు.. నాపేరు గోకర్ణుడు.."

మురారి తల పంకించి అతని వందనాన్ని స్వీకరించాడు. మళ్లీ రుద్రమ "తమ్ముడూ!నేను గోకర్ణుడితో నదీగర్భంలోకి వెళుతున్నాను. అక్కడ వరుసగా ఏనుగులను రెండు వరసలుగా మొహరించి వాటిపై తాత్కాలిక తెప్పలను నిర్మించి సైనికులను దాటిస్తారట. నాకు చాలా ఆసక్తిగా ఉంది. నువ్వూ వస్తావా..?" అడిగింది ఉత్సాహంగా.

మురారి ముఖం చిట్లించుకున్నాడు. "అది ఆ ఉప్పరులు, జాలరుల పని.. మనమెందుకు వెళ్లడం అక్కా! నీకు ఆసక్తి ఉంటే వెళ్లు. నేను రాను. నాకు గోదావరిని దాటే సమయం చెబితే చాలు. నువ్వు ఆయనతో చర్చించి నిర్ణయించు. నేను కళింగ మహారాజు తల నరికి కందుక క్రీడ ఆడడానికి ఉత్సాహపడుతున్నా.."

ఇద్దరూ మరేమీ మాట్లాడలేదు.

మిత్రులతో వెళ్లిపోయాడు మురారిదేవుడు.

తిరిగి గొల్లనలోకి వెళ్లారు ఇద్దరు. ముఖ్య యుద్ధ వీరులనందరిని సమాయత్తపరచి వారికి గోకర్ణుని పరిచయం చేసింది. ఒక్కరోజు కాదు..రెండు రోజులు అంతా క్షుణ్ణంగా గోదావరి నది దాటడంపై తంత్రాలు చర్చించారు.

మూడవరోజు గోకర్ణుడు తన బృందాన్ని కూడా రంగంలోకి దింపాడు. దాదాపు వెయ్యిమంది. వాళ్లంతా కోన మండల రాజ్యాలలో సుప్రసిద్ధులైన సగరులు, ఉప్పరులు, జాలరులు. నిత్యమూ గోదావరి నదీ పాయల్లో, కాలువల్లో తిరుగుతుంటారు. కోన రాజ్యాలలోని అన్ని మండలాలలో, స్థలల్లో, గ్రామాల మధ్య ఎన్నో కాలువల రూపంలో గోదావరి ప్రవహిస్తుంటుంది. అందుచేత అక్కడ సహజంగా ఎక్కువ మంది నీటి నిపుణులుగా ఎదిగారు.

అలాంటి వారిలో మెరికల్లాంటి వారిని ఏరుకుని తన బృందంగా చేసుకున్నాడు గోకర్ణుడు.

కేవలం నడుముకు చిన్న గుడ్డముక్క కట్టుకుని ఎదురుగా నిలబడిన ఆ నదీ నిపుణుల బృందాన్ని చూసి కాకతీయ యోధులు తెల్లబోయారు. ఈ గోచిగాళ్లకు అపార నైపుణ్యాలున్నాయా? అన్నట్లు చూశారు.

"వెయ్యి మంది వెయ్యి గోకర్ణులు కావచ్చు" అనుకుంది రుద్రమ.

నీటిస్తంభన విద్య, మహాతుఫానులు, వరదల్లో కూడా నీటిలో ఈదడం, నీటి అడుగున కూడా స్పష్టంగా చూడ గలగడం, నీటి జంతువులతోనూ, చేపలతోనూ కూడా మాట్లాడగలగడం, నీటి అలల కదలికలను బట్టి వాతావరణాన్ని పసిగట్టడం, వర్షాన్నిబట్టి నది ఎంత లోతు పెరిగిందో,నీటి ఉధృతి ఎంత ఉందో చెప్పగలగడం..

రాత్రి నది..ఉదయం నది.. మధ్యాహ్నం నది.. సంధ్యవేళ నది.. ఇలా గోదావరమ్మ ఏ కాలంలో ఎలా ప్రవర్తిస్తుందో వారందరికీ క్షుణ్ణంగా తెలుసు.

తమ నైపుణ్యాన్ని రంగరించి యుద్ధ సమయాల్లో నదుల వద్ద వీరు చేసే వీరోచిత అద్భుతాలు వర్ణించడానికి పండితుల భాష, కల్పన చాలవు. మహా వృక్షాలను సునాయాసంగా విరిచి తెప్పలుగా చేసేసి ఏటికి ఎదురు ఈదగలరు. నది ఆ చివర నుండి ఈ చివరకు మోకు కట్టి మనుష్యులను నది దాటించగలరు. ఏనుగు తోక, గుర్రం మెడ పట్టుకుని సముద్రాలు దాటగలరు. నీటి అడుగున పెద్ద తిమింగలమంత చేపను కూడా నీటిలోనే పట్టి బంధించగలరు. ముఖ్యంగా సాధారణ వ్యక్తులు పట్టుకోలేనంత లావైన తాళ్లు, మోకులు నడుముకు చుట్టుకుని మునిగిపోయిన పడవలను, నది అడుగున బురదలో కూరుకుపోయిన ఓడలను పట్టి బయటకు లాగగలరు.నీటిపాములు కరచినా, మహాచేపలు నోరు తెరిచి మింగినా ఏమీ కాదు. వాటిని ఛేదించి చక్కగా ఈదుతూ బయటపడగలరు.

విశేషం ఏవిటంటే ఇంతటి నిపుణులు చాలా అమాయకుల్లా ఉండటం. వెర్రిచూపులు చూడటం. తక్కువ మాట్లాడటం.ఎదుటివారితో వాదనకు దిగక పోవడం.ఎవరు ఏం చెప్పినా తల ఊపి వినడం. అన్నింటిని మేళవించి అద్భుత సాహసాలు చేయడం వారికి తాత ముత్తాతల నుండి వస్తోన్న సంప్రదాయ విద్య.

ఇక్కడికి వచ్చిన కాకతీయయోధులకు గోకర్ణుడి బృందపు శక్తియుక్తులపై అనుమానాలున్నా.. నది దాటడానికి ఈ బృందాన్ని మహామండలేశ్వరులు నిర్ణయించారు కాబట్టి అంతా ఆ బృందంతో నది దాటే విధానాలపై చర్చించడానికి సమాయత్త మయ్యారు.

"మనం ఐదు బృందాలుగా ఐదు ప్రదేశాల నుండి నదిని దాటబోతున్నాము. అందుకు తగిన ప్రణాళిక సిద్ధం చేశాము. అ ఐదు బృందాలకు నా మిత్రులు బాణమయ, లాలప్ప, సంగరప్ప, బాలయ, వరదయ ఐదుగురు నా మిత్రులు నాయకత్వం వహిస్తారు."

గోకర్ణుడు వారిని పరిచయం చేస్తుండగా ఒక్కొక్కరు లేచి వందనం చేస్తున్నట్లు వంగి మళ్లీ కూర్చుంటున్నారు.

"మహాయోధులారా! మీరు కూడా మా వాళ్లతో కలిసి పనిచేయడానికి ఐదుగురు నాయకులను చెప్పండి. ఈ లోగా నేను, రుద్రమాంబ అమ్మవారు నదీగర్భంలోకి వెళ్లి వస్తాము. అమ్మవారికి అన్ని చూపి వివరిస్తాను"అంటూ లేచాడు గోకర్ణుడు. రుద్రమ కూడా ఉత్సాహంగా లేచి అతని వెంట కదిలింది.

గొల్లెన బయటకు వచ్చారు. వెంట ఆమె పరిచారికలు, అంగరక్షకులు కూడా వచ్చారు. అందరిని అక్కడే ఉండమని ఆజ్ఞాపించి రుద్రమ గోకర్ణుడితో అతడు చెప్పిన చోట అతనితో నదిలోకి ప్రవేశించింది.

రుద్రమకు సహజంగా చిన్ననాటినుండి ఈత తెలుసుకాని ఆమె నిర్మిత తటాకాలలో, మెట్ల బావులలో స్నానం చేస్తూ ఈత కొడుతుంది. కాని సహజ నదులలో, కాలువల్లో సముద్రంలో ఆమె ఎప్పుడూ స్నానం చేయలేదు. ఇక నదుల్లో ఈత కొట్టడం నదీగర్భంలోకి వెళ్లడం అసలెప్పుడూ జరగలేదు. యుద్ధంలో భాగంగా ఆమె నదుల వద్దకు వెళ్లడం మొదటిసారి.

ఓ నదీ నిపుణుడు చూపుతున్న దారి వెంట మొదటిసారి ఆమె నది అట్టడుగు నేలను తాకింది.

అయితే దేనికీ భయపడని మహాయుద్ధ యోధురాలు రుద్రమ గోదావరిలోకి దిగింది. తెలిసిన బాటలో నడుస్తున్న వాడిలా గోకర్ణుడు ముందుకు పోతుంటే, అన్ని వైపులా చూస్తూ కొత్త

కొత్తగా కనిపించే వాటికి ముచ్చట పడుతూ, ఆశ్చర్య పోతూ, దారి తప్పుతూ..మళ్లీ దారికొస్తూ ఓ అమూల్య అనుభవాన్ని రుద్రమ అనుభూతిస్తోంది.

ఆమె తన ఒడిలోకి రావడం గోదారమ్మకు ముద్దొచ్చినట్లు.. అలలు రుద్రమను మృదువుగా తాకుతున్నాయి. స్వచ్ఛమైన గోదారమ్మ లోలోతులలో ఎంత అద్భుత ప్రపంచాన్ని దాచుకుందో చూస్తూ రుద్రమ పరవశించిపోతోంది. ఆ చేపలు,ఆ నాచు, ఆ అనాహత నాదం,ఆ నీటి స్వచ్ఛత ఆమెను విభ్రాంతి పరుస్తున్నాయి. ఆమె ఆగినప్పుడు.. ఆమె చేయి పట్టి ముందుకు తీసుకుపోతున్నాడు గోకర్ణుడు.

అలా పోయి పోయి నీటి అడుగుకు చేరి అక్కడొక గుట్ట మీద నిలదొక్కు కున్నాడు. నిలబడలేక తేలిపోతున్న రుద్రమను చేయిపట్టి నిలబెట్టాడు. అక్కడ ఏదేదో చేతులూపుతూ అర్థమయ్యేలా చెప్పాడు. ఇలాంటి గుట్టలపై ఒకదాని వెంట ఒకటిగా మహాగజాలను..ఆ అంచు నుండి ఈ అంచువరకు నిలబెట్టుకుంటూ పోతారని చూపాడు. ఆమె మంచి విద్యార్థినిలా వింటోంది.

అప్పుడు చూపించాడు గోకర్ణుడు. ఆ గుట్ట ప్రక్కనున్న పెద్ద గోతిని.

అందులోకి ఏనుగు జారితే ఇక అంతే. పైన కదలుతున్న సైనికులు, గుర్రాలు, ఎడ్లబళ్లు అన్ని గోదాట్లో పడిపోతాయి. చివ్వున కదిలి అతని చేయి పట్టుకుంది ఆమె.

అప్పుడే అనుకోని సంఘటన జరిగింది.

ఓ పదిమంది ఆగంతకులు చుట్టుముట్టారు. దగ్గరగా...దూరంగా చుట్టూ తిరుగుతున్నారు. వాళ్ల చేతుల్లో చురకత్తులు, వాటిని పుచ్చుకున్నతీరు చూస్తుంటే రుద్రమను, గోకర్ణుని చంపడానికే వచ్చినట్లున్నారు. వారిద్దరు వారిని గుర్తించారు. వాళ్లంతా గంట క్రితం యువరాజు మురారిదేవుని మిత్రబృందంగా కని పించిన వారు. ఇద్దరూ ముఖాలు చూసుకున్నారు. మురారి లాంటి కాకతీయ యువరాజు కూడా వాళ్లను మిత్రులుగా భ్రమించాడంటే శత్రువు ఎంత బలమైనవాడో రుద్రమకు అర్థమైంది.

ఆమె నిద్రలో కూడా యుద్ధానికి సిద్ధమై ఉంటుంది. నడబంధంలో ఉన్న చురకను వేగంగా బయటకు తీసింది.

కానీ ఈ నీటి యుద్ధంలో చురక సరిపోదు.. ఎలా..ఎలా..!!

గోకర్ణుడు ఆమె చేయి పట్టుకోగా ఆమె చురక ఝళిపిస్తోంది. వాళ్లూ అలాగే చురకలతో వీళ్లిద్దరి వెంట తిరుగుతూనే ఉన్నారు. గోకర్ణుడు అలా అలా ఆమెను వ్యూహాత్మకంగా ముందుకు తీసుకుపోయి పోయి ఓ చోట నదీగర్భంలో మరింత అడుక్కి ఆమెను వేగంగా గుంజుకు పోయాడు. ఆమె అతని వెంట పోతూనే ఉంది. పోయి పోయి నదీగర్భం అట్టడుగున ఆగాడు. రుద్రమ చేయి వదిలాడు. ఓ చోట వెదకి చేత్తో నదీ గర్భపు నేలలో గుచ్చి ఉన్న పెద్ద కరవాలాన్ని పైకి తీశాడు.

దిగ్భ్రమతో చూస్తుండిపోయింది రుద్రమ. మళ్లీ మరో చోట వెదకి మరో పెద్ద ఖడ్గాన్ని పైకి తీశాడు.

కరవాలమా?ఖడ్గమా?అన్నట్లు చూశాడు. ఆమె ఖడ్గం కోరుకుంది. అభినం దనగా చూసి ఆమెకు ఖడ్గం అందించి తాను కరవాలం పట్టుకున్నాడు గోకర్ణుడు.

ఇద్దరూ ఆయుధాలతో వెనక్కు తిరిగి వేగంగా కదిలారు. అప్పుడు చూశారు శత్రు యువకులు. క్షణకాలం భ్రాన్తపడిపోయారు. ఈ నదీగర్భంలో వీళ్లకు అంత భయంకరమైన ఆయుధాలు ఎక్కడివి అన్నట్లున్నాయి వాళ్ల చూపులు. అప్పుడే యుద్ధానికి సిద్ధమన్నట్లు గోకర్ణుడు రుద్రమ రెక్కపట్టుకుని చివ్వున పైకి ఎగరేశా డు. ఆమె ఎగిరి అతని వీపుపైకి చేరింది. లేచి నిలబడి ఖడ్గం వడుపుగా పట్టి గిర్రుగిర్రున తిప్పుతోంది. నీటిలో గోదావరి అడుగున ఆమె గోకర్ణుడి వీపుపై నిలబడి చేస్తున్న ఖడ్గప్రహారాలు చూస్తే ఎవడికైనా జడుపు పుట్టాల్సిందే. జడుపు పుట్టిన శత్రు యువకులు తోకముడిచినట్లు లిప్తకాలంలో వెనక్కు తిరిగి వేగంగా పారిపోసాగారు. వాళ్లను వెంబ డించి వెంబడించి తరిమారు రుద్రమ, గోకర్ణుడు.

వాళ్లు కనిపించకుండా మాయమయ్యాక నీటిపైకి ఎగిశారు రుద్రమదేవి, గోకర్ణుడు.

నదీ యుద్ధంలో మొదటి దశ విజయవంత మైనట్లు వారి ముఖాలలో ఆత్మవిశ్వాసం తొణికస లాడుతోంది.

* * *

గోదావరి నదిపై కాకతీయ సైన్యం.. అర్ధరాత్రి చిమ్మ చీకటి.

దివిటీలు, కాగడాలు ఏమీ లేవు. కేవలం కళ్లతో ఆ గాడాంధకారంలో కొంత సైన్యం తమ తమ ఆయుధాలను పట్టుకుని నదితీరం వెంట నడుస్తు న్నారు. కాస్త వెనగ్గా గుర్రాలు, ఏనుగులు.. వీలయి నంత తక్కువ శబ్దం చేసేలా వాటిని నడిపిస్తున్నారు అశ్వికులు, మావటీలు.వాటి మధ్యగా ఎడ్లబళ్లు, కాకతీయ సైనికపటాలం. అందరి వద్దా బహు బరువైన యుద్ధ సామాగ్రి. అవన్నీ మోస్తూ మౌనంగా ఏకదీక్షతో నడుస్తున్నారంతా. పోయి పోయి ఓ నిర్దేశిత ప్రదేశంలో గోదావరి నది అంచున ఆగారు.

ఈ బృందం నది పైన కొంత దూరం వెళ్లి గోకర్ణుడు చెప్పిన చోట ఆగింది. అది ఆయన యుద్ధ తంత్రం..

ఆ సాయంత్రం సంధ్యవేళ.. గోకర్ణుడు చెప్పినట్లుగా కొన్ని మహా గజాలను మెల్లగా రేవులోకి తీసుకుపోయారు మావటీలు. గోకర్ణుడు మరి కొందరు అతని బృంద సభ్యులు రేవులోకి దిగి ఆ మత్తగజాలను లోపలికి తీసుకుపోతున్నారు. అవన్నీ మునిగిపోయినట్లు లోతుల్లోకి వెళ్లి పోయి ఈదుతున్నాయి. వాటి దంతాలను, తొండాలను పట్టుకుని గోకర్ణుడు, అతని మనుష్యులు లోలోపలికి తీసుకుపోయి గోదావరి రేవు అట్టడుగున ఓ నిర్దేశిత ప్రదేశాన్ని ఎంచుకుని అక్కడ వాటిని వరసగా నిలబెట్టసాగారు. ఒకడు ఒక్క ఊపున ఆ మహామత్త గజం పైకి ఎక్కాడు. అప్పుడతడు నీటి పైభాగం వరకు కనిపిస్తున్నాడు.

అప్పుడు మరో బృందసభ్యుడు మరికొన్ని మహామత్తగజాలను మళ్లీ నీటిలోకి దింపగా లోపలున్న గోకర్ణుని బృందం వాటిని మరికొంత అవతలగా మరో వరుసగా నిలబెట్టసాగాడు.

ఒడ్డున ఉన్న మరో బృంద సభ్యుడు మరొకరికి ఏదో పురమాయించగా వాడు చీకటిలోనే పరుగుపెట్టాడు.

(సశేషం)

రష్యా-ఆఫ్ఘనిస్తాన్‌లు మే 27న సహకార ఒప్పందంపై సంతకాలు చేసి ప్రపంచాన్ని ఆశ్చర్యంలో ముంచెత్తాయి. తనకు వ్యతిరేకంగా ఆఫ్ఘనిస్తాన్‌లో పనిచేస్తున్న ఐసిస్-కే ఉగ్రవాద సంస్థను అణచివేయడం ఈ ఒప్పందం కుదుర్చుకోవడంలో రష్యా ముఖ్య లక్ష్యం. పశ్చిమ దేశాలు తప్పుకున్నాక, ఈ ప్రాంతంలో రష్యా తన ప్రాబల్యాన్ని పెంచుకోవాలని చూస్తోంది. ఇందులో భాగమే తాలిబన్ ప్రభుత్వంతో ఒప్పందాలపై సంతకాలు చేయడం.రష్యా సెక్యూరిటీ కౌన్సిల్ సెక్రటరీ సెర్గీ షోయిగ్, తాలిబాన్ రక్షణ మంత్రి మౌలావీ మహ్మద్ యాకూబ్ ముజాహిద్‌లు ఈ ఒప్పందాలపై సంతకాలు చేశారు. రష్యా గత ఏడాది జూలైలో తాలిబాన్ ప్రభుత్వాన్ని అధికారికంగా గుర్తించిన మొదటి దేశంగా నిలిచిన సంగతి తెలిసిందే.

ISF రష్యా-ఆఫ్ఘ భారత్‌పై ప్ర

రష్యా-ఆఫ్ఘనిస్తాన్ మధ్య కుదిరిన తాజా ఒప్పందం ప్రకారం ఆఫ్ఘనిస్తాన్‌లో ఉన్న పాత సోవియట్, రష్యన్ సైనిక పరికరాలు, ఆయుధాల మరమ్మతులకు రష్యా సహాయం చేస్తుంది. రష్యాలోని 'తాతర్‌స్తాన్' ప్రాంతానికి చెందిన కంపెనీలు దీనికి అవసరమైన విడిభాగాలను అందిస్తాయి. రష్యా సహాయంతో ఏర్పాటు చేసే సైనిక మరమ్మతు సెంటర్ల ద్వారా స్థానిక ఆఫ్ఘన్ ప్రజలకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఉగ్రవాద నిర్మూలన కోసం ఇరుదేశాల మధ్య నిఘా సమాచార మార్పిడి జరుగుతుంది. తజికిస్తాన్, ఉజ్బెకిస్తాన్ వంటి మధ్య ఆసియా దేశాల సరిహద్దులను సురక్షితంగా ఉంచడమూ రష్యా ప్రధాన లక్ష్యం. ఈ దేశాలను రష్యా తన రక్షణ వలయంగా భావిస్తుంది. ఆఫ్ఘనిస్తాన్ నుండి రష్యా, ఇతరదేశాలకు హెరాయిన్, మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అడ్డుకోవడానికి ఇరు దేశాలు సరిహద్దు భద్రతను పటిష్టం చేయనున్నాయి. ఆఫ్ఘన్ భద్రతా సిబ్బందికి రష్యా రక్షణ నిపుణులు సాంకేతిక శిక్షణను అందిస్తారు. ఆఫ్ఘనిస్తాన్‌లోని విలువైన ఖనిజాలు (ముఖ్యంగా లిథియం, రాగి, గ్యాస్ వనరులు) తవ్వకాలకు పెట్టుబడులు పెట్టడానికి రష్యన్ కంపెనీలు ఆసక్తి చూపుతుండటం విశేషం.

ముందు వరుసలో చైనా

రష్యాతో పాటు చైనా కూడా తాలిబన్ ప్రభుత్వంతో సంబంధాలను బలోపేతం చేసుకోవడంలో ముందు వరుసలో ఉంది. అయితే, రష్యా సైనిక పరంగా అడుగులు వేస్తుంటే, చైనా ఆర్థిక పరంగా వ్యవహరిస్తోంది. చైనా తన ప్రతిష్టాత్మక బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ పరిధిలోకి ఆఫ్ఘనిస్తాన్‌ను చేర్చాలని చూస్తోంది. చైనా కంపెనీలు ఇప్పటికే ఆఫ్ఘనిస్తాన్‌లోని రాగి, చమురు క్షేత్రాల తవ్వకాల ఒప్పందాలను దక్కించుకోవడం గమనార్హం. అమెరికా సేనల ఉపసంహరణ తర్వాత, ఆ ప్రాంతంలో భద్రతా బాధ్యతలను ప్రాంతీయ శక్తులే చూసుకోవాలనేది చైనా-రష్యాల ఉమ్మడి వ్యూహం. రష్యా, చైనా, ఇరాన్, పాకిస్తాన్‌లతో కూడిన చతుర్భుజ కూటమి ద్వారా ఆఫ్ఘనిస్తాన్ స్థిరత్వాన్ని పర్యవేక్షిస్తు న్నారు. చైనాకు ఉన్న ఏకైక భద్రతా భయం 'తూర్పు తుర్కిస్తాన్ ఇస్లామిక్ ఉద్యమం' ఉగ్రవాదులు. తాలిబన్లు తమ భూభాగాన్ని చైనాకు వ్యతిరేకంగా ఉపయోగించ నివ్వబోరనే హామీపైనే చైనా వీరికి మద్దతు ఇస్తోంది.

మనదేశంపై మిశ్రమ ప్రభావం

రష్యా-తాలిబాన్ల సాన్నిహిత్యం ప్రభావం మనదేశంపై మిశ్రమంగా ఉండనుంది. గతంలో తాలిబన్‌లను పాకిస్తాన్ తన వ్యూహాత్మక కీలుబొమ్మ లుగా భావించేది. అయితే, ఇటీవల పాకిస్తాన్-తాలిబన్‌ల మధ్య సరిహద్దు ఘర్షణలు పెరిగాయి. ఇప్పుడు రష్యా రంగంలోకి దిగడం వల్ల, ఆఫ్ఘనిస్తాన్ పూర్తిగా పాకిస్తాన్ లేదా చైనా చేతుల్లోకి వెళ్లకుండా సమతుల్యత ఏర్పడుతుంది. ఇది భారత్‌కు అనుకూలాంశం. ఇరాన్‌లోని చబ్బహార్ పోర్ట్ ద్వారా మధ్య ఆసియా మార్కెట్లకు చేరుకోవాలనేది భారతదేశ దీర్ఘకాలిక వ్యూహం. రష్యా-ఆఫ్ఘన్ ఒప్పందం వల్ల ఆ ప్రాంతంలో స్థిరత్వం వస్తే, భారత్ ఆఫ్ఘనిస్తాన్ గుండా రష్యాకు రవాణా మార్గాలను మెరుగు పరుచుకోవచ్చు. భారత్ ఇప్పటికీ తాలిబన్‌లతో దౌత్య, సాంకేతిక సంబంధాలను కొనసాగిస్తున్న ప్పటికీ, వారిని అధికారికంగా గుర్తించలేదు. రష్యా తాలిబన్ ప్రభుత్వాన్ని గుర్తించినట్లే భారత్‌పై కూడా అలాంటి ఒత్తిడి పెరుగుతున్నది. కాశ్మీర్‌లో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా తాలిబన్‌ల వైఖరిని భారత్ నిశితంగా గమనిస్తోంది. రష్యా ద్వారా తాలిబన్‌ల సైనిక సామర్థ్యం పెరిగితే, అది భవిష్యత్తులో ఇతర తీవ్రవాద సంస్థల చేతుల్లోకి వెళ్లకుండా చూడటం భారత్‌కు రక్షణపరంగా కీలకమైన సవాలు.

భారత్ వ్యూహాత్మక అడుగులు

రష్యా-ఆఫ్ఘనిస్తాన్ సైనిక ఒప్పందం, ప్రాంతీయ సమీకరణల మార్పుల నేపథ్యంలో, భారతదేశం అత్యంత జాగ్రత్తగా, తన ప్రయోజనాలు దెబ్బతిన కుండా వ్యూహాత్మకంగా అడుగులు ముందుకు వేస్తోంది. పాకిస్తాన్ ఒంటరిగా మారుతున్న తరుణంలో, భారత్ తన భద్రతను కాపాడుకుంటూనే ప్రాంతీయం గా పట్టును సాధించడానికి తాలిబన్ ప్రభుత్వంతో ప్రయోగాత్మక దౌత్యం నెరపుతూ, కాబూల్‌లోని తన 'టెక్నికల్ మిషన్' ద్వారా సంబంధాలను కొనసాగిస్తోంది. తాలిబన్‌లను అధికారికంగా గుర్తించకపోయినప్పటికీ, వారితో నిరంతరం సంప్రదింపులు జరుపుతోంది. ఆఫ్ఘనిస్తాన్‌కు గోధుమలు, మందులు, వైద్య పరికరాలను సరఫరా చేయడం ద్వారా భారత్ అక్కడి ప్రజల్లో, ఆ ప్రభుత్వంలో తనపై గల సానుకూలతను కాపాడుకుంటోంది. తాలిబన్‌లు పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా మారడం వల్ల, భారత్‌కు వ్యతిరేకంగా పని చేసే లష్కరే తోయిబా, జైషే మహ్మద్ వంటి ఉగ్రవాద సంస్థలకు ఆఫ్ఘనిస్తాన్ మద్దతు లభించ కుండా భారత్ దౌత్యపరమైన ఒత్తిడి తెస్తోంది. పాకిస్తాన్ మీదుగా కాకుండా, ఇరాన్‌లోని చబ్బహార్ పోర్ట్ ద్వారా ఆఫ్ఘనిస్తాన్-మధ్య ఆసియా దేశాలకు రవాణా మార్గాన్ని బలోపేతం చేయడం భారత్ అనుసరిస్తున్న అతిపెద్ద వ్యూహం. ఇటీవల ఇరాన్‌తో కుదుర్చుకున్న దీర్ఘకాలిక ఒప్పందాల నేపథ్యంలో భారత్ తన వ్యూహాన్ని మరింత వేగంగా అమలు చేస్తోంది. రష్యా-ఆఫ్ఘన్ సైనిక ఒప్పందం కుదిరి నప్పటికీ, రష్యాతో మనదేశానికున్న బలమైన సంప్ర దాయ రక్షణ సంబంధాల ద్వారా తన ఆందోళనలను మాస్కోకు తెలియజేస్తోంది. ఆఫ్ఘనిస్తాన్‌లో రష్యా సైనిక ఉనికి భారత్‌కు ముప్పుగా మారకుండా ఉండేలా

...ఒప్పందం: ...భావం

తెరవెనుక దౌత్యం నెరపుతోంది.

పాక్ కట్టడి, ఉగ్ర సవాళ్లు

ఈ ఒప్పందం వల్ల ఆఫ్ఘనిస్తాన్‌పై పాకిస్తాన్‌కు ఉన్న పట్టు పూర్తిగా తగ్గిపోయింది. తాలిబన్‌లు ఇప్పుడు పాకిస్తాన్‌పై ఆధారపడకుండా రష్యా, చైనాల మద్దతు పొందుతున్నారు. ఇది భారత్‌కు అనుకూలాంశం. ఆఫ్ఘనిస్తాన్ పూర్తిగా పాక్ నియంత్రణలోకి వెళ్లకుండా ఇది అడ్డుకుంటుంది. ఐసిస్-కే వంటి ఉగ్రవాద సంస్థలను అణచివేయడానికి రష్యా-తాలిబన్ల చేతులు కలపడం వల్ల ఆ ప్రాంతంలో స్థిరత్వం వచ్చే అవకాశం ఉంది.

రష్యా సహాయంతో ఆఫ్ఘనిస్తాన్‌లోని పాత సోవియట్ సైనిక పరికరాలు, ఆయుధాలను మళ్లీ ఆధునీకరించనున్నారు. భవిష్యత్తులో ఈ ఆయుధాలు లేదా సాంకేతికత పాకిస్తాన్ మద్దతు ఉన్న జైషే మహ్మద్, లష్కరే తోయిబా వంటి భారత్ వ్యతిరేక ఉగ్రవాద సంస్థల చేతుల్లోకి వెళ్లకుండా భారత్ జాగ్రత్తలు తీసుకోవాలి.

పశ్చిమ దేశాలనుంచి రక్షణ కొనుగోళ్లు

సంప్రదాయకంగా భారత్ తన రక్షణ అవసరాల కోసం రష్యాపైనే ఎక్కువగా ఆధారపడేది. అయితే, రష్యా ఇప్పుడు తాలిబన్లతో రక్షణ ఒప్పందం చేసుకోవడం, ఉక్రెయిన్ యుద్ధం కారణంగా ఆయుధాల సరఫరాలో ఆలస్యం అవుతుండటంతో, భారత్ రష్యాపై ఆధారపడటాన్ని తగ్గిస్తోంది. అమెరికా, ఫ్రాన్స్, ఇజ్రాయెల్ నుండి రక్షణ పరికరాలను భారత్ ఎక్కువగా కొనుగోలు చేస్తోంది. దౌత్యపరమైన వ్యత్యాసాలు ఉన్నప్పటికీ, రష్యా నుండి భారత్ కొనుగోలు చేసే చౌక ముడిచమురు వ్యాపారం యథావిధిగా కొనసాగుతోంది. రష్యా-ఆఫ్ఘనిస్తాన్ సరిహద్దులు సురక్షితంగా ఉంటే, భారత్ నిర్మిస్తున్న ఇంటర్నేషనల్ నార్త్-సౌత్ ట్రాన్స్‌పోర్ట్ కారిడార్ మరింత విజయవంతమవుతుంది.

అమెరికాతో పెరుగుతున్న బంధం

రష్యా-ఆఫ్ఘనిస్తాన్ రక్షణ ఒప్పందం, ఆ ప్రాంతంలో చైనా-రష్యాల ప్రాభవం పెరుగుతున్న నేపథ్యంలో, భారత్-అమెరికా మధ్య రక్షణ బంధం మునుపెన్న డూ లేనంతగా బలపడుతోంది. చైనా, రష్యా, తాలిబన్ కూటమిని సమతుల్యం చేయడానికి భారత్‌ను ఆసియాలోనే అత్యంత కీలకమైన రక్షణ భాగస్వామిగా అమెరికా గుర్తిస్తోంది. భారత్, అమెరికాలు "ఐసిట్" (ఇనిషియేటివ్ ఆన్ క్రిటికల్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీ)ద్వారా రక్షణ సాంకేతికతను పంచుకుంటున్నాయి.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటం కంప్యూటింగ్, అంతరిక్ష రక్షణ రంగాలలో ఇరు దేశాలు కలిసి పనిచేస్తున్నాయి. గతంలో కేవలం ఆయుధాలను విక్రయించిన అమెరికా, ఇప్పుడు భారత్‌లోనే వాటిని తయారు చేయడానికి అంగీకరించింది. ఇరు దేశాల మధ్య "బీఈసీఏ", "సీఓఎంసీఏఎస్ఏ" వంటి వ్యూహాత్మక ఒప్పందాల ద్వారా అమెరికా తన ఉపగ్రహ సమాచారాన్ని, మ్యాప్‌లను భారత్‌తో పంచుకుంటున్నది. సరిహద్దుల్లో ఉగ్రవాదుల కదలికలను లేదా పొరుగు దేశాల సైనిక వ్యూహాలను ముందే గుర్తించడానికి ఇది భారత్‌కు ఎంతో సహాయ పడుతుంది. లాజిస్టిక్స్ ఒప్పందం ప్రకారం భారత్, అమెరికా సైన్యాలు పరస్పరం ఒకరి సైనిక స్థావరాలను, ఓడరేవులను ఇంధనం నింపుకోవడానికి, మరమ్మతుల కోసం ఉపయోగించుకోవచ్చు. మలబార్ వంటి ఉమ్మడి నావికాదళ విన్యాసాల ద్వారా ఇరుదేశాల సైన్యాల మధ్య సమన్వయం పెరుగుతోంది. తాలిబన్‌ల భూభాగం నుండి అంతర్జాతీయ ఉగ్రవాదం మళ్లీ విజృంభించకుండా చూడటంలో భారత్, అమెరికాల లక్ష్యాలు ఒక్కటే.

పాక్‌పై ప్రతికూల ప్రభావం

రష్యా-తాలిబన్‌ల మధ్య పెరుగుతున్న సాన్నిహిత్యం పాకిస్తాన్‌పై తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపిస్తోంది. ఒకప్పుడు తాలిబన్‌లను తన వ్యూహాత్మక భాగస్వామిగా భావించిన పాకిస్తాన్‌కు, ఈ తాజా పరిణామం అశనిపాతంగా మారింది. గతంలో తాలిబన్లకు అంతర్జాతీయ మద్దతు లేదా దౌత్యపరమైన గుర్తింపు కావాలంటే పాకిస్తాన్‌పైనే ఆధారపడాల్సి వచ్చేది. కానీ ఇప్పుడు రష్యా (చైనా) నేరుగా తాలిబన్‌లతో చేతులు కలపడం, రష్యా వారిని అధికారిక ప్రభుత్వంగా గుర్తించడంతో తాలిబన్‌లకు అంతర్జాతీయ వేదిక దొరికింది. రష్యా సహాయంతో ఆఫ్ఘన్ సైనిక పరికరాలు, ఆయుధాలు బలోపేతం కావడం వల్ల భవిష్యత్తులో పాకిస్తాన్‌కు సరిహద్దు భద్రతా ముప్పు మరింత పెరుగుతుంది. ఐసిస్-కే ఉగ్రవాద నిర్మూలన కోసం రష్యా గతంలో పాకిస్తాన్‌ను ఒక ముఖ్యమైన భాగస్వామిగా చూసేది. కానీ ఈ కొత్త ఒప్పందం ద్వారా రష్యా నేరుగా తాలిబన్లకే సైనిక, ఇంటెలిజెన్స్ మద్దతు ఇస్తోంది. రష్యా ఇప్పుడు పాకిస్తాన్‌కు బద్ధ శత్రువుగా మారుతున్న ఆఫ్ఘన్ తాలిబన్ ప్రభుత్వంతో వ్యూహాత్మక రక్షణ ఒప్పందం కుదుర్చుకోవడం పాకిస్తాన్‌కు దౌత్యపరంగా మింగుడుపడని అంశం. రష్యా-ఆఫ్ఘన్ ఒప్పందం వల్ల ఆఫ్ఘనిస్తాన్ ఇరాన్‌లోని చబ్బహార్ పోర్ట్ వైపు లేదా చైనా వైపు మొగ్గు చూపితే, పాకిస్తాన్‌లోని గ్వాదర్ పోర్ట్ ప్రాధాన్యత తగ్గి ఆర్థిక నష్టం తప్పదు.

ఇదిలావుండగా ఉద్రిక్తతల కారణంగా కీలకమైన చామన్, తోర్ఖామ్ సరిహద్దు వాణిజ్య మార్గాలను పాకిస్తాన్ తరచుగా మూసివేస్తోంది. దీనివల్ల ఇరుదేశాల మధ్య వ్యాపారం దెబ్బతింటోంది. ఇదే సమయంలో పాకిస్తాన్‌పై ఒత్తిడి పెంచడానికి తాలిబన్లు రష్యా, చైనాల వైపు చూస్తున్నారు. పాకిస్తాన్‌లోని బెలూచిస్తాన్, ఖైబర్ ఫక్తుంక్వా ప్రాజెక్ట్ సైట్లలో పనిచేస్తున్న చైనా ఇంజనీర్లపై బలూచ్ తిరుగుబాటు దారులు దాడులు చేస్తున్నారు. ప్రాజెక్టులకు పూర్తి రక్షణ కల్పించడంలో పాకిస్తాన్ విఫలం కావడంపై చైనా తీవ్ర అసంతృప్తితో ఉంది. పాకిస్తాన్‌లో అస్థిరత పెరగడంతో, చైనా ఇప్పుడు సీపెక్‌ను ఆఫ్ఘనిస్తాన్‌కు విస్తరించాలని చూస్తోంది. రష్యా కూడా తాలిబన్‌లకు మద్దతు ఇవ్వడంతో, చైనా నేరుగా ఆఫ్ఘనిస్తాన్‌లోని నిజ వనరుల ప్రాజెక్టులలో పెట్టుబడులు పెడుతోంది. దీనివల్ల సీపెక్ ప్రాజెక్టుల ద్వారా పాకిస్తాన్‌కు రావాల్సిన ప్రత్యేక ప్రాధాన్యత తగ్గుతోంది.

జమలాపురపు విఠల్‌రావు
సీనియర్ జర్నలిస్ట్

ఆదర్శగృహిణికి ఆర

ధర్మశాస్త్రాలలోనూ, పురాణాలలోనూ ఆదర్శ గృహిణి అనే పదం అత్యంత పవిత్రమైనదిగా పరిగణించబడుతుంది. తమ జీవితాల్లో ఎదురైన క్లిష్ట పరిస్థితులను, సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొని, తమ వ్యక్తిత్వంతో పురాణాల్లో ప్రసిద్ధి చెందిన వారు అహల్య, సీత, తారల గురించి గతవారం సంచికలో తెలుసుకున్నాం. ఈ వారం మండోదరి, ద్రౌపది, కుంతిల గురించి తెలుసుకుందాం. ఈ ఆరుగురు స్త్రీమూర్తులు భారతీయ సంస్కృతిలో స్త్రీ శక్తికి వివిధ రూపాలు. ఆరు లక్షణాలను వేర్వేరు సందర్భాల్లో తమదైన శైలిలో నిరూపించుకున్నారు.

ద్రౌపది:

మహాభారతంలో ద్రౌపది పాత్ర అత్యంత శక్తివంతమైనది. ఆమె కేవలం ఐదుగురు భర్తలకు భార్య మాత్రమే కాదు, సామ్రాజ్యపు గౌరవాన్ని కాపాడే మహారాణి. "కార్యేషు దాసి..." అనే శ్లోకంలోని లక్షణాలను ద్రౌపది తన జీవితంలో అద్భుతంగా ప్రదర్శించింది. ముఖ్యంగా పాండవులు అరణ్య, అజ్ఞాత వాసాల్లో ఉన్నప్పుడు ఆమె వ్యవహరించిన తీరు విశిష్టమైనది. పాండవులు అరణ్యవాసంలో ఉన్నప్పుడు ద్రౌపది వారికి సేవలు చేయడంలో ఏనాడూ వెనుకాడలేదు. రాజకుమారిగా పుట్టినా, వేలమంది పరిచారికలు ఉన్న వైభవాన్ని చూసినా.. అడవిలో భర్తలకు అవసరమైన పనులను భక్తి శ్రద్ధలతో, వినమ్రతతో నిర్వహించేది. సత్యభామ ద్రౌపదిని కలిసి నప్పుడు, 'నీ భర్తలను ఎలా వశం చేసుకున్నావు?' అని అడిగితే, ద్రౌపది 'నేను అహంకారాన్ని విడిచి వారికి సేవ చేస్తాన'ని సమాధాన మిస్తుంది.

ద్రౌపది గొప్ప మేధావి. రాజనీతిజ్ఞురాలు. ద్రౌపది చాతుర్యంలోని అంతరార్థం ధర్మరాజు జూదంలో తనను తాను ఓడిపోయిన తర్వాత, శకుని ప్రేరేపణతో ద్రౌపదిని పణంగా పెట్టాడు. అప్పుడు ద్రౌపది సభలోకి రాకముందే ప్రతీహారి (వార్తాహరుడు) ద్వారా ఒక ప్రశ్న పంపింది. 'ధర్మరాజు జూదంలో నన్నోడి తన్నోడెనా, తన్నోడి నన్నోడెనా (తనను తాను ఓడిపోయి నన్ను ఓడాడా? లేక నన్ను ఓడిపోయిన తర్వాత తనను తాను ఓడాడా?') సభలో భీష్మ, విదుర, ద్రోణాచార్యుల వంటి మహామహులు ఉన్నా, ఆమె వేసిన ఈ ధర్మ సందేహానికి ఎవరూ సూటిగా సమాధానం చెప్పలేకపోయారు. భీష్ముడి 'ధర్మం అనేది చాలా సూక్ష్మమైనది. ఓడిపోయిన వాడికి అధికారం ఉండదు అనేది నిజమే అయినా, భార్యపై భర్తకు ఎప్పుడూ అధికారం ఉంటుందని కొందరు అంటారు'అని నీళ్లు నమిలాడు. కానీ, ద్రౌపది తన పట్టు వదలకుండా, తను స్వతంత్రురాలినని, తనను పణంగా పెట్టడం అక్రమమని వాదించింది. ద్రౌపది అడిగిన ప్రశ్నలోని న్యాయాన్ని గ్రహించి, కౌరవులలో ఒకడైన వికర్ణుడు ఆమెకు మద్దతు పలికాడు. ధర్మరాజు తనను తాను ఓడిపోయిన తర్వాత ద్రౌపదిని పణంగా పెట్టడం అధర్మమని, ఈ జూదం చెల్లదని అతను ప్రకటించాడు. ఇది ద్రౌపది మేధస్సు సాధించిన తొలి విజయం.

దుశ్శాసనుడు ఆమెను అవమానిస్తున్నా, ఆమె కుప్పకూలిపోలేదు. తన తర్కంతో (Logic), ధర్మంతో ధృతరాష్ట్రుడిని సైతం ఆలోచింపజేసింది. చివరకు ఆమె వాదనలోని ధర్మాన్ని గుర్తించిన ధృతరాష్ట్రుడు, ఆమెను మూడు వరాలు కోరుకోమన్నాడు. మొదటి వరంగా తన భర్త అయిన ధర్మరాజుకు దాస్య విముక్తి కోరింది. రెండో వరంగా మిగిలిన నలుగురు భర్తలకు విముక్తి కోరింది.

మూడో వరం కోరుకోమంటే, "క్షత్రియ వనితకు రెండు వరాలే చాలు, నా భర్తలు స్వతంత్రులైతే వారి రాజ్యాలను వారే సంపాదించుకోగలరు" అని చెప్పడం ఆమె ఆత్మగౌరవానికి నిదర్శనం. 'తానోడి నన్నోడి' అనే వాదన కేవలం ఒక ప్రశ్న మాత్రమే కాదు, అది స్త్రీ అస్తిత్వానికి., హక్కులకు సంబంధించిన ఒక గొప్ప పోరాటం. ద్రౌపది ఆ సభలో కేవలం బాధితురాలిగా కాకుండా, ఒక గొప్ప న్యాయవాదిగా, మేధావిగా నిలిచింది. అందుకే ఆమెను స్మరించడం వల్ల మనలోని అజ్ఞానం తొలగి, బుద్ధి వికాసం కలుగుతుందని అంటారు.

వనవాసంలో ఉన్నప్పుడు ధర్మరాజు నిరాశలో ఉన్నా లేదా అధిక శాంతాన్ని ప్రదర్శిస్తున్నా, ఆమె ఒక మంత్రిలా అతనికి క్షత్రియ ధర్మాన్ని గుర్తుచేసేది. సంసారాన్ని, రాజ్యాన్ని ఎలా నిర్వహించాలో ఆమె సత్యభామకు వివరించిన తీరు ఆమెలోని పరిపాలనా దక్షతను (మంత్రి త్వాన్ని) చూపుతుంది. ద్రౌపది అయోనిజ (అగ్ని నుండి పుట్టినది). ఆమె సౌందర్యం సాటిలేనిది. ఆమె తేజస్సును చూసి శత్రువులు సైతం ఆశ్చర్య పోయేవారు. ద్రౌపదికి ఆవేశం ఉన్నప్పటికీ, అవసర మైనప్పుడు అపారమైన క్షమను ప్రదర్శించింది. కురుక్షేత్ర యుద్ధం ముగిసిన తర్వాత, తన ఐదుగురు కుమారులను చంపిన అశ్వత్థామను చంపవద్దని, పుత్రశోకం అంటే ఏమిటో అతని తల్లి (కృపి)కి తెలియ కూడదని ఆమె క్షమించి వదిలేయమంటుంది. ఇది ఆమెలోని భూదేవి వంటి సహనానికి నిదర్శనం. ఆమె దగ్గర 'అక్షయపాత్ర' ఉన్నప్పుడు, అడవికివచ్చే వేలాది మంది మునులకు, అతిథులకు, తన భర్తలకు స్వయంగా వడ్డించేది. అందరూ భుజించిన తర్వాతే ఆమె తినేది. ఒక తల్లి తన బిడ్డల ఆకలిని ఎలా తీరుస్తుందో, అలా ఆమె పాండవుల యోగక్షేమాలను చూసుకునేది. భర్తల మనసును ఎరిగి, వారికి మానసిక ఉల్లాసాన్ని, సుఖాన్ని అందించడంలో ఆమె రంభ వలె ప్రియమైనదిగా వ్యవహరించేది. వారి కష్టాలన్నింటినీ తన మాటలతో, సాన్నిధ్యంతో మర్చిపోయేలా చేసేది. ద్రౌపది "వీరనారి". అహల్యలో క్షమ, సీతమ్మలో త్యాగం ప్రధానంగా కనిపిస్తే, ద్రౌపదిలో ధర్మం కోసం పోరాడే తత్వం కనిపిస్తుంది. ఆమె "కార్యేషు దాసి" గా ఉంటూనే, తన గౌరవానికి భంగం కలిగినప్పుడు సింహిణిలా గర్జించిన ధీరవనిత. ఈ విధంగా ద్రౌపది ఒకే సమయంలో దాసిగా సేవ చేస్తూ, మంత్రిగా దిశా నిర్దేశం చేస్తూ, తల్లిగా లాలిస్తూ ''షట్కర్మ యుక్తా కులధర్మపత్ని'' గా నిలిచింది.

మండోదరి

రాక్షస రాజ్యంలో ఉన్నప్పటికీ, మండోదరి తన సాత్విక గుణాన్ని, ధర్మనిష్ఠను ఎన్నడూ కోల్పోలేదు. మండోదరి జీవితాన్ని పరిశీలిస్తే, ఆమె కూడా "కార్యేషు దాసి..." అనే శ్లోక లక్షణాలకు అచ్చమైన నిదర్శనంగా కనిపిస్తుంది. మండోదరి లంకాధిపతికి భార్య అయినా, గర్వం లేకుండా రావణుని సౌకర్యాలను, అవసరాలను పర్యవేక్షించేది. రావణుడి పట్ల ఆమెకు ఉన్న భక్తి, అంకిత భావం చాలా ఉన్నతమైనది. భర్త ఎన్ని తప్పులు చేసినా, ఒక భార్యగా తన విధులను ఆమె ఎప్పుడూ విస్మరించలేదు. మండోదరి

ు రూపాలు

అత్యంత వివేకవంతురాలు. రావణుడు సీతమ్మను అపహరించి తెచ్చినప్పుడు, అది వంశ నాశనానికి దారితీస్తుందని ఆమె పదే పదే హెచ్చరించింది. ఒక గొప్ప రాజనీతిజ్ఞురాలిగా, మంత్రిగా ఆమె రావణుడికి హితబోధ చేసింది. 'శ్రీరాముడు సామాన్యుడు కాదని, సీతమ్మను తిరిగి ఇచ్చేయమని' ఆమె చెప్పిన మాటలు ఆమెలోని దూరదృష్టికి నిదర్శనం. మండోదరి సౌందర్యం ఎంతటిదంటే, హనుమంతుడు లంకలో సీతమ్మను వెతుకుతున్నప్పుడు, మండోదరిని చూసి ఆమెనే సీతాదేవి ఏమో అని ఒక క్షణం భ్రమపడతాడు. ఆమె రూపం అంతటి పవిత్రతతో, లక్ష్మీకళతో ఉట్టి పడేది. రావణుడు పరస్త్రీల పట్ల వ్యామోహంతో ఉన్నా, తన మాట వినకుండా వినాశనం వైపు వెళ్తున్నా మండోదరి ఎంతో ఓర్పుతో భరించింది. యుద్ధంలో తన కుమారులు (మేఘనాథుడు వంటి వీరులు), భర్త మరణించినా ఆమె ఆ వేదనను దిగమింగుకుని ధర్మాన్ని అంగీకరించింది. ఆమె సహనం భూదేవితో సమానమైనది.

రావణుని వంటి మహా బలశాలికి, కోపిష్టికి ఆమె తల్లిలా ప్రేమగా భోజనం సమకూర్చేది. ఆయన మనసును ప్రసన్నం చేసుకోవడంలో ఆమె ఒక తల్లి పాత్రను పోషించేది. రావణుడికి ఎంతో మంది రాణులు ఉన్నా, మండోదరి అంటే అతనికి అత్యంత గౌరవం, ఇష్టం. ఆమె తన సౌందర్యంతో, అనురాగంతో రావణుడికి గొప్ప ఉల్లాసాన్ని, విశ్రాంతిని ఇచ్చేది. మండోదరి వివేకానికి ప్రతీక. చుట్టూ రాక్షస ప్రవృత్తి ఉన్నా, అసుర సంస్కృతిలో

కుంతీదేవి

ఉన్నా తనలోని ధర్మం అనే వెలుగును ఆరిపోకుండా కాపాడుకుంది. రావణుడి అంతిమ సమయంలో కూడా ఆమె అతనికి జ్ఞానబోధ చేయడానికి ప్రయత్నించింది. మండోదరి జీవితం మనకు ఒక విషయాన్ని నేర్పుతుంది. పరిస్థితులు ఎలా ఉన్నా, భాగస్వామి తప్పుడు మార్గంలో ఉన్నా, ధర్మాన్ని ఎలా నిర్వహించాలో ఆమె పాత్ర ద్వారా తెలుసుకోవచ్చు.

కుంతీదేవి:

మహాభారతంలో కుంతీదేవి పాత్ర ఒక గొప్ప తల్లిగా, ధీరవనితగా కనిపిస్తుంది. ఆమె తన జీవితాంతం అనేక కష్టాలను అనుభవిస్తూనే, పాండవులను ఒక మహావృక్షంలా కాపాడింది. కుంతి చిన్నతనం నుండే అతిథి సేవలో నిమగ్నమయ్యేది. దుర్వాస మహర్షి తన తండ్రి ఇంటికి వచ్చినప్పుడు, ఆయనకు అత్యంత భక్తి శ్రద్ధలతో సేవలు చేసింది. ఆమె సేవలకు మెచ్చే ఆయన ఆమెకు 'సంతాన ప్రాప్తి' మంత్రాన్ని ఉపదేశించారు. పాండు రాజుతో వివాహం తర్వాత కూడా వనవాసంలో ఉన్నప్పుడు, ఆమె ఆయనకు ఎంతో అంకితభావంతో సేవలు అందించింది. పాండవుల ఎదుగుదలలో కుంతి ఒక మంత్రిగా దిశానిర్దేశం చేసింది. బకా సురుడిని చంపమని భీముడిని పంపడం వెనుక ఆమె వ్యూహం ఉంది. అది లోకకల్యాణం కోసం తీసుకున్న కఠినమైన నిర్ణయం.

ద్రౌపది వివాహమనంతరం, 'తెచ్చినది ఏదైనా ఐదుగురూ పంచుకోండి' అని ఆమె చెప్పడం వెనుక, పాండవుల మధ్య విభేదాలు రాకూడదనే దూరదృష్టి (రాజనీతి) ఉంది. కుంతి అత్యంత తేజస్సు కలిగిన రూపవతి. ఆమె సౌందర్యం కంటే ఆమెలోని పవిత్రత, నిశ్చలత్వం ఆమెకు లక్ష్మీకళను ఇచ్చాయి. ఎందరు కష్టాలు పెట్టినా ఆమె తన హుందాతనాన్ని ఎప్పుడూ కోల్పోలేదు. కుంతి సహనానికి మారుపేరు. చిన్న వయసులోనే భర్తను కోల్పోయి, నూరుగురు కౌరవుల మధ్య ఐదుగురు బిడ్డలను పెంచడం సాధారణ విషయం కాదు. గాంధారి తన బిడ్డల చావుకు పాండవులే కారణమని భావించినా, కుంతి ఆమెను ఒక సోదరిలా ఆదరించింది. చివరలో ధృతరాష్ట్రుడు, గాంధారిలతో పాటు వనవాసానికి వెళ్లి వారికి సేవ చేయాలని నిర్ణయించుకోవడం ఆమె అపారమైన ఓర్పుకు నిదర్శనం. ఆమె కేవలం పాండవులకే కాదు, మాద్రి కుమారులైన నకుల, సహదేవులకు కూడా తల్లిలాగే ప్రేమను పంచి పెంచింది. వనవాసంలో ఉన్నప్పుడు బిడ్డల ఆకలిని తీర్చడం కోసం ఆమె ఎన్నో త్యాగాలు చేసింది. పాండురాజు బతికి ఉన్నంత కాలం ఆమె ఆయనకు ప్రియమైన భార్యగా, మానసిక ప్రశాంతతను ఇచ్చే తోడుగా నిలిచింది. ఆయన అడవుల్లో ఉన్నప్పుడు కూడా ఆమె తన సాన్నిధ్యంతో ఆయనకు ఊరట నిచ్చింది. కుంతిని స్మరించడం వల్ల 'మానసిక స్థైర్యం'

మండోదరి

కలుగుతుందని అంటారు. ఆమె జీవితం ఒక నిరంతర పోరాటం. రాజ్యంలో ఉన్నా, అడవిలో ఉన్నా ఆమె తన నైతిక విలువలను వదలలేదు. అందుకే ఆమెను ఆదర్శ గృహిణిగా, వీరమాతగా చరిత్ర కొలుస్తుంది. ఈ ఆరుగురు స్త్రీమూర్తులు (అహల్య, సీత, ద్రౌపది, మండోదరి, తార, కుంతి) భారతీయ సంస్కృతిలో స్త్రీ శక్తికి వివిధ రూపాలు. వీరు 'కార్యేషు దాసి, కరణేషు మంత్రి, రూపేషు లక్ష్మి, క్షమయా ధరిత్రి, భోజ్యేషు మాతా, శయనేషు రంభా, షట్కర్మ యుక్తా కులధర్మ పత్ని' శ్లోకంలోని ఆరు లక్షణాలను వేర్వేరు సందర్భాల్లో తమదైన శైలిలో నిరూపించుకున్నారు.

ఈ ఆరుగురు వనితలు మన సంస్కృతికి మూలస్తంభాలు. వీరి జీవిత చరిత్రలు తరతరాలకూ ఆదర్శప్రాయం. అందుకే భారతీయ సంప్రదాయంలో వీరిని నిత్యం స్మరించుకోవడం వల్ల మనిషికి మానసిక బలం, పాప విముక్తి కలుగుతాయని మన పెద్దలు చెబుతారు. "ధర్మో రక్షతి రక్షితః" ధర్మాన్ని రక్షించిన ఈ మహాసాధ్వీమణులను ధర్మమే చిరం జీవులుగా నిలబెట్టింది.

లోకం ఎంతటి క్లిష్ట పరిస్థితులను విసిరినా, భర్త వల్ల లేదా సమాజం వల్ల ఎన్ని ఇబ్బందులు ఎదురైనా, తమ నైతిక విలువలను వదలకుండా నిలబడటమే ఈ ఆరుగురు మనకు నేర్పే గొప్ప పాఠం. వీరిని స్మరించడం అంటే కేవలం కథలను గుర్తు చేసుకోవడం కాదు, మనలోని అంతర్గత శక్తిని, విజ్ఞతను మేల్కొల్పుకోవడమే.

తిరిగొప్పుల వి.ఎల్లెన్ మూర్తి
8008577834

కుసుమాల మాల..

ప్రకృతి ప్రసాదించిన అద్భుత వరాలు..రంగు రంగుల కుసుమాలు. వాటి నుంచి వెదజల్లే సుగంధ పరిమళాలు మనసుకు ఎంతో ఆహ్లాదాన్నిస్తాయి. ఒత్తిడిని తగ్గించి ప్రశాంత తను చేకూరుస్తాయి. శారీరక, మానసిక అలసటకు ఔషధంగా పని చేస్తాయి. అందాన్ని, ఆరోగ్యాన్నిచ్చి కాపాడుతాయి. అలంకారంలోను ప్రత్యేకతను చాటుతాయి.

ఉదయాన్నే తోటలో పూలు కోయడం భారతీయ నారీమణుల దినచర్యలో ఒక భాగం. పూజ గదిలో దేవుడి పాదాల చెంత చేరే పుష్పాలు కేవలం భక్తికి మాత్రమే కాదు, మహిళల భౌతిక, మానసిక ఆరోగ్యానికి కూడా దివ్యౌషధాలు. ఉదయాన్నే పూల సువాననలను ఆస్వాదించడం వల్ల లభించే ప్రశాంతత, ఒత్తిడిని దూరం చేసి రోజంతా సరికొత్త ఉత్సాహాన్ని ఇస్తుంది.

ఆరోగ్యం, శారీరక ఉల్లాసంలో పూలు చాలా కీలకమైన పాత్ర పోషిస్తాయి. మన సంప్రదాయంలో మహిళలు తలలో పూలు ముడుచుకోవడం వెనుక కేవలం అందమే కాదు, ఎంతో సైన్స్, ఆరోగ్య రహస్యాలు ఉన్నాయి. ముఖ్యంగా వేసవిలో వచ్చే చర్మ సమస్యలు, ఒంటివేడి, నీరసం వంటి వాటి నివారణకు పువ్వులు మంచి ఔషధంగా పని చేస్తాయి. రసాయనాలతో తయారైన ఉత్పత్తులను పక్కనపెట్టి, పూల పరిమళాలతో, సహజమైన పద్ధతులతో ఆరోగ్యాన్ని, అందాన్ని కాపాడుకోవచ్చు. ప్రకృతి మనకు ప్రసాదించిన అద్భుతమైన ఔషధాలు పువ్వులు.

మల్లెల సువాసన మనసును ప్రశాంతంగా ఉంచడానికి అద్భుతంగా పని చేస్తుంది. ఒత్తిడి, ఆందోళన వంటి వాటిని తగ్గిస్తుంది. ఈ సువాసన మహిళల్లో హార్మోన్ల విడుదలను క్రమబద్ధీకరించడానికి సహాయపడుతుంది. మానసిక ప్రశాంతతకు, చలువకు సహకరిస్తుంది. అద్భుతమైన ఆరోమా థెరపీలా పనిచేసి ఒత్తిడితో పాటు తలనొప్పిని తగ్గిస్తుంది. మల్లెపూల రసాన్ని లేదా మల్లెపూల నీటిని ముఖానికి రాసుకోవడం వల్ల ఎండ వల్ల వచ్చే నల్లదనం తగ్గి, చర్మం చల్లబడుతుంది.

చర్మ సౌందర్యం, నెలసరి సమస్యలు

గులాబీ పువ్వులు చర్మ సమస్యల నివారణకు అద్భుతంగా పని చేస్తాయి. గులాబీ రేకులతో చేసే రోజ్ వాటర్ చర్మానికి సహజమైన టోనర్‌గా పనిచేస్తుంది. చర్మంపై మచ్చలను తగ్గించి, మంచి మెరుపుని ఇస్తుంది. రోజ్ వాటర్ వాడకంతో చర్మం కాంతివంతంగా మారుతుంది. గులాబీ రేకుల టీ తాగడం వల్ల నెలసరి సమయంలో వచ్చే కడుపునొప్పి, మానసిక స్థితిలో వచ్చే మార్పుల నుంచి ఉపశమనం పొందవచ్చు. గులాబీ రేకుల స్నానం శరీరాన్ని చల్లబరచి, తాజాగా ఉంచుతుంది. ఎండలో తిరగడం వల్ల ముఖంపై వచ్చే మంట, ఎరుపుదనాన్ని తగ్గించడానికి రోజ్ వాటర్ మంచి ఔషధంగా పనిచేస్తుంది. చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. గులాబీ రేకులతో చేసే గుల్‌కండ్ వేసవిలో మహిళలకు ఎంతో మేలు చేస్తుంది. ప్రతిరోజు ఒక చెంచా గుల్‌కండ్ తినడం వల్ల ఒంటి వేడి తగ్గుతుంది, కడుపులో మంట, ఎసిడిటీ వంటి సమస్యలు మాయమవుతాయి.

అంటువ్యాధుల నివారణ

అందంగా, ఆకర్షణీయంగా కనిపించే చామంతి పూలలో క్రిములను నాశనం చేసే గుణాలు ఎక్కువ. వీటిని చర్మవ్యాధుల నివారణకు ఉపయోగిస్తారు. చామంతి పూలు అంటువ్యాధుల నివారణలో కూడా బాగా పని చేస్తాయి. చామంతి పూల టీ తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది.

తామరపూల గుబాళింపు ఇంటి వాతావరణాన్ని సానుకూలంగా మారుస్తుంది. తామర రేకుల సువాసన గుండె వేగాన్ని నియంత్రించి, మహిళల్లో ఉండే మానసిక ఆందోళన,ఒత్తిడిని తగ్గిస్తుంది. పూజ గదిలో ఈ పూలను ఉంచడం వల్ల వీటి నుంచి వచ్చే సహజ సిద్ధమైన సువాసనలు తలనొప్పి, మైగ్రేన్ నుంచి ఉపశమనం కలిగిస్తాయి. పూజ గదిలో రసాయనాలతో తాయారు చేసే ఫ్రెషనర్లు వాడటం కంటే, సహజమైన పూలను ఉంచడం వల్ల మహిళల శారీరక రోగనిరోధక శక్తి పెరగడమే కాకుండా, మానసిక ఉల్లాసం కూడా సిద్ధిస్తుంది. పూజ కోసం ఏరికోరి తెచ్చే తులసి, బిల్వ పత్రాలు, గన్నేరు, చామంతి పూలు ఇల్లంతటికీ సహజమైన శానిటైజర్‌గా పనిచేస్తాయి.

పూజ చేయడం వల్ల మహిళలకు ఎన్నో ఇతర ఆరోగ్య లాభాలు కూడా కలిగిస్తాయి. ఉదయాన్నే లేచి పూజ కోసం తోటలో పూలు కోయడం వల్ల శరీరానికి తాజా గాలి, సూర్యరశ్మి ద్వారా లభించే విటమిన్ డి అందుతాయి. ఇది ఎముకల బలానికి చాలా అవసరం.

జుట్టు సమస్యలు, హార్మోన్ల ఆరోగ్యం

మందారపూలు మహిళల ఆరోగ్యానికి, అందానికి ఎంతగానో సహకరిస్తాయి. అందం, ఆహార్యం విషయంలో ప్రధాన పాత్ర పోషించేది శిరోజాలు. తలకట్టు ఒత్తుగా నల్లగా ఉంటే మరింత ఆకర్షణీయంగా ఉంటుంది. జుట్టు సంరక్షణకు మందారపూలు, ఆకులు అత్యంత ఉపయోగకరంగా ఉంటాయి.ఈ పూలను కొబ్బరి నూనెలో వేడి చేసి తయారు చేసుకున్న నూనెను తలకు రాసుకోవడం వల్ల జుట్టు రాలడం తగ్గి ఒత్తుగా పెరుగుతుంది. చుండ్రు నివారణకు ఇది చిట్కా వైద్యంగా చెబుతారు. మందార పూలను నలిపి ఆ రసాన్ని తలకు రాయడం వల్ల కూడా జుట్టు నల్లబడేందుకు దోహదపడుతుంది. వేసవి ఎండలవల్ల జుట్టు పొడి బారి, విపరీతంగా రాలుతుంటుంది. దీనికి మందారపూలు చక్కటి పరిష్కారం. అలాగే వీటిని పేస్ట్‌లా చేసి తలకు ప్యాక్‌గా వేసుకుంటే జుట్టు కుదుళ్లు బలంగా మారతాయి. ఎండబెట్టిన మందార పూల టీ తాగడం వల్ల రక్తహీనత తగ్గుతుంది రక్తపోటు అదుపులో

ఉంటుంది.

తలపోటు నివారణ

సువాసన లేకపోయినా, మంచి త్రిచూర్ణం రంగులో ఆకర్షణీయంగా కనిపించే కనకాంబరాలు తలలో పెట్టుకోవడం వల్ల తలనొప్పి నుంచి ఉపశమనం కలుగుతుంది. కనకాంబరాలలో మాచిపత్రి, మరువం వంటి ఆకులను కలిపి మాల కడుతుంటారు. మాచిపత్రి, మరువం ఆకుల నుంచి వెదజల్లే పరిమళాలు మన నుకు ఆహ్లాదాన్ని, ప్రశాంతతను ఇస్తాయి. తలనొప్పి తగ్గేందుకు కూడా సహకరిస్తుంది.

సన్నజాజి మాలలు ధరించేందుకు మహిళలు ఎంతగానో ఇష్టపడతారు. పరిమళభరితంగా ఉండటమే కాకుండా తేలిగ్గా ఉండి జడలో ముడుచుకునేందుకు వీలుగా ఉంటాయి. ఈ పూల నుంచి

ఆరోగ్య హేల

వచ్చే సహజమైన సువాసనలు పార్శ్వపు తలనొప్పి నుంచి ఉపశమనం కలిగిస్తాయి.

బంతిపూలు ఎక్కువగా పూజలకు, అలంకరణ చేయడానికే వాడుతుంటారు. కానీ వాటిని తలలో ముడుచుకోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యల నివారణకు సహకరిస్తుంది. ఈ పూలు క్రిమి సంహారిణిగా, నొప్పులు, వాపులను తగ్గించే గుణాలు ఎక్కువగా కలిగి ఉంటాయి. చెమట కాయలు, చర్మవ్యాధులు, చర్మంపై దద్దుర్లు రావడం సహజం. అటువంటి చర్మ సంబంధిత సమస్యలు వచ్చినపుడు బంతిపూల రేకుల పేస్ట్‌ను దద్దుర్లు లేదా ఇన్ఫెక్షన్లు ఉన్నచోట రాస్తే త్వరగా ఉపశమనం లభిస్తుంది. పారిజాతపూల సువాసన మనసుకు ప్రశాంతతను ఇస్తుంది. మోకాళ్ల , కీళ్ల నొప్పులకు పారిజాత ఆకులు, పుష్పాల కషాయం అద్భుతంగా పనిచేస్తుంది.

మన సంస్కృతిలో పువ్వులకు, పూమాలలకు విడదీయరాని బంధం ఉంది. పూలమాలలు కట్టడం కేవలం ఒక అలవాటు లేదా పూజా విధానం మాత్రమే కాదు. దాని వెనుక ఎన్నో ఆరోగ్య రహస్యాలు, అందచందాలు, నేటి ఆధునిక ఫ్యాషన్ దాగి ఉన్నాయి. చాలామంది పూలు కట్టడాన్ని ఒక సాధారణ పనిగా చూస్తారు, కానీ అది ఒక అద్భుతమైన థెరపీలా పనిచేస్తుంది. మాల కట్టేటప్పుడు దారంతో పూలను సున్నితంగా ముడివేయాలి. దీనికి ఎంతో శ్రద్ధ, ఏకాగ్రత అవసరం. ఇది ఒక రకమైన ధ్యానం లాంటిది. ఇది మనస్సును ప్రశాంతంగా ఉంచి, ఒత్తిడిని, ఆందోళనను తగ్గిస్తుంది. రంగు రంగుల పూలను చూస్తూ, వాటిని మాల కట్టేందుకు అమరుస్తున్నప్పుడు కంటి చూపు మెరుగవుతుంది. అలాగే చేతి వేళ్లకు, మెదడు సమన్వయానికి ఇది మంచి వ్యాయామం.

మల్లెలు, కనకాంబరాలు, గులాబీలు వంటి పూలను చేత్తో పట్టుకుని కడుతున్నప్పుడు వాటి నుండి వచ్చే సహజసిద్ధమైన పరిమళం నేరుగా మన శ్వాస ద్వారా మెదడుకు చేరి, ఆహ్లాదకరమైన హార్మోన్లను విడుదల చేస్తాయి. ఇది మన మానసిక స్థితిని వెంటనే ఆహ్లాదంగా మార్చేస్తుంది. పూలలోని సహజ రంగులు ఎరుపు, తెలుపు, పసుపు, నారింజ మహిళల చర్మ ఛాయకు అదనపు కాంతిని ఇస్తాయి. ముఖంలో ఒక తెలియని కళ కనిపిస్తుంది. మార్కెట్లో దొరికే కృత్రిమ కేశాలంకరణ వస్తువుల కంటే తలలో సహజమైన పూలు పెట్టుకోవడం వల్ల జుట్టుకు, మెదడుకు ఎలాంటి నష్టం జరగదు, పైగా ఎంతో ఆరోగ్యం లభిస్తుంది.

ప్రస్తుతం సంప్రదాయ వస్త్రధారణలోనే కాక, ఇండో-వెస్ట్రన్ గాగ్రాలు, మోడరన్ లెహంగాలు, చివరికి జీన్స్-కుర్తీల కాంబినేషన్‌లో కూడా జుట్టును సైడ్ బన్‌లా చుట్టి, దానికి ఒకే ఒక్క గులాబీ లేదా చిన్న మల్లెమాలను చుట్టి అందంగా కనిపిస్తున్నారు యువతులు. పెళ్లిళ్లలో మెహందీ, హల్దీ వేడుకలకైతే పూల నగలదే హవా. పూలమాలలతో చేసిన హారాలు, గాజులు, వంకీలు, పాపిడి బిళ్లలు ధరించడం నేడు ఫ్యాషన్. జడ చుట్టూ రింగులు రింగులుగా పూలమాలలు తిప్పడం లేదా కేవలం జడ చివరన మాత్రమే పూల గుత్తులను అమర్చడం వంటివి నేటి యువతను బాగా ఆకట్టుకుంటున్నాయి.

పూర్వ కాలం నుండి మహిళలు గర్భాశయ ఆరోగ్యానికి, హార్మోన్ల సమతుల్యతకు పూల సువాసనలను ఒక థెరపీ లాగా ఉపయోగించేవారు. కాబట్టి కేవలం పండుగలు, ఫంక్షన్లప్పుడే కాకుండా, వీలైనప్పుడు ఇంట్లో సహజమైన పూలను ఉంచుకోవడం తలలో పెట్టుకోవడం మహిళల శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో మంచిది.

సరికొత్త పాశ్చాత్య సంస్కృతిని ప్రతిబింబించేలా

చాలా మంది మహిళలు జుట్టును కొప్పులాగా ముడి వేసుకుంటున్నారు.ఈ పద్ధతిలో కొప్పు చుట్టూ దట్టంగా మల్లెపూలు లేదా మొగ్గలను చుట్టడం ప్రత్యేక ఫ్యాషన్. దీన్ని గజరా స్టైల్ అంటున్నారు. కేవలం మల్లెపూలే కాకుండా, చిన్న చిన్న రంగు రంగుల గులాబీలు లేదా విదేశీ ఆర్కిడ్స్ కొప్పుకు ఒక వైపు మాత్రమే పిన్‌చేయడంవల్ల రాజసం ఉట్టిపడుతుంది.

తెలంగాణలో బతుకమ్మ, కేరళం ఓనం వంటి మన పండుగలు కూడా కొన్ని పూర్తిగా పువ్వులు, ఆకులతోనే ముడిపడి ఉండటం వెనుక సంప్రదాయంతో పాటు ఆరోగ్యం కూడా దాగి ఉంటుంది. ఉదయాన్నే సూర్యరశ్మిలో ఈ పూలను సేకరించడం వల్ల మహిళలకు లభించే వివిత్రమైన విటమిన్లు, వాటి సువాసనల వల్ల కలిగే మానసిక ఉల్లాసం వర్ణనాతీతం. నిత్యం పూలను ధరించడం వల్ల నెగెటివ్ ఆలోచనలు దూరమై, రోజంతా ఉత్సాహంగా ఉండవచ్చు. ఇన్ని ప్రయోజనాలున్నపుడు మహిళలు పూలను ధరించే అలవాటును పెంచుకోవాలి.

జయశ్రీ ఆచంట
సీనియర్ జర్నలిస్ట్



సముద్ర ప్రయాణంలోని విశ్రాంతి గుహలు – భారత

"గాలివానలో వాననీటిలో పడవ ప్రయాణం తీరమెక్కడో గమ్యమేమిటో తెలియదు పాపం, ఇది హోరుగాలి అని తెలుసు, అది వరద పొంగు అని తెలుసు" స్వయంవరం సినిమా కోసం రాజశ్రీ రాశారు. సముద్రంలో ప్రయాణం చేస్తున్న నావికులకు ఈ పాటకు దగ్గర సంబంధం ఉంది. తీవ్రమైన వైపరీత్యాలు, అగ్నిప్రమాదాలు, నౌకలు మునిగిపోతాయేమో నన్న భయం, ఒంటరితనంతో కూడిన సుదీర్ఘ ప్రయాణాలను ఎదుర్కొంటారు. అకస్మాత్తుగా వచ్చే ప్రమాదాలు, నాచులో చిక్కుకు పోవడం (సర్గాసమ్ అల్గే అనే నాచు) వంటివి ఎదురవుతుంటాయి. 1492లో క్రిస్టోఫర్ కొలంబస్ అట్లాంటిక్ మహా సముద్రంలో అన్వేషణ చేస్తున్నప్పుడు తన బోటు నాచులో చిక్కుకు పోయి ఎన్నో కష్టాలు పడ్డాడు. 'సర్గాసమ్' మీద ఫ్లోరిడా యూనివర్శిటీ ప్రొఫెసర్‌లు గత 20 ఏళ్లుగా అధ్యయనం చేస్తున్నారు. అంతరిక్షంలోని శాటిలైట్ ద్వారా ఫొటోలు తీసి దీని పెరుగుదలను అంచనావేస్తూ నావికులను అప్రమత్తం చేస్తుంటారు..

భౌతిక విషయానికి వస్తే మానసిక శారీరక ఇబ్బందులు, యంత్రాల వైఫల్యం, అంతర్జాతీయ వివాదాల వల్ల వేరే దేశ జలాలలోకి ప్రవేశించినప్పుడు నిర్బంధం, సముద్ర దొంగల భయం, తుఫాన్‌లో చిక్కుకుని ఓడలు విరిగి నాశనం కావడం వంటివి జరుగుతుంటాయి. టైటానిక్ కార్గోషిప్ ప్రమాదాన్ని దీనికి ఉదాహరణగా చెప్పుకోవచ్చు.

పూర్వం ఓడ ప్రయాణం అంటే సాహసయాత్ర కిందే లెక్క. ఇటువంటి సముద్ర ప్రయాణం గురించి, కట్టుబట్టలు కూడా లేకుండా ఒంటరిగా ఓ దీవిలో ఏళ్ల తరబడి బతకడం ఊహకు కూడా అందని విషయం. అలాంటి వాస్తవ సంఘటనల స్ఫూర్తితో బ్రిటిష్ రచయిత డానియల్ డెపో 1719లో రాసిన నవల 'రాబిన్‌సన్ క్రూసో'. ఆ దీవిలో జీవితాన్ని క్రూసో మాటల్లోనే చెప్పిస్తారు రచయిత. రియలిస్టిక్ ఫిక్షన్‌కు నాంది పలికిన నవలగా దీన్ని పేర్కొంటారు.

పురాతన కాలంలో నావికులు సముద్ర ప్రయాణాల మధ్యలో విశ్రాంతి తీసుకోవడానికి, నౌకల మరమ్మతులకు, లేదా సరకులను మార్పిడీ చేసుకోవడానికి ఉపయోగించిన కొన్ని ముఖ్యమైన స్థావరాలు గుర్తించారు.

సోకోట్రా ద్వీపం: ఇది అరేబియా సముద్రంలో ఉంది. పురాతన రోమన్, భారతీయ, గ్రీకు, అరబ్ నావికులకు ఒక ప్రధాన విశ్రాంతి కేంద్రం. ఇక్కడ లభించే సుగంధ ద్రవ్యాలు, వనరుల కోసం నావికులు ఇక్కడ ఆగేవారు.

ద్వారక: ఇది శ్రీకృష్ణుని రాజధాని (యాదవ రాజ్యం). భారతదేశం పశ్చిమ తీరంలో ఉన్న పురాతన ద్వారకా నగరం సముద్రంలో మునిగిపోయినప్పటికీ ఇది పూర్వం ఒక ప్రధాన ఓడరేవు. నావికులకు ఆశ్రయం కల్పించే ప్రదేశం, అలాగే ఎలిఫెంటా గుహలు ముంబాయి దగ్గర ఉన్నాయి. ఇవి కూడా ఎందరో నావికులకు విశ్రాంతి కేంద్రంగా ఉపయోగపడింది.

మహాబలిపురం: తమిళనాడు తీరంలో మునిగిపోయిన ఈ ప్రాంతంలోని దేవాలయాలు, రేవులు పురాతన తమిళ నావికులకు, పల్లవుల కాలం నాటి వ్యాపారులకు విశ్రాంతి స్థావరాలుగా ఉండేవని చారిత్రక ఆధారాల ద్వారా తెలుస్తున్నది. అలాగే కళింగపట్టణం, తామ్రలిప్త, ఎర్ర సముద్ర తీరాలు. ఈజిప్టులోని షెర్మ్-ఎల్.షేక్, హుర్ఘదా, ఎల్.గునా వంటి ప్రాంతాలు నావికులకు విశ్రాంతి కేంద్రాలుగా నిలిచాయి. సౌదీ అరేబియాలో జెద్దా నగరం యెమెన్‌లో "అడెన్ గల్ఫ్" ఈ కోవలోనికే వస్తాయి.

అలెక్సాండ్రియా: ఈజిప్టులోని ఈ రేవు నగరం మధ్యధరా సముద్రంలో ప్రయాణించే నావికులకు ఓడల మరమ్మతులకు ప్రధాన కేంద్రంగా ఉండేది. ఆధునిక కాలంలో రెండవ ప్రపంచ యుద్ధానికి సంబంధించిన పెరల్ హార్బర్ కూడా ఈ కోవలోనికే వస్తుంది. ఇంజన్లు లేని కాలంలో నౌకలు గాలులు ఆధారంగా ప్రయాణించేవి. గాలులు అనుకూలించే వరకు నావికులు ఆ రేవులలో ఆగుతూ ఉండేవారు. కొన్నిసార్లు నెలల తరబడి ఉండిపోయేవారు.

ఈజిప్టు రాజులైన ఫారోల కోసం నిర్మించిన సమాధులే పిరమిడ్లు. తమ రాజు మరణించిన తరువాత గౌరవంగా పరలోకానికి వెళతారని నమ్మేవారు. ఆహారం, బట్టలు, బంగారం... తదితర వస్తువులను సమాధుల్లో ఉంచి మూసేసే వారు. రాజుల శరీరాలు (మమ్మీలు) పాడవ్వకుండా లేపనాలు పూసి, నార, బెరడు చుట్టేవారు. దొంగల నుండి కాపాడుకోవడానికి చాలా ఎత్తుగా, బలమైన బండరాళ్లతో మూసేసేవారు. పిరమిడ్ లోపల కింగ్స్ చాంబరు, క్వీన్సు చాంబరు అని ప్రత్యేక గదులు ఉంటాయి.

ఇంగో స్ట్రాచ్ స్విట్జర్లాండ్‌లోని లౌసాన్ విశ్వవిద్యాలయంలో సంస్కృతం, బౌద్ధ అధ్యయనాల ప్రొఫెసర్. ఆయన భారతీయ శిలా శాసనాలు, బౌద్ధమత చరిత్ర, శాసనాల విశ్లేషణపై దృష్టి సారించారు. దక్షిణాసియా చరిత్రపై దృష్టి పెడుతూ, అందులో భాగంగా భారత దేశంలోని దైనందిన జీవితాన్ని అర్థం చేసుకోవడానికి భారత్ సందర్శించారు. భారతదేశ సామాజిక చరిత్రపై ఆయన చేసిన కృషికి గుర్తింపు పొందారు. ఆయన మొదటి రచన "సోకోత్రాపై విదేశీ నావికులు" (Foreign Sailors on Socotra : The inscriptions and drawings from the cave HoQ)

భారతీయులు ప్రాచీన కాలం నుండి సుమారు 1300 సి.ఇ. వరకూ చారిత్రాత్మకంగా వారి పని తనపు అనుభవాలు, నైపుణ్యాలు, సామర్థ్యాలు, సౌందర్య భావన, ఆలోచనలు, మత విశ్వాసాలు, భౌతిక వస్తువులు, శిల్పాలు, చిత్రలేఖనం, వాస్తు శిల్పాల సంప్రదాయ కళలలో మాత్రమే కాకుండా, వేదాలు, మానవ ధర్మశాస్త్రం మొదలైన లిఖిత రికార్డులను కూడా భద్ర పరిచారు. అందువల్ల వారు తమ భౌతిక, మేధో వికాసం సందేశాన్ని ఇతరులకు శాశ్వత మార్గంలో తెలియజేయడానికి సాధనంగా రాళ్లపై అక్షరాలతోపాటు గోడలపై వివిధ సంకేతాలు లేదా చిహ్నాలు, బొమ్మలు గీశారు. ఇవి సోమాలియాకు ఈశాన్యంలో ఉన్న సోకోట్రా ద్వీపంలో ఇటీవల వెల్లడయ్యాయి. 193 ఇండిక్ శాసనాలతో (2వ శతాబ్దం నుండి 5వ శతాబ్దం ప్రారంభం వరకు) మనలను అనుసంధానించ వచ్చంటారు చరిత్ర కారులు. ఇది పండితుల దృష్టిని ఆకర్షించింది.

దక్షిణాసియా ఉపఖండం మధ్యధరా ప్రపంచంతో పరస్పర చర్యలను అర్థం చేసుకొనే సందర్భంలో సోకోట్రా శాసనాల సముదాయాన్ని పరిగణనలోనికి తీసుకున్నారు. ఈ శాసనాలను భారతీయ నావికులు, వ్యాపారులు,పశ్చిమ హిందూ మహాసముద్రంలో సముద్ర వాణిజ్య కార్యకలాపాలలో

పాల్గొన్న ఓడరేవుల భాగస్వామ్యాన్ని అర్థం చేసుకోవడానికి కూడా అధ్యయనం చేశారు. సోకోట్రా నుండి వచ్చిన ఇండిక్ ఎపిగ్రాఫ్‌లలో మతపరమైన అంశాలు కూడా ఉన్నాయి. వాటిల్లో బౌద్ధ, వైష్ణవ, శైవ, ఇతర మతస్తులవారు ఉన్నారు. బౌద్ధుల పేర్లు, బుద్ధనందిన్, బుద్ధ మిత్ర, ధర్మ, సమగ్ర నాగిని, సంఘదిశ. ఇక వైష్ణవ నామాలు... విష్ణు, విష్ణుభత్తి, విష్ణుదత్త, విష్ణుసేన, విష్ణుపతి,విష్ణునిర్ధాం. శైవుల పేర్లు... శ్రీ శివగోష, శివమిత్ర, రుద్ర నందిన్, రుద్రదత్త, ఈశ్వర దాస. ఇక ఇతర నామాలకు వస్తే... శ్రయసింహ, స్కంద భూతి, స్కందమిత్ర, స్కంద, ఈశ్వరకాండ, కుమారసేన, భటో కుమార, ప్రాప్తి, ఆర్యంభూతి మొదలైన పేర్లు శాసనాలలో లభిస్తున్నాయి.

స్విట్జర్లాండ్‌లోని లౌసాన్ యూనివర్శిటీకి చెందిన ప్రొఫెసర్ ఇంగోస్ట్రౌచ్, పారిస్‌లోని ఫ్రెంచ్ స్కూల్ ఆఫ్ ఏషియన్ స్టడీస్ ప్రొఫెసర్ షార్లెట్ స్మిడ్‌తో కలిసి ఆయన ఈజిప్టు పిరమిడ్‌లపై అధ్యయనం చేశారు. ఇక్కడ పిరమిడ్‌లలోని సమాధులలో ఆరు తమిళ బ్రాహ్మీ రాతి శాసనాలు, ఆరు ప్రాకృత భాషలోను 18 ఇతర భారతీయ భాష శాసనాలను కనుగొన్నారు. ఇవి ప్రాచీన కాలంలో ప్రపంచ వాణిజ్య పటంలో తమిళులు ప్రధాన పాత్ర పోషించినట్లు రుజువు చేస్తున్నాయి.భారతదేశ సముద్రచరిత్రను తిరిగి రాసే సందర్భంలో, ఈజిప్టులో అత్యంత భద్రత గల రాజ సమాధుల లోపల 2000 సంవత్సరాల నాటి తమిళ, బ్రాహ్మీ శాసనాలను పరిశోధకులు గుర్తించారు.

పూర్వకాలంలోనే తమిళ వ్యాపారులు అన్వేషణ, పర్యాటకం కింద ఈజిప్టు అంతర్భాగంలోకి లోతుగా ప్రయాణించారని నిర్ధారించే ఈ పరిశోధనలను 2026 ఫిబ్రవరి 11-14 మధ్య శిలాశాసనాలపై జరిగిన తమిళ ఎపిగ్రఫీ సదస్సులో ఎందరో పరిశోధకులు నిరూపించారు. స్విట్జర్లాండ్‌కు చెందిన డా॥ ఇంగో స్ట్రౌచ్ "సిక్తై కొర్రాన్ వరకాంట"లలో పిరమిడ్ శాసనాలతో కన్పించిందని వివరించారు. అంటే "సిక్తై కొర్రాన్ వచ్చి చూశాడు" అని అర్థం అని పరిశోధకులు గమనించారు. పారిస్‌కు చెందిన చార్లెట్ స్కమిడ్‌తో పాటు డా॥ ఇంగో స్ట్రౌచ్ Fro the Valley of kings to India - Indian Inscriptions in Egypt అనే పత్రాన్ని ఈ సదస్సులో సమర్పించారు. సముద్ర మార్గాల గురించి వివరించారు. మొదటి సముద్ర మార్గాన్ని భారత్ (గుజరాత్) నుండి పశ్చిమతీరం మీదుగా మధ్యధరా సముద్రంలో, రెండవ మార్గం దక్షిణ భారత్‌లోని కేరళ ప్రాంతం నుండి సముద్రంలో కలియడం. వ్యాపారులు ఎక్కువ కాలం ఈజిప్టులో ఉండేవారని, తీరానికి దూరంగా లోతట్టు వారసత్వ ప్రదేశాలను సందర్శించేందుకు సరదాపడేవారని పేర్కొన్నారు.

సిక్తై అంటే టఫ్ట్ లేదా కిరీటం, కొర్రాన్ అంటే నాయకుడు, ఆ వ్యక్తి ప్రారంభ చరిత్రా కాలంలోని వ్యాపార సంఘాలలో (గిల్డు) ముఖ్యమైన హోదా కలిగిన వ్యక్తి అని ఆయన అభిప్రాయపడ్డారు.

బెరానికే ఈజిప్టు దగ్గర ఎర్ర సముద్రం తీరంలోనిది (బెరానిస్ ట్రోగ్లోడియా) ఇక్కడ స్టీవెన్ సైడ్ బోధమ్ (డెల్ వేర్ విశ్వవిద్యాలయం) మారియాజ్జా (వార్సా విశ్వవిద్యాలయం) నేతృత్వంలో జరిగిన తవ్వకాల్లో బి.సి. 3 శతాబ్దం-సా.శ 6వ శతాబ్దం మధ్య మధ్యధరా సముద్రాన్ని భారతదేశం, ఆఫ్రికాతో అనుసంధానించే ఒక ప్రధాన ఓడరేవు అని వెల్లడైంది.సా.శ.2వ శతాబ్దం నాటి బుద్ధ విగ్రహం, సంస్కృత శాసనాలు, 17వ పౌండ్ల నల్లమిరియాలు, రోమన్-ఇండియన్ వాణిజ్యానికి సంబంధించిన విస్తృతమైన ఆధారాలు లభించాయి. పురాతన తూము శాసనాల ద్వారా ప్రారంభ సమాజాలు నీటి పారుదల, ప్రజా వనరులను ఎలా నిర్వహించాయో నమోదు చేస్తుంది.

అసలు ఈజిప్టులో పిరమిడ్లు ఎవరు నిర్మించారనే దానిని చూస్తే, గిజాలోని పిరమిడ్ల బేస్ వద్ద నిలబడితే ఈస్మారక చిహ్నాలు కనిపిస్తాయి.ఒక ఫారో (చక్రవర్తి) జీవితకాలంలో నిర్మించి ఉంటాడంటే నమ్మడం కష్టం. క్రీ॥పూ॥ 5వ శతాబ్దంలో మొదటి పిరమిడ్ ఖుఫు చక్రవర్తిపై నిర్మించినది.ఆ తరువాత2,700 సంవత్సరాలకు చరిత్రకారుడు హెరిడోటస్ సందర్శించాడు. ఈ పిరమిడ్‌పై పరిశోధించిన చికాగో విశ్వవిద్యాలయానికి చెందిన మార్క్ లెహ్నర్, హవాస్ అనే శాస్త్రవేత్తలు, సుమారు 600 అస్థి పంజరాలను కనుగొన్నారు. వాటిలో కొన్ని ఈజిప్షియన్లవి కాగా, మరికొన్ని, పిరమిడ్ నిర్మాణ సమయంలో ప్రమాదవశాత్తూ మరణించిన కార్మికులవి. అక్కడి గోడలపై హైరోగ్లిఫిక్ లేదా చిత్ర లిపిలో (ఈజిప్ట వారి లిపి) పేర్లు రాసి ఉన్నాయి.భూగర్భ,గుహల శాస్త్రజ్ఞులు పీటర్ డి-జోయిస్ట్ నాయకత్వంలో సా.శ. 2000 డిసెంబర్‌లో సోకోట్రా దీవిలోని హోక్ గుహలో జరిపిన పరిశోధనలో అనేక శాసనాలు, డ్రాయింగ్‌లు బయటపడ్డాయి. ఈ గుహ సుమారు 2.5 కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉంటుంది. వీటిలో సుమారు 193 శాసనాలు భారతీయ నావికులకు చెందినవి ఉన్నాయి.ఈ శాసనాలన్నీ సాధారణ వ్యవహారిక భాషలో ఉన్నాయి. ప్రధానంగా సంస్కృతం లేదా బ్రాహ్మీలిపి, ప్రాంతీయభాష, కొన్ని శాసనాలు కలగలసిన భాషలో..మరీ ముఖ్యంగా ఖరోష్ఠి, ప్రాకృత భాషలలో ఉన్నాయి.శాసనాలు వేసిన వారి పేర్లు, ఇతర వివరాలు కూడా ఇచ్చారు. ఉదాహరణకు శివఘోష పుత్ర రుద్ర నమ్ది ప్రతాప "Rudranandin son of Sivagosha arrived" (P-139) వారి మతాలు, వారి ఓడ నడిపిన నావికుని పేరు, వారు ఎక్కడ నుండి బయలు దేరినది ఓడరేవు పేరు ఉదాహరణకు (బోచ్ గుజరాత్) "బరుకచ్చ హస్తవకప్ర" (హతాబ్ గుజరాత్). ఈ శాసనాలను చదివేటప్పుడు ఎంతో శ్రద్ధతో పరిశోధన చేసి రాసినట్లుగా ఇంగోస్ట్రౌచ్ తన గ్రంథంలో రాసుకున్నాడు.

Sources:
1) The International Conference on Tamil Epigraphy held at Chennai from Feb 11 to 14th 2026.
2) Foreign Sailors on Socotra by Ingostrouch

డా. కొశింశెట్టి సత్యనారాయణ
విశ్రాంత ఆచార్యుడు

తృణమూల్‌లో

పూలమ్మిన చోట కట్టెలు అమ్మడం అంటే కష్టమే.. ఆ విషయం మమతా బెనర్జీకి స్పష్టంగా తెలుస్తోంది. అధికారంలో ఉన్నప్పుడు విర్రవీగుతూ గాలి మేడలు కట్టుకున్న తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి మమతా బెనర్జీ ఇప్పుడు నేలకు దిగక తప్పడం లేదు. ప్రజా వ్యతిరేకతకు తోడు పార్టీలో తిరుగుబాటుతో ఉక్కిరిబిక్కిరవుతున్నారు. తృణమూల్‌ని చిత్తుగా ఓడించినా ప్రజలకు కోపం తగ్గలేదు. ముఖ్యంగా మేనల్లుడు అభిషేక్ బెనర్జీ మీద దాడి ఒకెత్తు అయితే, పార్టీ ఎమ్మెల్యేలు తిరుగుబాటు చేసి విపక్ష నేత హోదాను కైవసం చేసుకోవడం ద్వారా మమతకు చెమటలు పట్టించారు. చివరకు తాను స్థాపించిన పార్టీమీదే పట్టుకోల్పోయారు దీదీ.

చేసుకున్నవారికి చేసుకున్నంత అన్నారు పెద్దలు. కర్మ ఫలితం అనుభవించక తప్పదని తృణమూల్ అధినేత్రి మమతకు స్పష్టంగా అర్థమవుతోంది. దశాబ్దన్నర కాలం పాటు పశ్చిమ బెంగాల్‌ను శాసించిన ఆమె తన రాజకీయ జీవితంలోనే తొలిసారిగా అత్యంత గడ్డుపరిస్థితులను ఎదుర్కొంటున్నారు. 2009లో 'మా మాటి మనుష్' అనే నినాదంతో 34 ఏళ్ల కమ్యూనిస్ట్ పాలనకు చరమగీతం పలికారు దీదీ, 2016 వచ్చే సరికి ఆ మూడింటికీ దూరమయ్యారు. కమ్యూనిస్టులను మించిన దౌర్జన్యాలు, హత్యలు, అత్యాచారాలు, సంతుష్టీకరణ విధానాలు, హిందూ వ్యతిరేక అరాచక పాలనతో విసిగిపోయిన బెంగాలీలు టీఎంసీ పాలనకు ముగింపు పలికారు.

తాజా రాజకీయ పరిణామాలతో పాటు ప్రజల్లో సానుభూతి పొందేందుకు. అనుసరించాల్సిన విధానాలపై చర్చించేందుకు మమతా బెనర్జీ మే 31వ తేదీన తమ నివాసంలో సమావేశం నిర్వహించారు. తమపై దాడులకు వ్యతిరేకంగా నిరసన చేపట్టేందుకు ఏర్పాటు చేసిన ఈ సన్నాహక భేటీకి టీఎంసీ నుంచి గెలిచిన 80 మంది ఎమ్మెల్యేలలో 20 మంది మాత్రమే హాజరయ్యారు. చేసేదేం లేక మమత సమావేశాన్ని వాయిదా వేశారు. అంతకు మించిన షాక్ జూన్ 2వ తేదీ నాడు తగిలింది. కోల్‌కతాలో మమతా బెనర్జీ నేతృత్వంలో జరిగిన ధర్నాలో కేవలం ఆరుగురు ఎంపీలు, 9 మంది ఎమ్మెల్యేలు మాత్రమే పాల్గొన్నారు.

మమత అహంకార ధోరణి

ఏ పార్టీ అయినా ఎన్నికల్లో ఓటమి తర్వాత, అందుకు దారితీసిన కారణాలను విశ్లేషించి భవిష్యత్ కార్యాచరణకు సిద్ధమవుతుంది. కానీ తృణమూల్ విషయంలో అదేమీ జరగలేదు. ఎన్నికల సమయంలోనే ప్రజల నాడి ఏమిటో స్పష్టమైపోయింది. కానీ మమతా బెనర్జీ అంగీకరించే స్థితిలో లేరు. ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని, కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం కుట్ర ఫలితమే తమ ఓటమి అని ఆరోపణలు గుప్పించారు. కానీ ప్రజా వ్యతిరేక కారణమని ఒప్పుకోలేదు. తాను ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయనని ప్రకటించారు. ఫలితాలు వచ్చినప్పటి నుంచీ టీఎంసీ కార్యకర్తలు, కొందరు నాయకులు అనలు కారణాలను బాహాటంగా చెప్పడం, అధినాయకత్వాన్ని విమర్శించడం మొదలు పెట్టారు. ముఖ్యంగా టీఎంసీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మమత మేనల్లుడు అభిషేక్ బెనర్జీ అహంకారం పార్టీకి చెడ్డ పేరు తెచ్చిందని వారి ఆరోపణ.

ఎన్నికల ఫలితాలు వెలువడిన రెండు రోజుల తర్వాత మమతా బెనర్జీ నివాసంలో జరిగిన ఒక సమావేశంలో 'మనం ఓడిపోలేదు.. మనమే గెలిచాము.. అభిషేక్ అద్భుతంగా పని చేశాడు' అంటూ అలా అంటూ అందరూ నిలబడి చప్పట్లు కొట్టాని హాజరైన ఎమ్మెల్యేలందరినీ కోరారు. అయినా చాలామంది తట్టుకోలేక పోయారు, అలా చేయలేదు. కానీ ఆమె ఏమీ అనలేదు కూడా. పార్టీలో కనిపించిన అసమ్మతి తాలూకు తొలి సంకేతాన్ని మమత గమనించలేకపోయారు. ఎన్నిక వాయిదా పడిన ఫల్తా నియోజకవర్గంలో రీ పోలింగ్‌కు రెండు రోజుల ముందే పార్టీ అభ్యర్థి జహంగీర్ ఖాన్ అధిష్ఠానంతో సంప్రదించకుండానే పోటీ నుండి తప్పుకున్నట్లు ప్రకటించారు. అతడు అభిషేక్‌కు సన్నిహితుడు కావడంతో పార్టీ ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. జహంగీర్ ఖాన్ విషయంలో పార్టీ ఏం చేస్తోందని అడిగినప్పుడు, ఆయన కేవలం 'పార్టీ ట్వీట్ చూడండి' అని అభిషేక్ బెనర్జీ అహంకారంతో జవాబిచ్చారు. దీంతో ఉలుబేరియా పూర్బా ఎమ్మెల్యే రితబ్రత బెనర్జీ పావులు కదపడం మొదలు పెట్టారు.

చేజారిన తృణమూల్

మమతా బెనర్జీ అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోవడంతో తృణమూల్ కాంగ్రెస్ మరొకరిని శాసనసభాపక్ష నేతగా ఎన్నుకోవాలి. సహజంగా అతడే సభలో విపక్షనేత అవుతారు. ఈ పదవికి శోభన్‌దేబ్ ఛటోపాధ్యాయను ఎంపిక చేశారు. అలాగే అషిమా పాత్రలను ఉప ప్రతిపక్ష నాయకులుగా, ఫిర్హాద్ హకీమ్‌ను చీఫ్ విప్‌గా నియమిస్తూ టీఎంసీ నాయకత్వం స్పీకర్ కార్యాలయానికి లేఖను సమర్పించింది. ఈ లేఖపై 70 మంది ఎమ్మెల్యేల సంతకాలున్నాయి. అయితే తామెవరం లేఖపై సంతకాలు చేయలేదని, వాటిని ఫోర్జరీ చేశారని ఎమ్మెల్యే రితబ్రత బెనర్జీ, సందీపన్ సహా బహిరంగంగానే ఆరోపించారు. దీంతో క్రమశిక్షణను ఉల్లంఘించారనే కారణంతో తృణమూల్ కాంగ్రెస్ నాయకత్వం వీరిద్దరినీ పార్టీ నుండి బహిష్కరించింది.

రితబ్రత బెనర్జీ ఇంతటితో ఆగలేదు. పార్టీ నాయకత్వానికి వ్యతిరేకంగా ఎమ్మెల్యేలందరి మద్దతు

తిరుగుబాటు..దీదీకి కలవరం

కూడగట్టారు. అసెంబ్లీలో టీఎంసీకి మొత్తం 80 మంది శాసనసభ్యులు ఉండగా,అందులో మూడింట రెండొంతుల కంటే ఎక్కువ మంది మద్దతు తమకు ఉందని పేర్కొంటూ స్పీకర్ రతీంద్రబోస్‌కు లేఖ సమర్పించారు. ఆ లేఖను ఆయన ఆమోదించటం, రితబ్రతను శాసనసభా పక్ష నేతగా గుర్తించటం, విపక్ష నేతకు గదిని కూడా కేటాయించటం చకచకా జరిగిపోయాయి. ఈ పరిణామాలను గమనించిన మమతా బెనర్జీకి తాను స్థాపించిన పార్టీ మీద తానే పట్టుకోల్పోయానని అర్థమైంది. రితబ్రత బెనర్జీ టీఎంసీ పార్టీని చీల్చి, గుర్తును కూడా సొంతం చేసుకునే యత్నం కలవరపెట్టింది. ఈ పరిణామాలతో కంగుతిన్న మమత రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ కమిటీలన్నింటిని రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది.

టీఎంసీలో ఎమ్మెల్యేలే కాకుండా ఎంపీలు కూడా మమతా బెనర్జీకి వేగంగా దూరమవుతున్నారు. లోక్‌సభలో పార్టీని చీల్చేందుకు తిరుగుబాటు ఎంపీల వర్గం తీవ్రంగా ప్రయత్నిస్తోంది. దాదాపు 20– 23 మంది ఎంపీలు నిరంతరం రితబ్రతతో సంబంధాలు కొనసాగిస్తున్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీలలో మూడింట రెండే వంతులకు పైగా విడిపోవడంతో ఫిరాయింపుల నిరోధక చట్టం కింద అనర్హత వేటు పడకుండా ఉంటుంది. 'అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యే నాటికి మా సంఖ్య ఇంకా పెరుగుతుంది తప్ప తగ్గదు. వేచి చూడండి. ఏం జరుగుతుందో మీకే తెలుస్తుంది' అని మీడియాతో అన్నారాయన.

మేనల్లుడి నిర్వాకం

సొంత పార్టీలో పట్టుకోసం ఇప్పుడు మమతా బెనర్జీ అస్థిత్వ పోరాటం చేస్తున్నారు. ఆమె తన మేనల్లుడు అభిషేక్ బెనర్జీని వారసుడిగా తయారు చేశారు. 2014 నుంచి పార్టీలోని కీలక బాధ్యతలను అప్పగించారు.పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఉన్న అభిషేక్ డైమండ్ హార్బర్ నియోజకవర్గం లోక్‌సభ సభ్యుడిగా 2014, 2019, 2024 ఎన్నికల్లో వరుసగా గెలుపొందారు. కార్పొరేట్, యువ విభాగాలను కూడా ఆయనే పర్యవేక్షిస్తున్నారు. పార్టీలో కీలక నిర్ణయాలన్నీ తీసుకొనేవారు. కాగా, ఆయనే ప్రస్తుత సంక్షోభానికి కేంద్ర బిందువు. ఆయన కారణంగానే మమతకు సీనియర్ నాయకులతో దూరం పెరుగుతూ వచ్చింది. ప్రస్తుత ముఖ్యమంత్రి సువేందు అధికారి సహా పలు నేతలు పార్టీనీ వీడి వెళ్లడానికి కూడా అభిషేక్ వైఖరే కారణమన్న ఆరోపణలూ ఉన్నాయి. మమత కష్టపడి క్షేత్రస్థాయి నుంచి పార్టీని నిర్మిస్తే అభిషేక్, దానిని ఐ–పాక్ లాంటి కార్పొరేట్ కంపెనీల

అభిషేక్ బెనర్జీ

చేతుల్లో పెట్టారన్న విమర్శలు ఉన్నాయి.

మమతా బెనర్జీని తాము గౌరవిస్తున్నామని, అయితే తమపై అభిషేక్ పెత్తనాన్ని మాత్రం అంగీకరించబోమని రితబ్రత బెనర్జీ స్పష్టంచేశారు. పార్టీలో రాజ్యాంగేతర శక్తిగా వ్యవహరిస్తున్న అభిషేక్ బెనర్జీని వ్యతిరేకిస్తున్నామే కానీ మమతను కాదని మెజారిటీ తిరుగుబాటు ఎమ్మెల్యేలు చెబుతున్నారు. దీంతో మమత పాతతరం నాయకులను శాంతింప జేస్తూనే, తమ మేనల్లుడిని కాపాడుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగా తన సన్నిహిత ఎంపీలు డెరెక్ ఓబ్రెయిన్, డోలా సేన్‌లను అదనంగా ప్రధాన కార్యదర్శులుగా నియమించారు.

అభిషేక్‌పై ప్రధానంగా బొగ్గు అక్రమ మైనింగ్, టీచర్ రిక్రూట్‌మెంట్ స్కాం, ఆస్తులు కూడబెట్టుకోవడం, రాజకీయ ప్రత్యర్థులపై బెదిరింపులు వంటి తీవ్రమైన ఆర్థిక ఆరోపణలు ఉన్నాయి. వీటిపై ఇప్పటికే సీబీఐ, ఈడీ విచారణ ఎదుర్కొంటున్నారు. ఆయనకు కోల్‌కతాలో 43 అక్రమ ఆస్తులు ఉన్నాయని బీజేపీ జాబితా కూడా విడుదల చేసింది. అక్రమ నిర్మాణాలు జరిగాయని అభిషేక్‌కు సంబంధించిన కొన్ని చిరునామాలకు కోల్‌కతా మున్సిపల్ కార్పొరేషన్ నోటీసులు పంపింది.

అభిషేక్ మీద దాడి

పార్టీకి చెందిన స్థానిక నాయకులు ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల నుండి 'కట్ మనీ' పేరుతో అక్రమంగా వసూలు చేసేవారు.ఇప్పుడా పార్టీ అధికారం కోల్పోవడంతో తమ నుంచి తీసుకున్న కట్ మనీ తిరిగి ఇవ్వాలని ప్రజలు నిలదీస్తున్నారు.ఈ క్రమంలో అభిషేక్ కొద్ది రోజుల క్రితం దక్షిణ 24 పరగణాల జిల్లా సొరేన్‌పూర్‌లో కార్యకర్తలను పరామర్శకు వెళ్లినప్పుడు స్థానిక మహిళలు చీపుర్లు, వెదురు కర్రలు చేతబూని ఆందోళనకు దిగి ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విషయం తెలిసిన వెంటనే మమతా బెనర్జీ ఆస్పత్రికి వచ్చి ఆయనను పరామర్శించారు.

అమిత్ షాకే బెదిరింపులు

అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాలను ఉద్దేశించి అభిషేక్ బెనర్జీ చాలా పొగరుతో మాట్లాడారు. వారు 'అవుట్‌సైడర్ జమీందార్లు' అని పేర్కొంటూ,బెంగాల్ ప్రజలు తలుచుకుంటే వారి అహంకారాన్ని క్షణాల్లో అణచివేస్తారని హెచ్చరించారు. అక్రమ చొరబాటుదారుల అంశంపై అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు ప్రతిగా..కేంద్రం ఆశ్రయం కల్పించిన బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాను 'చొరబాటుదారుగా పరిగణించాలా?వద్దా? అని ప్రశ్నించారు. అమిత్ షాకు దమ్ముంటే తన సొంత నియోజకవర్గం డైమండ్ హార్బర్ నుంచి బీజేపీ తరఫున పోటీ చేయాలని సవాల్ విసిరారు. బీజేపీ అధికారంలోకి రాదని, ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ నాయకులు ఆశించినట్లుగా మే 4న ఎటువంటి 'రవీం సంగీత్' వినిపించదని, బదులుగా తమ పార్టీ విజయ సంబరాల కోసం భారీగా 'డిజె' సౌండ్లు మోగుతాయని సవాలు చేశారు. కేంద్ర హోం మంత్రిని లక్ష్యంగా చేసుకుని పబ్లిక్ ప్లాట్‌ఫామ్‌లపై రెచ్చగొడుతూ, భయభ్రాంతులకు గురిచేసే వ్యాఖ్యలు చేసినందుకు గాను అభిషేక్ బెనర్జీపై బిధానగర్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదైంది.

మరోవైపు అసెంబ్లీలో ప్రతిపక్ష నేత ఎంపికకు సంబంధించిన మద్దతు లేఖలో ఫోర్జరీ జరిగిందనే ఆరోపణలపై టీఎంసీ అగ్రనేత అభిషేక్ బెనర్జీకి రాష్ట్ర సీఐడీ అధికారులు సమన్లు జారీ చేశారు. అయితే సీఐడీ విచారణ నుంచి తప్పించుకోవడానికే అదే రోజు అభిషేక్ తనపై దాడి జరిగిందనే డ్రామా ఆడారా అనే అనుమానాలు వచ్చాయి.

మొత్తానికి మమతా బెనర్జీ ఆమె మేనల్లుడు అభిషేక్ బెనర్జీ అధికారంలో ఉన్న సమయంలో చేసిన అరాచకాలకు ఇప్పుడు మూల్యం చెల్లించుకుంటున్నారని విశ్లేషకులు అంటున్నారు.

క్రాంతిదేవ్ మిత్ర
సీనియర్ జర్నలిస్ట్



మార్క్సిజం-శ్రీరామరాజ్యం

వేదాంతం ప్రకారం కూడా లౌకిక ప్రియం (సుఖం) అప్రియాలకు (దుఃఖం) అతీతంగా పరమ పురుషార్థ రూపమైన అపవర్గం (మోక్షం) లభిస్తుంది. 'నైనం ప్రియాప్రియే స్పృశతః'... తత్త్వసాక్షాత్కార స్థితిలో మానవుడిని ప్రియం,అప్రియం అనే వాటిని స్పృశించవు. ఇట్టి అభిప్రాయంతోనే బుద్ధిమంతులైనవారు సంసారాన్ని (ప్రపంచాన్ని) విడిచిపెట్టి నిరంతరమూ తపస్సులో మునిగిపోతారు. పరోపకారం కోసం సర్వసుఖాలనూ విడిచి వివిధ యాతనలను,దుఃఖాలనూ సహిస్తారు. చివరకు ప్రాణాలను సైతం విడిచిపెట్టేస్తారు. చాలామంది

స్వేచ్ఛ - పరతంత్రం

ఆంగ్ల తత్వవేత్త బెంథమ్ ఉపయోగితావాదాన్ని బోధించాడు. అత్యధిక సంఖ్యలో ప్రజలకు అత్యధిక ఆనందాన్ని కలిగించడమే దీని ముఖ్య ఉద్దేశ్యం. మానవ జీవితంలో సుఖాలు మాత్రమే అంతిమ లక్ష్యమని చెబుతోంది ఉపయోగితావాదం. ఆ సిద్ధాంతంలోని మూలసూత్రాలను చెప్పిన తరువాత, దానిలోని లోపాలను ఇలా వివరిస్తున్నారు శ్రీకరపాత్రీ స్వామి.

ఉపయోగితావాదం దృష్టిలో ప్రభుత్వం రూపొం దించే చట్టాలు వ్యక్తి స్వాతం త్ర్యాన్ని తగ్గించేవిగా ఉంటాయి. అందువల్ల ఈ చట్టాలనే వాటిని వికార రూపాలుగా భావించాలి. కానీ అవి లేకుండా సభ్య జీవనాన్ని నిర్వహించుకోవడం సాధ్యం కాదు. అందువల్ల దానిని ఆరోగ్యకరమైన వికారం గానే భావించాలి. ప్రభుత్వాలకు చట్టాలను చేయడం కనీస బాధ్యత.

స్వేచ్ఛాయుత జీవనం ఉపయోగితావాదం దృష్టిలో ఆదర్శ జీవనం కిందకు వస్తుంది. అయితే దొంగతనాలు, దురాచారాల వంటి అడ్డంకుల వల్ల స్వేచ్ఛాయుత జీవనంలో స్వతంత్రాన్ని హరించే అవకాశం ఉంది. అటువంటి పరిస్థితుల్లో చట్టాలు ఔషధాల వలె పనిచేస్తాయి. ప్రభుత్వ చట్టాలు అడ్డం కులుగా కనిపిస్తాయి కానీ అవి అసాంఘిక చర్యల వల్ల కలిగే బాధలను తొలగిస్తాయి. ఔషధ ప్రయో గాన్ని తక్కువ స్థాయిలో చేయడం ఆవశ్యకం. అలాగే ప్రభుత్వ చట్టాలు కూడా కనిష్టంగా అయినా ఉండాలి.

ఒక వ్యక్తి ఎప్పుడూ ఆరోగ్యకరమైన స్థితిని కోరుకుంటాడు.అలాగే ఉపయోగితావాద దృష్టిలో స్వచ్ఛతను, స్వతంత్రతను కూడా కోరుకుంటాడు. అందువల్ల పాలకులు కూడా ఉపయోగితావాద దృష్టిలో కనీనవు స్థాయిలో చట్టాలను రూపొందించాలి. బెంథమ్ ప్రకారం పాలకులైన వారు చట్టాలను రూపొందించే ముందు వాటిపై తగినంత అధ్యయనం చేయాలి.ఈ చట్టాల వల్ల నిలిచిపోయే కార్యాలు సామాజిక రుగ్మతలకు (ఉదాహరణకు దొంగతనాల వంటివి) దారితీసేవి అవునా? కాదా? అని పరిశీలించాలి.

రూపొందించబోయే చట్టాలు అప్పటికే ఉన్న సామాజిక రుగ్మతలను తగ్గిస్తాయా? లేదా? పెంచు తాయా అనేది కూడా పట్టించుకోవాలి.ఉదాహరణకు వెయ్యి రూపాయల దొంగతనానికి మూడుమాసాల జైలుశిక్ష తక్కువ అవుతుందా? లేక మరీ ఎక్కువా? అనేది చూసుకోవాలి. అందువల్ల దొంగతనం వంటి వాటిని నిరోధించేందుకు మాత్రమే చట్టాలు రూపొందించడం సరైనది. ఇది పౌరుల స్వాతం త్ర్యానికి సహాయకారిగా ఉంటుంది.

సమాజంలోని కొందరు స్వాతంత్ర్యాన్ని దుర్వినియోగం చేస్తారు. వారిని ఆదర్శయుతమైన స్వేచ్ఛా ప్రపంచాన్ని సృష్టించడానికి అడ్డంకులుగా చెప్పాలి. అట్టివారిని ప్రభుత్వ చట్టాల ద్వారా నియం త్రించడం ఆవశ్యకం. అందువల్ల రాజ్యం,ప్రభుత్వం ఏర్పడడం తప్పనిసరి. కానీ ఆ ప్రభుత్వం పరిపాలన అపరివర్తన శీలము, నైసర్గికం అయిన నియమాల పైన ఆధారపడి నడవడం సమంజసం. అయితే ప్రభుత్వం వ్యక్తి తాలూకు ఆర్థిక,సామాజిక విషయా లలో జోక్యం చేసుకోవడం వల్ల ఉపయోగితావాద దృష్టిలో వృద్ధి సంభవించదు. సహజమైన, అతి విలువైన 'ఉపయోగితా' వృద్ధికోసం శాంతిస్థాపన అనే విషయంలో ప్రభుత్వాలు చట్టాలు రూపొం దించాలి. ఈ విషయంలో కూడా చట్టాల రూపకల్పన ఉపయోగితావాద ప్రమాణాలకు అనుగుణంగా జరగాలి.

నిజానికి భారతీయ దర్శనాల ప్రకారం, ప్రాపంచిక సుఖం దుఃఖనివృత్తి కోసం మాత్రమే లోకంలో పనులు జరగవు. నైయక్తికులు (న్యాయ మీమాంసలో పండితులు) దుఃఖనివృత్తియే అంతిమ ధ్యేయంగా చెబుతారు. సుఖప్రాప్తిని పొందడం,దానిపై ఆసక్తి పెంచుకోవడం అనేది కుపితురాలైన పాము పడగ నీడలో విశ్రాంతి తీసుకోవడం వంటిదే అని పేర్కొంటారు.

పరార్థాన్నే స్వార్థంగా భావిస్తారు. అందువల్ల వారికి పరోపకారంలోనే సుఖం లభిస్తుంది.

అందువల్ల భారతీయ శాస్త్రాలు, వాస్తవిక ఆత్మహితం దాంతోపాటు లోక హితం ప్రభుత్వానికి ధ్యేయంగా ఉండాలని చెప్పాయి. హితానికి-సుఖానికి మధ్య గణనీయమైన తేడా ఉంది. పరోపకారం కోసం కష్టాలు సహించడం, తపస్సు చేయడం సుఖకరం కాదు; కానీ హితకరం. పరదార-పరవిత్తాపహరణం సుఖకరంగా అనిపించవచ్చేమో కానీ అహితకరం. చేదుగా ఉండే మందులు సేవించడం, కఠోర పథ్యం చేయడం,అనారోగ్యం కలిగించే ఆహారానికి దూరంగా ఉండడం దుఃఖంగా అనిపిస్తాయి. కానీ హితకరం.

జ్వరం తగిలినవారికి ఎండవేడిమి సుఖ మనిపిస్తుంది. మజ్జిగ వంటి (ఆ సమయంలో) అనా రోగ్యాన్ని కలిగించే తిళ్లు రుచికరంగా అనిపిస్తాయి. కానీ అహితాలుగా పేర్కొంటారు. స్వతంత్రత అనేది ప్రతిప్రాణికీ ఇష్టమే. మానవులే కాదు...లోకంలో ప్రతి ప్రాణీ తన సత్తను, జీవితాన్ని ప్రేమిస్తుంది. జ్ఞానం ఇంకా ఆనందం ప్రతి ఒక్క ప్రాణీ కోరుకుంటుంది. సరిగ్గా అదేవిధంగా స్వతం త్రతను కూడా ప్రతి జీవి ఇష్టపడుతుంది. ఒక చీమను పట్టుకుంటే అది తప్పించుకోవడానికి ప్రయత్నిస్తుంది. ఒక పక్షి స్వేచ్ఛగా ఉంటూ, పుల్లని పళ్లు తినడానికి, ఉప్పునీటిని తాగడానికి ఇష్టపడుతుంది. కానీ పరతంత్రురాలై పంజ రాల్లో బందీగా ఉంటూ మధుర ఫలాలను, మధుర పక్వాన్నాలను తినడానికి ఇష్టపడదు.

హిందీమూలం : కరపాత్రీ స్వామి
అనువక్త : నేతి సూర్యనారాయణశర్మ

గిరిజనుల సాంస్కృతిక సమ్మేళనం

ఆంగ్లేయుల దుష్ట పాలన నుండి భారతదేశాన్ని విముక్తం చేయడం కోసం పోరాటాలు చేసిన యోధులలో పేరెన్నిక కలవారు బిర్సా ముండా. వన వాసులైన జనజాతి ప్రజల హృదయాల్లో 'భగవాన్ బిర్సాముండా'గా వనవాసీల హక్కుల పరిరక్షణ కోసం అత్యంత పిన్న వయసులోనే పోరాటం చేశారు. ముండా, సంతాల్, ఓరాన్, కోల్ వంటి జనజాతి తెగలను సమీకరించారు. ఆంగ్లేయ క్రైస్తవ మిషనరీలకు వ్యతిరేకంగా 'బిర్సాయిత్' సంప్రదాయాన్ని ప్రారం భించారు. జనజాతి తెగలకు ఆధ్యాత్మిక బోధన చేశారు. ప్రకృతి వైద్యంతో అనారోగ్యం పాలైన ఎంతో మంది వనవాసీలకు స్వస్థత చేకూర్చారు. ఇంకొందరైతే వారిని ధర్తి అబా అని కూడా పిలిచే వారు. బ్రిటిష్ ప్రభుత్వం వారిని విష ప్రయోగంతో చంపేసింది. మలేరియాతో మరణించారంటూ ప్రచారం చేసింది. భగవాన్ బిర్సా పోరాట స్ఫూర్తితో ఆ తర్వాత కూడా ఉద్యమాలు కొనసాగాయి. చివరకు బ్రిటిష్ ప్రభుత్వం తలవంచి వారికి హక్కులు కల్పించింది. జార్ఖండ్, బిహార్, పశ్చిమ బెంగాల్, ఒడిశా రాష్ట్రాలలోని వనవాసులందరూ ఇప్పటికీ భగవాన్ బిర్సా ముండాను పూజిస్తారు. వారి స్మృత్యర్థం రాంచీ విమానాశ్రయానికి 'భగవాన్ బిర్సా ముండా విమానాశ్రయం'గా పేరు పెట్టింది ప్రభుత్వం. మోదీ సర్కార్ ప్రతి సంవత్సరం ఆయన జయంతిని 'జనజాతీయ గౌరవ్ దివస్'గా నిర్వహిస్తోంది.

ఈ సంవత్సరం భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి సంవత్సరం సందర్భంగా ఢిల్లీలోని ఎర్రకోట మైదానంలో మే 24 జనజాతి సాంస్కృతిక సమాగమం జరిగింది. దేశవ్యాప్తంగా ఉన్న గిరిజన వర్గాల సాంస్కృతిక గుర్తింపు, విశ్వాసం, సాంప్రదాయ విలువల పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో ప్రదర్శించారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి 500 కు పైగా గిరిజన తెగల ప్రతినిధులు,సభ్యులు 1.5 లక్షల మంది ఈ చారిత్రాత్మక సమ్మేళనంలో పాల్గొన్నారు.

ఈ సదస్సు ముఖ్య ఉద్దేశ్యం ముస్లిం, క్రైస్తవ మతంలోకి మారిన గిరిజనులను షెడ్యూల్డ్ ట్రైబ్ జాబితా నుండి తొలగించడం, దానికి అవసరమైన రాజ్యాంగంలోని ఆర్టికల్ 342 సవరణకు విస్తృత జాతీయ మద్దతును కూడగట్టడం. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కేంద్ర హోమ్ మంత్రి శ్రీ అమిత్ షా ప్రసంగిస్తూ ఈ సమ్మేళనం "గిరిజన వర్గాల మహాకుంభం"గా చిరస్మరణీయమవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనజాతి సురక్షా మంచ్ పదాధికారులతో పాటుగా ముఖ్య మంత్రులు విష్ణుదేవ్ సాయి (ఛత్తీస్‌గఢ్), మోహన్ చరణ్ మాఝీ (ఒడిశా), మరియు రేఖా గుప్తా, (ఢిల్లీ) హాజరయ్యారు.

జనజాతి సురక్షా మంచ్ జాతీయ కన్వీనర్ గణేష్ రామ్ భగత్ మాట్లాడుతూ, గిరిజన వర్గాలలో మత మార్పిడుల ప్రభావం వేగంగా వ్యాపిస్తోందని, దీనిని సమాజానికి ఒక "క్యాన్సర్"గా అభివర్ణించారు. ఈ సమావేశం గిరిజన సమాజమనే ఒక విశాల సముద్రానికి ప్రాతినిధ్యం వహిస్తోందని ఆయన అన్నారు. జనజాతి సురక్షామంచ్ జాతీయ కో-కన్వీనర్ డా॥రాజ్‌కిషోర్ హన్స్‌దా మాట్లాడుతూ, మత మార్పిడులను ఎన్నటికి అంగీకరించబోమని స్పష్టం చేశారు. గిరిజన సమాజాలు మతమార్పిడికి గురైతే, వారి సంస్కృతి చివరికి కనుమరుగవుతుందని ఆయన హెచ్చరించారు. గిరిజన సమాజం చారిత్రాత్మకంగా భారతదేశాన్ని రక్షించిందని జనజాతి సురక్షా మంచ్‌కు చెందిన హర్ష్ చౌహాన్ పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా 700కు పైగా గిరిజనసమాజాలు సమిష్టిగా బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడాయని ఆయన అన్నారు. గిరిజనసమాజాలే సనాతన ధర్మానికి మూలాలని ఆయన నొక్కిచెప్పారు, గిరిజన సమాజాలకు మతంలేదని వాదించేవారిని వ్యతిరేకించారు. గిరిజన సమాజాలలో మతమార్పిడులను తక్షణమే ఆపాల్సిన అవసరాన్ని టెచిగుబిన్ నొక్కి చెప్పారు. మత మార్పిడిని అంగీకరించిన వారికి ద్వంద్వ రిజర్వేషన్ ప్రయోజనాలు అందకుండా చూడాలని, ఆర్టికల్ 342 కింద వారి రిజర్వేషన్ ప్రయోజనాలను ఉప సంహరించుకోవాలని ఆయన భారత ప్రభుత్వాన్ని కోరారు.

గిరిజన సమాజంలోని మహిళలు మేల్కొన్నప్పుడు, వారిని ఏ శక్తి ఆపలేదని బుద్ధి తాతి పేర్కొన్నారు. తమ సమాజ రక్షణ కోసం సామూహికంగా ముందుకు వచ్చి కలిసికట్టుగా పనిచేయాలని ఆమె సమాజ సభ్యులకు విజ్ఞప్తి చేసారు. ఈ రోజు తమ సమాజాన్ని రక్షించుకునే వారే భవిష్యత్ తరాల భద్రతను నిర్ధారిస్తారు, అన్నారు. గిరిజన కమిషన్ సలహాదారు, మాజీ న్యాయ మూర్తి ప్రకాష్ ఉయికే మాట్లాడుతూ, మిషనరీల ఒత్తిడితోనే బిర్సా ముండాను జైలులో పెట్టారని పేర్కొన్నారు.

జైలులో ఉన్నప్పుడు కూడా బిర్సా ముండా బ్రిటిష్ పరిపాలనలో భయాన్ని కలిగిం చారని ఆయన అన్నారు. నీరు, అడవులు, భూమిని రక్షించడానికి బిర్సా ముండా తన జీవితాన్ని అంకితం చేసారని, గిరిజన సంస్కృతిని పరిరక్షించడానికి ఈ పోరాటమే కొనసాగుతోందని ఆయన జోడించారు.

వనవాసీ కళ్యాణ్ ఆశ్రమం జాతీయ అధ్యక్షుడు సత్యేంద్రసింగ్, బీర్సాముండాను అన్ని గిరిజన వర్గాలకు ఒక దైవిక ఆదర్శంగా అభివర్ణించారు. ఆయన ఈ కార్యక్రమాన్ని గిరిజన సమాజానికి ఒక "కుంభమేళా"గా పేర్కొంటూ, గిరిజన సమాజం ఎల్లప్పుడూ ప్రభుత్వానికి సహకార పాత్ర పోషించిందని, భవిష్యత్తులో కూడా అలాగే కొనసాగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగాఉన్న గిరిజన వర్గాల సాంస్కృతిక గుర్తింపు, విశ్వాసం సాంప్రదాయ విలువలను పెద్ద ఎత్తున ప్రదర్శించింది.

కార్యక్రమం విజయవంతంగా, క్రమబద్ధంగా జరిగేందుకు ఢిల్లీ పోలీసులు, స్థానిక యంత్రాంగం సహకరించాయి.

30 సంవత్సరాలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ప్రాంత ప్రచారక్‌గా బాధ్యత నిర్వహిస్తూ, శత్రుదుర్భేద్యమైన (కమ్యూనిస్టు ప్రభావిత) స్థలాల్లో కూడా సంఘాన్ని శీఘ్రంగా వ్యాపింపచేయడంలో అవిశ్రాంతంగా పనిచేస్తూ, కార్యకర్తలను మలచిన అభినవ శిల్పి సోమేపల్లి సోమయ్యగారు. సంఘ శతాబ్ది సందర్భంగా జాగృతి పాఠకులకోసం వారి గురించిన కొన్ని జ్ఞాపకాలు..

'నిర్భయత్వమే సంఘా

1959లో సోమయ్యగారు ఆంధ్రప్రదేశ్ ప్రాంత ప్రచారక్ బాధ్యత స్వీకరించాక తెలంగాణలో సంఘ కార్యం బలపడేందుకు విస్తృతంగా పర్యటన కొనసాగించారు. ఆ రోజుల్లో కమ్యూనిస్టులకు తెలంగాణ జిల్లాల్లో మంచి బలం ఉండేది. నల్లగొండ, వరంగల్లు జిల్లాలు మరొకరు చొరరాని ప్రదేశాలుగా ఉండేవి. రజాకార్ల హింస కాలంలోనే కమ్యూనిష్టులు కూడా సాయుధ పోరాటం ద్వారా స్వాతంత్ర్యం తెస్తామని ప్రజలను నమ్మించారు. అడవులలో స్థావరాలు ఏర్పాటుచేసుకొని దున్నేవాడిదే భూమి అని, ఆవులు, ఎద్దులు పంచి పెడతామని సామాన్య ప్రజలకు అనేక ఆశలు చూపారు. ఆ రోజులలో గ్రామాలకు గ్రామాలు కమ్యూనిస్టు అడ్డాలుగా మారిపోయాయి. అప్పుడు జరిగిన ఎన్నికలలో వరంగల్లు జిల్లాలో పెండ్యాల రాఘవరావు అనే ఒక సామాన్య కమ్యూనిస్టు కార్యకర్త మూడు నియోజక వర్గాలలో విజయం సాధించాడంటే ఆనాడు వారి పట్ల ప్రజాభిమానం ఎంత వెల్లువగా ఏర్పడి ఉందో అర్థం అవుతుంది. అయితే కాలక్రమేణ వారు చేసిన వాగ్దానాలన్నీ గాలి కబుర్లని, నీటి మూటలని ప్రజలు గ్రహించనారంభించారు. అయినప్పటికి 1959-60 ప్రాంతంలో కూడా నల్లగొండ జిల్లాలో వారి ప్రాబల్యానికి ఎదురులేని పరిస్థితి ఉంది. ఆ స్థితిలో సోమయ్యగారు విస్తృతంగా పర్యట నలు జరుపుతూ సంఘ ప్రచారకులను ఆ ప్రాంతానికి పంపి కొత్త శాఖలు ప్రారంభింపచేస్తుండేసరికి కమ్యూనిస్టులు దాదాపుగా పగపట్టినట్లుగా వ్యవహరించారు. కోస్తా జిల్లాల నుండి వచ్చి పనిచేస్తున్న ఇ.సి.రామ్మూర్తి చాలా చొరవగల ప్రచారక్, సోమయ్యగారి మార్గదర్శనం వల్లను, నిరంతర కృషి కారణంగాను జిల్లాలో చిన్న చిన్న గ్రామాలలో కూడా సంఘ శాఖలు ప్రారంభించారు.

నల్లగొండ జిల్లాలో తిరుమలగిరి, అన్నారం, పొట్లపాడు గ్రామాలు కమ్యూనిస్టు కోటలుగా పరిగణించబడేవి. ఆ గ్రామాలలో కూడా సంఘ శాఖలు ఆరంభమయ్యాయి. ఇది కమ్యూనిస్టులకు సుతరాము గిట్టని విషయం. అందుచేత గిల్లి కజ్జాలు పెట్టుకోవడం ప్రారంభించారు. సంఘంలో చేరితే దుష్పరిణామాలు సంభవిస్తాయని భయపెట్టడం, కొన్నిచోట్ల సంఘ కార్యకర్తలను కొట్టడం ప్రారంభించారు. సంఘానికి అది ఒక సవాలుగా మారింది. అయినప్పటికీ ఈ ప్రతిఘటనను ఎదుర్కొంటూనే సంఘశాఖలు కొనసాగించారు. ఎప్పటికప్పుడు సోమయ్యగారు తగువిధంగా మార్గదర్శనం చేసేవారు.

కమ్యూనిస్టుల ఆగడం

ఆ ప్రాంతంలో మోదుగ రంగారెడ్డి అనే స్వయంసేవక్ ఉపాధ్యాయుడుగా పనిచేస్తుండేవాడు. ఆయన పట్టుదల గల కార్యకర్త. అన్నారంలో కమ్యూనిస్టులు శాఖ నడపనీయడం లేదని తెలుసుకొని అక్కడ శాఖ నడపడానికి వెళ్లాడు. రంగారెడ్డి ఆ గ్రామంలో ప్రవేశించగానే కమ్యూనిస్టులు కొందరు ఆయనను కొట్టేందుకు చుట్టు ముట్టారు. అయినా ధైర్యంగా తన చేతిలో ఉన్న దండతో ఎదురుదాడి జరిపారు. అతడు ఎక్కువసేపు ప్రతిఘటించలేక పోయాడు. వారు ఆయనను కొట్టి, పట్టుకెళ్లి ఒక గదిలో పెట్టి తాళం వేశారు. ఆయన వెంట ఉన్న ఒకరిద్దరు కార్యకర్తలను వెంటనే ఊరివిడిచి వెళ్లిపొమ్మని కమ్యూనిస్టులు హెచ్చరిక చేశారు. ఈలోగా ఆ ఊరిలోని కార్యకర్త ఈ వార్తను సూర్యాపేటలో ఉండే స్వయంసేవకులకు చేరవేశారు. సూర్యాపేట నుండి స్వయంసేవకులు దండలు తీసుకొని కమ్యూనిస్టులతో ఢీకొనడానికి వచ్చారు. కమ్యూనిస్టులు కూడా కొట్లాటకు సిద్ధపడ్డారు. ఈ స్థితిలో డాక్టర్ పుల్లయ్యగారు కొందరు పోలీసులను తీసుకొని జీపులో అక్కడికి చేరారు. పోలీసులను చూసి కమ్యూనిస్టులు జారుకొన్నారు. స్వయంసేవకులలో పట్టుదల పెరిగింది. ఏమైనాసరే అన్నారంలో ఒక పెద్ద కార్యక్రమం పెట్టాలని నిశ్చయించారు. ఆ కార్యక్రమానికి తిరుమలగిరి, పొట్లపాడు గ్రామాల నుండి కూడా స్వయంసేవకులను సమీకరించాలని నిర్ణయించుకొన్నారు.

సోమయ్యగారిపై దాడి

ఆ తరుణంలోనే సోమయ్యగారు నల్లగొండ జిల్లా పర్యటనకు వచ్చారు. ఆ పర్యటనలో భాగంగా 'తొండ'లో కార్యక్రమం అయిపోయిన తర్వాత సాయంత్రానికి అన్నారం కార్యక్రమానికి చేరుకోవాలి. ఇంతలో తొండలో కమ్యూనిస్టులు జిల్లా ప్రచారక్ ఈ.సి.రామమూర్తిగారిపై దాడిచేశారు. బాగా దెబ్బలు తగిలాయి. అయినప్పటికి సోమయ్యగారు ముందుగా నిర్ణయించుకొన్న కార్యక్రమం ప్రకారం మరో కార్యకర్తను తోడుచేసుకొని అన్నారం చేరారు. ఆ సాయంత్రం కార్యక్రమానికి 200మంది స్వయంసేవకులు వచ్చారు. కమ్యూనిస్టుల నుండి ఎటువంటి దాడి జరిగినా త్రిప్పికొట్టేందుకు సిద్ధంగా ఉన్నారు. కార్యక్రమం అంతా అయిపోయింది. స్వయంసేవకులంతా ఎవరిళ్లకు వారు తిరిగి వెళ్లిపోబోతున్నారు. అంతా సవ్యంగానే జరిగిపోయిందని ఎవరికి వారు అజాగ్రతకు లోనయ్యారు. ఇంతలో కమ్యూనిష్టులు ఆకస్మికంగా దాడిచేశారు. వచ్చీరావడంతోనే సోమయ్యగారి మీద పడ్డారు. నిర్ఘాంతపోయిన స్వయంసేవకులు చెల్లాచెదురైపోయారు. కమ్యూనిస్టులు సోమయ్యగారిని ముందుకు త్రోసివేశారు. ఆయన బోర్లపడిపోగా కర్రలతో ఇష్టం వచ్చినట్లుగా బాదారు. సోమయ్యగారు తలపైన చేతులు పెట్టి తలను కాపాడుకొంటూ ఆ దెబ్బలకు స్పృహ తప్పి పడిపోయారు. ఆయన చనిపోయారని విడిచిపెట్టి వెళ్లిపోయారు. ఈ వార్త తెలియగానే పరుగెత్తుకుంటూ అక్కడికి చేరిన ఒంటెద్దు రాఘవరెడ్డి పలకరించి చూద్దామని 'సోమయ్యగారూ ఏమయింది' అంటూ కేకపెట్టారు. ఆయన కాస్త స్పృహలోకి వచ్చారు. ఆయన నోటినుండి వెలువడిన మొదటి మాట 'నీవు ఎట్లా ఉన్నావు' అని. అన్ని దెబ్బలు తగిలిన వ్యక్తి తన బాధను గూర్చి ఒక్కమాట కూడా చెప్పకుండా 'నీవు ఎట్లా ఉన్నావు' అంటూ అతడి యోగక్షేమాన్ని విచారించడం విన్న రాఘవరెడ్డి కన్నీరు ఆగలేదు. స్థితప్రజ్ఞులకు మాత్రమే సాధ్యమయ్యే ప్రవర్తన సోమయ్యగారిది. ఆ తర్వాత వారిని ఆస్పత్రికి తరలించారు. అక్కడ కూడా వారి ముఖకవళికలలో ఎలాంటి భయాందోళనలు కనిపించలేదు. బాధను భరిస్తూ ప్రశాంతంగా ఉన్నారు. ఆ స్థితిలో వారిని చూసిన గ్రామస్థులు రెచ్చిపోయి కమ్యూనిస్టులకు గట్టిగానే బుద్ధి చెప్పారు. సోమయ్యగారు, ఆయనవద్ద శిక్షణ పొందిన ప్రచారకులు ప్రదర్శించిన

ఆత్మస్థయిరం, పట్టుదల కారణంగానే తెలంగాణా ప్రాంతంలో సంఘకార్యం వేగం పుంజుకొంది.

స్థిత ప్రజ్ఞత, సమయోచిత వ్యవహారము

పూర్వపు నల్లగొండజిల్లా మొత్తం కమ్యూనిస్టుల కంచుకోట అని ప్రతీతి. సీపీఐ-సీపీఐఎంలుగా చీలిపోయినప్పటికిని వారి గుండాయిజానికి ఎదురుండేది కాదు. నేటి సూర్యాపేట జిల్లాలోని తిరుమలగిరిలో 1960లో సంఘశాఖ ప్రారంభమైంది. కమ్యూనిస్టులు కాంగ్రెసువారు కలిసికట్టుగా సంఘశాఖ నడవకుండా చేయాలని కక్ష కట్టారు. బెదిరింపులకు దిగారు. కమ్యూనిస్టుల కేంద్రమైన ఇప్పగూడెం గ్రామములో పుట్టి పెరిగినవాడిని కనుక కమ్యూనిస్టుల గుండాగిరిని ఎదుర్కోవటం తెలిసి ఉన్నందున (అప్పటికే జనగామలో జనసంఘ్ పూర్తి సమయ కార్యకర్తగా ఉన్న) నన్ను తిరుమలగిరి కేంద్రంగా సంఘవని చేయడానికి విస్తారక్‌గా పంపించారు. క్రమంగా పరిసరగ్రామాల్లో శాఖలు ప్రారంభమైనవి. సంఘవిస్తరణను చూసి కమ్యూనిస్టులు సహించలేక మేము ఒక ఇంట్లో సమావేశమైనప్పుడు దాడి చేశారు. మేము ప్రాణాలకు

నికి ఊపిరి'

తెగించి చేసిన ఎదురుదాడిలో వారి గుండాలు, నాయకులు చాలామంది గాయాల పాలైనారు. నాతోసహా 15 మంది స్వయంసేవకులను అరెస్టు చేసి, చిత్రహింసలు పెట్టి క్రిమినల్ కేసులు పెట్టారు. పోలీసులు గ్రామాన్ని దిగ్బంధనం చేసి స్వయం సేవకుల్ని బెదిరించారు. దానితో సంఘశాఖలకు రావటానికి చాలామంది జంకినారు. ఈ సమయంలో మా॥ సోమయ్యగారు ఆ ఊరికి వచ్చి అందరినీ పరామర్శించి ధైర్యాన్ని కలిగించారు. శాఖను మళ్లీ ప్రారంభంచేసి స్ఫూర్తిదాయకమైన బౌద్ధిక్ ఇచ్చారు. వారి ప్రేరణతో రెట్టింపు ఉత్సాహంతో సంఘవిస్తరణ వేగవంతమైంది. రామావరం, తొండ, తాటిపాముల, తదితర గ్రామాలలో శాఖలు ప్రారంభమైనవి.

నల్లగొండ జిల్లా అంతటా సంఘం విస్తరించడమే కాక సమాజంలో ప్రముఖులైన శ్రీ కట్టా రాంరెడ్డి (మాజీ శాసనసభ్యులు) సీనియర్ అడ్వకేట్, శ్రీ గవ్వా మధుసూదన్‌రెడ్డి సీనియర్ అడ్వకేట్ (వీరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జనసంఘ అధ్యక్షులుగా పని చేశారు) శ్రీ గోవింద రెడ్డి అడ్వకేట్, శ్రీ డా॥ పోటు పుల్లయ్యగారి లాంటి పెద్దలు సంఘంలో చేరారు. అప్పటికి నల్లగొండ జిల్లా ప్రచారక్ ఈ.సి. రాంమూర్తిగారు కలిగించిన ఉత్తేజంతో రోజు రోజుకు సంఘ శాఖలు కొత్త గ్రామాలలో ప్రారంభమౌతుంటే కమ్యూనిస్టులు తమ కంచుకోటలు కూలి పోతాయన్న భయం, కక్ష, ద్వేషంతో ఉన్మాదులై దాడులకు దిగారు.

మా॥ సోమయ్యగారి పర్యటనలో భాగంగా తొండ గ్రామ శాఖలో ప్రసంగిస్తుండగా సి.పి.ఐ (ఎం) గూండాలు గుంపుగా వచ్చి సోమయ్యగారితోపాటు స్వయంసేవకులందరిని తీవ్రంగా గాయపరిచారు. దాడులకు బెదరకుండా పర్యటన కార్యక్రమం ప్రకారం తర్వాత నాగులపాటి, అన్నారం గ్రామ శాఖలకు వెళ్లారు. పథకం ప్రకారం అక్కడ కూడా సి.పి.ఐ (ఎం) గూండాలు పెద్ద సంఖ్యలో వచ్చి చేసిన దాడిలో సోమయ్యగారు తీవ్రంగా గాయపడ్డారు.

మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు వెళ్లమని చాలామంది సూచించారు. అయినప్పటికీ అలా వెళ్లకుండా సూర్యాపేటలోనే డా॥ పుల్లయ్యగారి ఇంట్లో ఉండి చికిత్స పొందారు. ఎందుకంటే కమ్యూనిస్టుల వరుసదాడులతో స్వయం సేవకుల నైతిక స్థయిర్యం, ధైర్యం దిగజారకుండా ఉండాలని భావించి చికిత్స పొందుతూనే అనారోగ్య తీవ్రతను లెక్కచేయకుండా ఆ ప్రాంత స్వయంసేవకుల మధ్యనే ఉండాలని నిర్ణయించుకున్నారు.

దాడి విషయం తెలిసి ఆందోళనతో నేను సూర్యాపేటకు వెళ్లి కలిశాను. శరీరంలో గాయాలు లేనిచోటు లేదు. అయినా ఎప్పటివలెనే చిరునవ్వుతో మాట్లాడినాడు. ఇన్ని గాయాలనొప్పిని భరిస్తూ కూడా చిరునవ్వుతో ఉండటం వారికి మాత్రమే సాధ్యమైంది. నాయకుడైనవాడు ఇలాంటి సమయాల్లో స్థితప్రజ్ఞునివలే గుండెనిబ్బరంతో ఉండి సహచరులకు స్ఫూర్తినివ్వాలి. సోమయ్యగారు అది ఆచరణలో చూపెట్టారు.

సూర్యాపేటలో వారు స్వయంగా పర్యవేక్షించి మూడువిధాల కార్యక్రమాలు రూపొందించారు :

1) దాడి జరిగిన గ్రామాలలో బహిరంగసభలు జరిపి కమ్యూనిస్టుల అరాచక చర్యలను ఖండించి ప్రజలను చైతన్యపరచటం.

2) స్వయంసేవకుల మనోధైర్యాన్ని నిలబెట్టం కోసం గ్రామాలను పర్యటించడం, గాయపడ్డ స్వయంసేవకుల బాగోగులు చూడటం.

3) దాడిచేసిన గుండాలతోపాటు దాడికి పథకంవేసి ఉసిగొల్పిన సిపిఐ(ఎం) అగ్రనాయకుడు, అసెంబ్లీలో ప్రతిపక్షనాయకుడైన భీంరెడ్డి నర్సింహారెడ్డి కూడా చట్టపరంగా శిక్షించబడే విధంగా ప్రయత్నించడం.

ఆ ప్రకారం దాడి జరిగిన గ్రామాలలో భారీ బహిరంగ సభలు జరిపి కమ్యూనిస్టుల దౌర్జన్యాలను ఎదిరించాలని ప్రచారం చేశారు. గ్రామాల పర్యటన, పరమర్శకు కొందరికి బాధ్యతను అప్పగించారు.

ఇక అప్పటికే వరారిలో ఉన్న భీంరెడ్డి నర్సింహారెడ్డి దుర్మార్గాల గురించి, కమ్యూనిస్టుల అరాచకాలగురించి పెద్ద ఎత్తున ప్రచారం చేసి పోలీసులపై ఒత్తిడిపెంచే విధంగా విస్తృతంగా కరపత్రాలు పంచాలని నిర్ణయించారు. మన వాళ్లెవరో వ్రాసి ఇచ్చిన డ్రాఫ్ట్ కరపత్రం చదివి ఇది కమ్యూనిస్టులకు సరిపోయేంత ఘాటుగా లేదన్నారు. నన్ను పిలిచి కరపత్రం వ్రాయాలని అది వ్రాసేంతవరకు అక్కడే ఉండాలని ఆదేశించారు. ఒక రోజంతా ఆలోచించి రాత్రి నిద్రపోకుండా నాలుగు పేజీలకు సరిపోయేంత డ్రాఫ్ట్ వ్రాసి వారికిచ్చాను. ఆసాంతం చదివి తెలంగాణ యాస-పల్లెటూరి సామెతలతో సైడ్ హెడ్డింగ్లతో కామ్రేడులకు సరిపడే ఘాటైన డోసు ఇచ్చావని మెచ్చుకున్నారు.

లక్ష కరపత్రాలు ముద్రించి నల్లగొండజిల్లా అంతటా, అసెంబ్లీ ఆవరణలో, ఎం.ఎల్.ఏ. క్వార్టర్స్‌లో, సెక్రటేరియట్‌లో పంచటంతో రాష్ట్రంలో పెద్ద సంచలనం అయ్యింది. మరునాడే భీంరెడ్డి నర్సింహారెడ్డిని అరెస్టు చేసారు. ఆనాటి సంఘటనలో మా॥ సోమయ్యగారు సూర్యాపేటలో మకాం వేయకుండా హైదరాబాద్ వెళ్లిపోయి ఉన్నట్లయితే ఆ జిల్లాలో సంఘానికి పూడ్చలేనంత నష్టం జరిగి ఉండేదని స్వయంసేవకులకు మనోబలాన్ని ఈ విధంగా పెంచారని శ్రీ మందాడి సత్య నారాయణరెడ్డి (మాజీ శాసనసభ్యులు) తెలియజేశారు.

('స్ఫూర్తి ప్రదాత శ్రీ సోమయ్య' పుస్తకం నుంచి)

సమున్నత లక్ష్యం, సదుద్దేశంతో విధాన నిర్ణయాలు తీసుకున్నా..అమలు చేసే యంత్రాంగంపై అదుపు లేకపోతే వ్యవస్థలు సాంతం అభాసు పాలవుతాయనడానికి ఇటీవల జరిగిన ఘటనలను ఉదాహరణగా చెప్పాలి. ఈ రెండు ఉదంతాలు దేశ విద్యావైద్య రంగాలను కుదిపేశాయి. నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రెన్స్ టెస్ట్-యూజీ 2026 పేపర్ లీకేజీ ఘటన ఒకటైతే మరొకటి సీబీఎస్ఈ పోర్టల్ పై జరిగిన సైబర్ దాడి ఘటన.

'నీట్' లీకేజీలో

స్వయంగా ప్రధాన మంత్రే 'నీట్'లీకేజీలో ఏం జరిగిందో వర్యవేక్షిస్తున్నారంటే నిర్వహణ యంత్రాంగంలోని లోపాలు అర్థమవుతాయి. సీబీఎస్ఈ రీవాల్యూవేషన్ పోర్టల్‌పై కేవలం రెండు నిమిషాల వ్యవధిలో సుమారు 15లక్షల సైబర్ దాడులు జరిగాయి. ఈ విషయంలో ప్రభుత్వం తక్షణమే స్పందించి చైర్మన్, సెక్రటరీలను తొలగిస్తూ నిర్ణయం తీసుకుంది.

నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంలో దేశ సర్వోన్నత న్యాయస్థానం నీట్ నిర్వహించే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీకి మొట్టికాయలు వేసింది. యూపీఎస్సీని చూసి నేర్చుకోవాలంటూ హితవు పలికింది. పటిష్ఠమైన నిఘా వ్యవస్థలు ఉన్నా.. లీకేజీ ఎలా జరిగిందంటూ నిలదీసింది. సివిల్స్ పరీక్షలు నిర్వహించే యూపీఎస్సీలో ఇలాంటి ఉదంతాలు ఎప్పుడూ వెలుగు చూడలేదని సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. యూపీఎస్సీని చూసి నేర్చుకోవాలని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఎన్టీఏకు సూచించింది. పేపర్ సెట్టింగ్ ప్రక్రియలో సమస్య తలెత్తిందని ప్రభుత్వం సుప్రీం కోర్టుకు తెలిపింది.

నీట్ లీకేజీ తర్వాత దేశంలో అనేక మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారు. మరికొంత మంది ఆత్మహత్యా యత్నాలు చేశారు. చివరకు నీట్ వ్యవహారంలో విచారణకు సీబీఐ రంగంలోకి దిగింది. లీకేజీకి కారణమైన వారిని కటకటాల్లోకి నెట్టింది. పుణెకు చెందిన బోటనీ లెక్చరర్ మనీషా మందారే, కెమిస్ట్రీ లెక్చరర్ పీవీ కులకర్ణిలు కేసులో ప్రధాన నిందితులని సీబీఐ తేల్చింది. వీరు పరీక్షకు సంబంధించిన ప్రశ్నలను ముందుగానే సేకరించి బయటకు పంపినట్లు సీబీఐ అనుమానిస్తోంది. పరీక్ష ప్రశ్నపత్రాన్ని మొదట చేతితో రాసి, తర్వాత స్కాన్ చేసి పీడీఎఫ్ రూపంలో పంపినట్లు విచారణలో వెల్లడైంది.

ఈ ప్రశ్నపత్రాలను అందించేందుకు భారీ మొత్తాలు వసూలు చేశారు. ఒక్కో మధ్యవర్తి నుంచి రూ.పది నుంచి పాతిక లక్షల వరకు వసూలు చేసినట్టు సీబీఐ గుర్తించింది. రాజస్థాన్, మహారాష్ట్ర, హరియాణా, కేరళం వంటి రాష్ట్రాల్లో ఈ నెట్‌వర్క్ విస్తరించినట్లు అధికారులు భావిస్తున్నారు. పుణె నుంచి ఇతర రాష్ట్రాలకు ప్రశ్నపత్రం లీక్ కావడంలో శుభమ్ ఖైర్నార్ కీలక పాత్ర పోషించారని సీబీఐ ఒక అంచనాకు వచ్చింది. ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ ప్రశ్నపత్రాలను పీడీఎఫ్ ఫార్మాట్లో టెలిగ్రామ్ ద్వారా తమ ముఠాలోని వారికి బట్వాడా చేశారు. సోషల్ మీడియా, టెలిగ్రామ్ గ్రూపులు, కోచింగ్ సెంటర్లను లీకేజీ ముఠా ఉపయోగించుకుంది. కోచింగ్ సెంటర్ల నిర్వాహకులు, కొందరు తల్లిదండ్రులు కూడా మధ్యవర్తులుగా వ్యవహరించారని సీబీఐ గుర్తించింది.

ఎలా జరిగింది ఈ ఘోర తప్పింది?

యూపీఏ ప్రభుత్వ హయాంలో అనేక తర్జన భర్జనలు, సీబీఎస్ఈ-మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మధ్య పరస్పర అభిప్రాయభేదాల నేపథ్యంలో 2012-13 మధ్య అనేక చర్చలు జరిగాయి. ఎట్టకేలకు 2013లో తొలిసారి నీట్ పరీక్షను నిర్వహించారు. నీట్ కు ముందు దేశంలో ప్రఖ్యాత వైద్య విద్యా సంస్థలు స్వంతంగా ప్రవేశ అర్హత పరీక్షలు నిర్వహించేవి.

ఎయిమ్స్, జిప్ మర్, సీఎంసీ వెల్లూరు కళాశాలలు ఎంట్రెన్స్ టెస్టులు పెట్టేవి. అయితే వీటి నిర్వహణలో అవకతవకలు ఉన్నాయని, లోపాయికారి ఒప్పందాలు ఉండే అవకాశం ఉందనే వాదనలు, విమర్శల మధ్య దేశ వ్యాప్తంగా ఒకే ప్రవేశ అర్హత పరీక్ష నిర్వహించాలని గత యూపీఏ ప్రభుత్వం భావించింది. దీంతో 2013లో తొలిసారి నీట్ ను అమలులోకి తెచ్చినా..సాంకేతిక కారణాల వల్ల తిరిగి పాత పద్ధతినే ఆశ్రయించారు. చివరకు 2014లో సుప్రీంకోర్టు జోక్యంతో నీట్ నిర్వహణపై స్పష్టత వచ్చింది.

2016లో ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వం తిరిగి నీట్ ను నిర్వహించాలని భావించింది. 2019లో కేంద్రం 'నేషనల్ మెడికల్ కమిషన్ చట్టం' తెచ్చే వరకు సీబీఎస్ఈ ఆధ్వర్యంలోనే నీట్ నిర్వహణ జరిగేది. కేంద్రం నిర్దిష్టంగా ఒక చట్టం తీసుకు వచ్చి నీట్ నిర్వహణకు 'నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ'ని ఏర్పాటు చేసింది. నీట్ వ్యవహారంలో అనేక రాష్ట్రాలు అభ్యంతరాలు వ్యక్తం చేశాయి. తమిళనాడులో పెద్ద ఎత్తున ఆందోళనలు జరిగాయి. అయితే దేశ వ్యాప్తంగా అన్ని ప్రముఖ మెడికల్ కాలేజీల్లో సీటు సంపాదించాలంటే నీట్ ఒకటే ఆధారం కావడంతో కాలక్రమంలో తమిళనాడు మినహా ఇతర రాష్ట్రాలు కూడా తమ సమ్మతి ప్రకటించాయి.

పాపాపాటు ఎక్కడ జరిగింది?

నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నీట్ పేపర్ తయారీ వ్యవహారం చూసుకుంటుంది. దేశంలోని ప్రముఖ యూనివర్సిటీల్లో ఉండే రసాయన శాస్త్రం, జీవశాస్త్రం, భౌతిక శాస్త్రంలో విశేషమైన కృషి చేసిన వారిని ఎంపిక చేసి అత్యంత రహస్యంగా నీట్ పేపర్ తయారు చేస్తుంది. ప్రధానంగా ఎన్.సి.ఈ.ఆర్.టి పుస్తకాలను ప్రాతిపదిక చేసుకుని ప్రశ్నపత్రాలు రూపొందిస్తారు. నిపుణుల ఎంపికలోనే పొరపాటు జరగడం ఒక కారణమైతే...కేంద్రం విధాన నిర్ణయం చేసి నీట్‌ను నిర్వహించినా...నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ యంత్రాంగంలో పెద్దగా మార్పులు చేయలేదు. చాలా కాలం నుంచి పాతుకుపోయిన యంత్రాంగమే ఎన్.టి.ఏలో రాజ్యమేలుతోంది.

దీంతో నిపుణుల ఎంపిక వ్యవహారంలోనే భారీ లొసుగులున్నాయని తాజా లీకేజీతో బట్టబయలైంది. ప్రశ్నపత్రాలను రూపొందించే విషయ నిపుణులే స్వయంగా కోచింగ్ సెంటర్లు నడుపుతున్నట్టు తాజా విచారణలో సీబీఐ గుర్తించింది. కేంద్రం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఏర్పాటు చేసినప్పుడే సిబ్బంది ఎంపిక విషయంలో జాగ్రత్త పాటించాల్సింది.

ప్రశ్నపత్రాలు రూపొందిస్తున్న సమయంలో



నిఘా విభాగాలను అప్రమత్తం చేసి, ప్రత్యేక శ్రద్ధ పెట్టేలా చర్యలు తీసుకోవాల్సిందంటారు నిపుణులు. తాజా నీట్ లీకేజీ వ్యవహారం సాంతం పుణె, లాతూర్ లోని కోచింగ్ సెంటర్లు కేంద్రంగా జరిగింది. బహుశా మహారాష్ట్రలో ప్రింటింగ్ దశలోనే ప్రశ్న పత్రాలను సేకరించారా లేదా ప్రింటింగ్ సిబ్బంది ప్రమేయంతో ప్రశ్నలను ఫోన్ల ద్వారా తెలుసుకున్నారా అనేది తేలాల్సి ఉంది. ప్రశ్నపత్రం రూపొందిస్తున్న దశలోనే తస్కరణ జరిగి ఉండవచ్చనే అనుమానాలూ ఉన్నాయి.

లీకేజీ నివారణకు నిపుణులు ఇస్తున్న సూచనలేంటి?

ప్రశ్నపత్రాలు రూపొందించే నిపుణుల ఎంపిక లోనే నిఘా విభాగాల పాత్ర ఉండాలంటారు. కార్పోరేట్ కాలేజీలు, కోచింగ్ సెంటర్లలో పనిచేసే ప్రొఫెసర్లను ఎంపిక చేయడం పొరపాటనేది నిపుణుల అభిప్రాయం. కోట్ల మంది విద్యార్థుల భవితవ్యంతో ముడివడిన అంశంలో ప్రభుత్వం అన్ని రకాల జాగ్రత్తలు పాటించాలంటారు. ఎంపిక సమయంలో నిఘా విభాగాల అభిప్రాయాన్ని సైతం పరిగణనలోకి తీసుకోవాలంటారు. అంతే కాదు ప్రశ్నాపత్రాలను ముందుగానే తయారు చేసి పరీక్షా కేంద్రాలకు తరలించే సమయంలో కూడా లీకేజీ జరిగిన సందర్భాలున్నాయి. ప్రశ్నపత్రాలు తరలించే వాహనాలకు జీపీఎస్ ట్రాకర్లు అమర్చి, వాటి ప్రయాణాన్ని పర్యవేక్షించినా..లీకేజీ నిరంతరాయంగా జరగడం మరింత సవాలుగా మారింది.

అందుకే ప్రభుత్వం పరీక్షా కేంద్రాల్లోనే కేవలం కొద్ది గంటల ముందు మాత్రమే అక్కడే ముద్రించడం ఉత్తమం అంటారు. అయితే దీని సాధ్యా సాధ్యాలపై నిపుణుల్లోనే అనేక భిన్నాభిప్రాయా లున్నాయి. పరీక్షా కేంద్రాల్లో వేల సంఖ్యలో విద్యార్థులు హాజరవుతున్నప్పుడు... అప్పటికప్పుడు ప్రశ్నపత్రాల ముద్రించడం సాధ్యపడదనేది ప్రభుత్వం వాదన.

కోట్లాది మంది విద్యార్థులకు వైద్యవిద్య అందని ద్రాక్షగా మారి..సంపన్నులకే అందుతున్నది. ఇలాంటి సమయంలో ఒక్కో విద్యార్థి రెండేళ్లు, మూడేళ్లు వరుసగా నీట్ రాస్తూ.. ఆశగా ఎదురు చూస్తున్న సమయంలో లీకేజీ వ్యవహారం ముందుకు రావడంతో తీవ్ర నిరాశకు, నిస్పృహకు గురవు తున్నారు.

అసలు ముద్రణ సమయంలో తీసుకోవా ల్సిన జాగ్రత్తల విషయంలోనూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ అప్రమత్తంగా లేదనే వాదనలూ ఉన్నాయి.

గతంలో నాషిక్, జైపూర్ లో కమర్షియల్ ప్రెస్ లను ఎన్.టీ.ఏ ఎంపిక చేయడంపై సైతం విమర్శలు తలెత్తాయి. ప్రింట్ ఎక్కడ అవుతున్నాయో బహిర్గతం కావడం కూడా లీకేజీకి ఒకానొక కారణంగా పేర్కొం టారు. కమర్షియల్ ప్రింటింగ్ ప్రెస్ సిబ్బంది ఫోన్ల, కదలికలపై నిఘా లేకపోవడం మరోలోప మంటారు. ప్రింటింగ్ ప్రక్రియను అవుట్ సోర్స్ చేయడమే సమస్యకు కారణమనే అభిప్రాయం కూడా ఉంది.

ముద్రణ సమయంలో ఎన్.టి.ఏ ప్రెస్ పరిసరాల్లో భద్రతను, గార్డులను నియమించినా.. లీకేజీ జరిగిన ఉదంతాలున్నాయి. అంతే కాదు ముద్రణలో పొరపాట్లు దొర్లిన ప్రశ్నపత్రాలను వెంటనే వాటిని కాల్చివేయాలి. దేశ వ్యాప్తంగా లక్షల కొద్ది ప్రశ్నపత్రాలను పంపాలి, కాబట్టి భారీ స్థాయిలో ప్రింటింగ్ జరుగుతుంది. ఏ ఒక్క ప్రశ్నాపత్రం పొరపాటున ప్రెస్‌లో ఉండిపోయినా.. భారీ నష్టానికి కారణమవుతోంది. జేఈఈ పరీక్ష పూర్తిగా కంప్యూటర్ ఆధారంగా సీబీటీ పద్ధతిలో జరగడంతో లీకేజీకి అస్కారం లేకుండా ఎన్ క్రిప్షన్ ఉంటుంది (ఎవరూ చూడకుండా ఉండే సాంకేతిక పద్ధతి).

అదే నీట్‌లో ఇంకా పెన్–పేపర్ అనే పాత పద్ధతి అమలు కావడం కూడా సమస్యకు కారణమంటారు నిపుణులు. దేశ వ్యాప్తంగా ఒకే ప్రశ్నపత్రం ఉండటంతో ఒక్కచోట లీకేజీ జరిగినా... ఫోన్లు ఇతర సాంకేతిక కారణంగా క్షణాల వ్యవధిలో దేశమంతా ప్రశ్నపత్రం వెళ్లిపోతుంది. దీంతో ఈ ప్రభావం అంతటా ఉంటుంది. ఇటీవల జరిగిన నీట్ లీకేజీ మహారాష్ట్రలోని పుణెలో జరిగింది. కానీ గంట వ్యవధిలో గుజరాత్, బీహార్ దాకా వెళ్లిపోయింది. జేఈఈ తరహాలో సీబీటీ తరహాలో కొన్ని రోజుల పాటు, అనేక దఫాలు జరపాలనే అభిప్రాయం కూడా ఉంది. అంతే కాదు జేఈఈ పరీక్ష అనేక దఫాల్లో జరిగినప్పుడు ప్రశ్నలు కూడా మారతాయి. దీంతో లీకేజీకి అవకాశం లేకుండా పతుంది.

గతంలో చిన్న చిన్న అక్షర దోషాలు వచ్చిన ప్రశ్నపత్రాలను ప్రెస్ నుంచి బయటకు తరలించి.. లీకేజీకి పాల్పడిన ఘటనలను దర్యాప్తు సంస్థలు గతంలో గుర్తించాయి. న్యూఢిల్లీలో ఎన్.టి.ఏ ఆధ్వర్యంలోని టెర్మినళ్లలో ఎంత భద్రత మధ్య జాగ్రత్త చేసినా..ప్రింటింగ్ సమయంలో, ప్రశ్నావళి రూపొం దించే సమయంలో లీకేజీ జరిగితే ఏం చేయాలనేది ప్రభుత్వం ముందున్న అతి పెద్ద సవాలు.

ఎంత పకడ్బందీ వ్యవస్థలు ఏర్పాటు చేసినా.. నీట్ ప్రశ్నాపత్రం లీక్ కావడానికి ప్రధాన కారణం దేశంలో వైద్యవిద్య బిలియన్ డాలర్ల వ్యాపారంగా మారడమే. ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లోని సుమారు 30వేలకు పైగా సీట్లను వేలకోట్లుగా మార్చు కుంటున్నాయి యాజమాన్యాలు. భారత వైద్యం రంగం వ్యాపారీకరణ చెందడంతో 1.8 బిలియన్ డాలర్ల నుంచి దశాబ్దం తిరిగే సరికి అదికాస్తా 5.2 బిలియన్ డాలర్లకు ఎగబాకింది. దేశంలోని 800 మెడికల్ కాలేజీల్లో సుమారు లక్షాపాతిక వేల ఎంబీబీఎస్ సీట్లున్నాయి. వీటిలో అత్యధిక ప్రవేట్ రంగంలోనే ఉన్నాయి. ఇందులో 450 మెడికల్ కాలేజీల్లో ఎంబీబీఎస్ చదవడం అత్యంత ఖరీదైన వ్యవహారం. దీంతో ఏటా నీట్ పరీక్ష కోసం మెడికల్ మాఫియా ఎదురు చూస్తూ ఉంటుంది. మెడికల్ మాఫియాకు ప్రశ్నావళి రూపొందించే నిపుణుల డబ్బు కక్కుర్తి, విద్యార్థుల తల్లిదండ్రుల అత్యాశలు జతకావడంతో లీకేజీ అతి సులభంగా మారుతోంది.

కోట్లాది మంది విద్యార్థులకు వైద్యవిద్య అందని ద్రాక్షగా మారి..సంపన్నులకే అందుతున్నది. ఇలాంటి సమయంలో ఒక్కో విద్యార్థి రెండేళ్లు, మూడేళ్లు వరుసగా నీట్ రాస్తూ.. ఆశగా ఎదురు చూస్తున్న సమయంలో లీకేజీ వ్యవహారం ముందుకు రావడంతో తీవ్ర నిరాశకు, నిస్పృహకు గురవు తున్నారు. కేంద్రం ఇకపై నీట్ వ్యవహారంలో చిన్న తప్పిదానికి కూడా ఆస్కారం లేకుండా పకడ్బందీగా నీట్ పరీక్షను నిర్వహించడం వల్ల ప్రభుత్వంపై ప్రజలకు మరింత నమ్మకం ఏర్పడుతుంది.

– జాగృతి డెస్క్

కథ

అదృష్ట దీపక్

హైదరాబాద్‌కు చెందిన ఆకాశ్ ఐఐటి బాంబేలో ఇంజనీరింగ్ పూర్తి అమెరికాలో ఉద్యోగం సంపాదించి అక్కడే స్థిరపడ్డాడు. అతని తమ్ముడు అనురాగ్ కూడా ఇంజనీరింగ్ పూర్తి చేసి అన్న బాటలో అమెరికా వచ్చి పి.జి. తర్వాత అక్కడే ఉద్యోగంలో చేరాడు. అమెరికాలో జాబ్ చేస్తున్న అనకాపల్లికి చెందిన ప్రియను ప్రేమించాడు. ఇద్దరు మ్యారేజ్ చేసుకోవాలనుకున్నారు. అనురాగ్‌కు ట్రెడిషనల్ మ్యారేజ్ అంటే ఇష్టం. అతని అమెరికన్ ఫ్రెండ్స్ అంతా ఇండియాలో ట్రెడిషనల్ మ్యారేజ్ చూడాలని కోరడంతో పెళ్లి వెన్యూ అనకాపల్లికి మారింది. ఆకాశ్ తమ్ముడి పెళ్లి పేరుతో చాలా కాలం తర్వాత ఇండియా వచ్చాడు. ప్రియ తండ్రి రాజారావు డబ్బు, పలుకుబడి ఉన్న వ్యక్తి కావడం వల్ల అనకాపల్లిలోని విశాలమైన తన మామిడి తోటలో మంగళవాయిద్యాలు, మామిడి తోరణాల మధ్య కొబ్బరాకుల పందిరిలో సంప్రదాయ బద్దంగా అంగరంగ వైభవంగా పెళ్లి జరిగింది. 120 వెజ్-నాన్‌వెజ్ ఫుడ్ ఐటమ్స్‌తో జరిగిన విందు 'నెవర్ బిఫోర్ ఎవర్ ఆఫ్టర్' అని అతిథులంతా చెప్పుకున్నారు. అందరు క్యాటరింగ్ ఎవరికిచ్చారు అని ఎంక్వైరీ చేశారు. 'యూ ట్యూబ్' విలేజ్' ఒక్క క్యాటరింగే కాదు పెళ్లి మొత్తం కాంట్రాక్ట్ యూట్యూబ్ విలేజ్' వారే చేశారు అని చెప్పారు. అంతే ఒక్కసారిగా 'యూట్యూబ్ విలేజ్' పేరు మారుమోగిపోయింది.

ఆకాశ్ చాలా సంవత్సరాల తర్వాత ఆ పెళ్లి మూలంగా చాలామంది బంధుమిత్రులను కలుసు కున్నాడు. పెళ్లి పందిరిలో ఇంకా కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఇంతలో అక్కడ కలకలం రేగింది. ఏమిటా అని చూస్తే ఎవరో ప్రముఖ యూట్యూబర్ వచ్చారట! జనం పొలోమని అతని చుట్టు చేరి అతనికి షేక్‌ండ్స్ ఇస్తూ, అతనితో ఫొటోలు దిగుతూ సందడి చేశారు. ఇంతలో అమ్మాయితండ్రి రాజారాం, 'ఇతను ప్రముఖ యూట్యూబర్ రాజా' అని ఆకాశ్‌కు పరిచయం చేశాడు. ఆకాశ్‌కు అతడిని ఎక్కడో చూసినట్టు అనిపించింది. కానీ గుర్తుకు రావడం లేదు. ఎవరై ఉంటారా అని ఆలోచిస్తున్నాడు. ఇంతలో 'ఆ యూట్యూబర్ రాజా' అన్నాడు.

'మీరు ఆకాశ్ కదా? హైదారాబాద్ ఐడియల్ కాలేజ్‌లో ఇంటర్ చదివారు. ఇంటర్ కాలేజ్ టాపర్ మీరు. నేను మీ క్లాస్‌మేట్‌ను. మాథ్స్ లెక్చరర్ జీవరత్నం ఎప్పుడు మొద్దబ్బాయి అని తిట్టే సతీష్ రాజాను' అన్నాడు. అప్పుడు గుర్తొచ్చింది ...సతీష్ చదువులో ఎప్పుడు మొద్దబ్బాయి. కానీ సెన్సాఫ్ హ్యూమర్‌తో అందరిని నవ్వించేవాడు. చలాకీగా ఉండేవాడు.

' సతీష్ నువ్వా! రాజా అంటే ఎవరో అనుకున్నాను. వాటే సర్‌ప్రైజ్' అన్నాడు ఆకాశ్.

'ఎనీవే ఆకాశ్ నువ్వు అనుకున్నట్లుగానే అమెరికాలో సెటిల్ అయ్యావన్న మాట' అన్నాడు సతీష్

'దానికి నాదేముంది. సతీష్! క్వైట్ నాచురల్, ఐఐటిలో సీట్‌వచ్చింది. తర్వాత అమెరికా ఎగిరిపోయాను. కానీ నువ్వు ఎలా యూట్యూబర్‌గా మారావు అన్నదే ఎగ్జైటింగ్ పాయింట్' అన్నాడు ఆకాశ్.

'అన్నట్టు ఆకాశ్ ఎన్ని రోజులుంటావు ఇక్కడ' సతీష్ అడిగాడు.

'ఫైవ్ డేస్ అన్ని కార్యక్రమాలు ఇక్కడే జరుపుతున్నాం అందువల్ల' అన్నాడు ఆకాశ్.

'మా ఊరు ఇక్కడికి 10 కి.మీ దూరంలో ఉంది. పెళ్లి కార్యక్రమాల తర్వాత ఒకరోజు నువ్వు మీ ఫ్యామిలీతో మా ఇంటికి తప్పకుండా రావాలి'. ఆహ్వానించాడు రాజా.

'తప్పకుండా వస్తాను' అన్నాడు ఆకాశ్.

చెప్పినట్టుగానే నాలుగవ రోజు ఆకాశ్ సతీష్ వాళ్ల కుగ్రామం బయలుదేరాడు. చాలా రోజుల తర్వాత స్వచ్ఛమైన గ్రామీణ వాతావరణం చూడొచ్చు అనుకున్నాడు. కానీ ఆ ఊళ్లో అడుగుపెట్టగానే విశాలమైన భవనాలు, సిటీలోని సకల సదుపాయాలు దర్శనమిచ్చాయి. కాకపోతే పచ్చటి ప్రకృతి మధ్యలో ఈ బంగళాలు ఉన్నాయి. ఊరంతా పరిశుభ్రంగా ఉంది. ఎక్కడా చెత్త చెదారం లేదు. నున్నటి సిమెంట్ రోడ్లు. విశాలమైన ఆట స్థలంతో అధునాతన సౌకర్యాలతో ఉన్న స్కూల్ భవనం చూడగానే ఆ ఊరు బాగా నచ్చింది. ఊరంతా ఒక రౌండ్ వేసిన తర్వాత సతీష్ ఇంటికెళ్లాడు.

పొలాల మధ్యలోఉన్న బంగళా అది. భార్యా పిల్ల లతో పరిచయాలు, టీలు,టిఫన్లు పూర్తయిన తర్వాత తోటలోకి తీసుకెళ్లాడు సతీష్. అక్కడ మొదలైంది ఆకాశ్ ప్రశ్నల పరంపర. 'ఇంటర్ తర్వాత ఎక్కడ చదివావు? యూట్యూబర్‌గా ఎలా మారావు?' అడిగాడు.

'ఆకాశ్ నాకు చదువు మీద ఇంట్రస్ట్ లేక ఇంటర్ ఫెయిల్ అయ్యాను. ఊరికొచ్చాను. నాన్నకు వ్యవసాయం తప్ప వేరే లోకం లేదు. మెల్లగా నన్ను వ్యవసాయంలోకి దింపాడు. సేంద్రియ పద్ధతులతో నేను కొత్తరకం పంటల సాగు ప్రారంభించాను. ఈ ప్రాంతంలో డ్రాగన్ ఫ్రూట్స్ మొదట సాగు చేసింది నేనే. ఇప్పుడు అందరు పండిస్తున్నారు' వివరించాడు సతీష్.

'సేంద్రియ పంటల గురించి అప్పుడప్పుడు యూ ట్యూబ్‌లో వీడియోలు అప్‌లోడ్ చేసేవాడిని. దానికి అంత రెస్పాన్స్ ఉండేది కాదు. ఒక రోజు మా అమ్మ

నిదానకవి నీరజ

నాలుగేళ్ల నా కొడుకును ఎత్తుకుని ఫోన్‌లో నా వీడియో చూస్తోంది. సడన్‌గా నా కొడుకు తను, నాన్నమ్మ యూట్యూబ్‌లో కనిపించాలని మారాం చేశాడు. సరేనని చేపల పులుసు కోసం తెచ్చిన చేపలతో 'చేప పిట్టు' అనే ఒక పాత సంప్రదాయ వంటకాన్ని మా అమ్మతో వండించి అది వీడియో తీసి యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేశాను. అనూహ్యంగా అది వైరల్ అయ్యి చాలా వ్యూస్ వచ్చాయి. ఫలాన

పాత వంటకాలను చూపించమని కామెంట్స్ పెట్టారు. వెంటనే అమ్మతో నాలుగైదు రకాల వంటలతో వీడియోలు తీసి అప్‌లోడ్ చేశాను. సబ్ స్క్రైబర్స్ పెరిగారు. ఇలా కాదని మా పొలం మధ్యలో కుటీరం లాంటి వంటగది కట్టించి, 'నాన్నమ్మ చేతి వంటలు' ఛానల్ పెట్టి మట్టి పాత్రల్లో అమ్మ చేసే ప్రతి వంటను వీడియో తీసి అప్‌లోడ్ చేశాను.

యాభై వీడియోలకు లక్ష మంది సబ్‌స్క్రైబర్స్ అయ్యారు. అమ్మ చేసే నాన్ వెజ్ పచ్చళ్ల వీడియోలకు తెగ ఆదరణ లభించింది. తమకా పచ్చళ్లు కావాలంటూ ఆర్డర్స్ రావడంతో ఆన్లైన్ పచ్చళ్ల వ్యాపారం మొదలు పెట్టాం. చాలా తక్కువ కాలంలోనే సక్సెస్ అయ్యాం. మేము చేసిందొక్కటే ఒక కిలో మటన్ పచ్చడి కావాలని ఆర్డర్ పెట్టారనుకుందాం. మటన్ షాపుకెళ్లా మటన్ తెచ్చింది మొదలు దాన్ని శుభ్రంగా కడిగి ఉప్పుకారాలు, మసాలాలు వేసి మ్యారినేట్ చేయడం దగ్గర నుండి దాన్ని ఆయిల్లో ఫ్రైచేసి దినుసులన్ని వేసి పచ్చడి తయారైన తర్వాత నిమ్మకాయ పిండటం వరకు తర్వాత ఆ పచ్చడిని జాడీలో ప్యాక్ చేసే వరకు అంతా వివరంగా వీడియో తీసి అప్‌లోడ్ చేసేవాళ్లం. పచ్చళ్లను శుభ్రంగా తయారు చేయడమే కాకుండా అవి రుచిగా ఉండటం వల్ల బాగా డిమాండ్ పెరిగింది. మొదట్లో మా అమ్మ,నా భార్య కలిసి పచ్చళ్లు తయారు చేసేవారు. కానీ ఇప్పుడు వెజ్, నాన్వెజ్ కలిపి రోజుకు వంద కిలోల ఆర్డర్స్ వస్తాయి. పండుగలు పెళ్లిళ్ల సీజన్లో ఈ సంఖ్య రెట్టింపు అవుతుంది. అందువల్ల ఇప్పుడు మా దగ్గర దాదాపు యాభై మంది పనివాళ్లున్నారు.. అనకాపల్లిలో పెద్ద పచ్చళ్ల షాప్ తెరిచాను. అదెప్పుడు కిటకిటలాడుతుంది' చెప్పాడు.

పక్కనే ఉన్న 250 గ్రాముల వెజ్, నాన్వెజ్ పచ్చళ్ల 12బాటిల్స్ఉన్న కేస్ అందించాడు గిఫ్ట్‌గా. దాని మీద కాంబో ఆఫర్ గిఫ్ట్‌ప్యాక్ అని రాసుంది.

'ఒకేసారి ఇన్ని పచ్చళ్ల కేస్ ఎవరు కొంటారు?' అన్నాడు ఆకాశ్.

'చూపిస్తాను పద' అని ఒక ఇంటికి తీసుకెళ్లాడు.

సతీష్‌ను చూడటంతోనే సాదరంగా ఆహ్వానించి సోఫాలో కూర్చోబెట్టారు ఇద్దరిని. అక్కడ ఒక పెళ్లి చూపులు జరుగుతున్నాయి.

'అమ్మాయి ఏకైక కూతురు చక్కని చుక్క హైదరాబాద్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్. నెలకు రెండు లక్షల జీతం. అబ్బాయి అందగాడు హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ నెలకు మూడు లక్షల జీతం. ఇద్దరు ఏకైక సంతానమే కాబట్టి పెట్టిపోతల గురించి అడగవలసిన అవసరం లేదు. ఉభయ పక్షాల వారు ఇంకా ఏమైనా అడగవలసిన ప్రశ్నలుంటే అడగవచ్చు' మధ్యవర్తి అన్నాడు.

ఇంతలో అబ్బాయి బామ్మ 'అమ్మాయికి ఏమేం వంటలు వండటం వచ్చు' అడిగింది.

అమ్మాయి తండ్రి 'అత్తయ్య గారూ! మీ తరంలో స్త్రీలు ఇంటిపట్టునే ఉండి వంటలు, వార్పులు, పండుగలు, పిండి వంటలు అన్నీ చేసుకునేవారు. ఇవ్వటి పిల్లలకు చదువులు ఉద్యోగాలతోనే సరిపోతుంది. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు వంటలు చేయడానికి అసలు తీరిక లేదండి' అన్నాడు.

మధ్యవర్తి కలుగజేసుకుని 'బామ్మగారూ! మీ కాలంలో పెళ్లి కూతురుకి వంటవచ్చా అని అడిగేవారు. కానీ ఈ కాలంలో ఆడపిల్లలు 'వంట' అనే మాట వింటేనే ఇబ్బందిగా ఫీలవుతున్నారు. అదీగాక వాళ్లకసలు టైమ్ ఉండదు' అన్నాడు.

సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల్లో 'వంట' కారణంగానే చాలా మంది విడాకులు తీసుకుంటున్నారు అన్నాడు. మరి పెళ్లి తర్వాత వండుకోకపోతే ఏం తింటారు' అంది బామ్మ.

'కుక్కర్‌లో రైస్ పెట్టుకుని కర్రీస్ బయట నుండి తెచ్చుకుంటారు' అన్నాడు. ఇంతలో అమ్మాయి తరపువారు 'మా ఊరు పెళ్లి కూతురంటే ఆషామాషీ కాదు. సారెగా ఎన్ని ఫుడ్ ఐటమ్స్ తెస్తుందో చెప్పలేము. రోజురోజు పుట్టింటి వారు తాజాగా రకరకాల ఫుడ్ ఐటమ్స్ పంపిస్తూ ఉంటారు' అన్నారు.

ఇంతలో మధ్యవర్తి 'అమ్మా! అమ్మాయికి సారెగా ఏమేం ఫుడ్‌ఐటమ్స్ పంపుతారో లిస్ట్ చెప్పండి' అన్నాడు.

'రాజు గారి వుణ్యమా అని మా ఊళ్లో ఫుడ్‌ఐటమ్స్‌కు కొదవలేదు. రాజుగారి 'నాన్నమ్మ చేతి వంట' వారి వెజ్, నాన్ వెజ్ పచ్చళ్లు పన్నెండు సెట్ ప్రతి పెళ్లిసారెలో ఉండి తీరుతుంది. అదేవిధంగా పాలస సీజన్లో పాలస చేపపులుసు స్పెషల్ ఆర్డర్‌గా చేసి ఇస్తారు. రేగు వడియాలు.సగ్గు అప్పడాలు యూట్యూబ్ ఛానెల్ వారి పది రకాల అప్పడాలు వడియాలు,'పొడులు– కారాలు, పది రకాల పొడులు, ఇడ్లీకారం, పుదీనకారం, కందిపొడి, అవిసెపొడి

లాంటివి వాటితో 'సారే గంప'లో ఇరవై రకాల పిండి వంటలు, పూత రేకులు, సున్నుండలు, కాజాలు, జాంగ్రీ, బాదుషా మొదలైనవి. పాతరకం స్వీట్స్, హాట్స్ కావాలంటే పాకుండలు, గోర్మిటీలు మొదలైనవి కావాలంటే 'కలగూర గంప'లో పది వెరైటీలు ఇస్తాము. ఇవన్నీ కాకుండా ఎండు చేపలు తిన్నాలను కుంటే 'మట్టగిడస' యూట్యూబ్ ఛానెల్ వారి 'ఎండు చాపల వెరైటీ' వంటలు. ఇవన్నీ కాకుండా యూట్యూబ్ ఛానెల్ వారి ఉలవచారుల వెరైటీలు, చివరగా 'దధి' యూట్యూబ్ ఛానెల్ వారి పెరుగు వెరైటీలు పంపుతాం. మాఊరి వంటలకు రోజు హైదరాబాద్ నుండి ఆర్డర్స్ వస్తూనే ఉంటాయి. మేము పంపుతూనే ఉంటాం. పనిలోపనిగా హైదరాబాద్‌లో ఉండే మా పిల్లలకు కూడా ఏది కావాలంటే అది పంపుతాం. అందులో భాగంగా పెళ్లి తర్వాత అబ్బాయి అమ్మాయిలు రైస్ పెట్టుకుని మేము పంపిన వెరైటీలు వడ్డించుకుంటే చాలు. వండుకుంటే ఒకటే



'యూ ట్యూబ్ అనేది రెండు వైపుల పదునున్న కత్తిలాంటిది. కత్తి పండ్లు కోసుకోవడానికి ఉపయోగ పడుతుంది, గొంతు కోసుకోవడానికి పనికొస్తుంది. ఏది చేయాలో మనమే నిర్ణయించుకోవాలి. అవసరంలో ఉన్నవారికి ఆధారమై అన్నం పెడు తుంది. విలాసాలతో వ్యసనపరులైన వారిని అధోగతి పాలుచేస్తుంది. యూట్యూబ్‌ను ఎలా ఉపయోగించు కోవాలో ఆ ఛాయిస్ మన చేతిలోనే ఉందిరా' అన్న సతీష్ మాటలు అక్షర సత్యాలుగా తోచాయి.

కూర మాఊరి అమ్మాయిని చేసుకున్న వారికి నిత్యం విందు భోజనమే. అందుకే మాఊరి అమ్మాయిలను పెళ్లి చేసుకోవడానికి అందరు ఆరాటపడేది' అన్నారు.

'ఎంత డబ్బున్నా మంచి ఫుడ్ తినగలగడానికి అదృష్టం ఉండాలమ్మా' అన్నాడు మధ్యవర్తి.

అంతా విని అబ్బాయి తండ్రి 'మాకు ఈ సంబంధం అన్ని విధాల నచ్చింది. వీలైనంత దగ్గర్లో ముహూర్తం చూడండి' అన్నాడు.

పంతులు గారొచ్చి, 'నెల రోజుల్లో దివ్యమైన ముహూర్తం నిర్ణయించారు మధ్యవర్తి 'అయ్యా! పెళ్లి ఊళ్లోనే మామిడి తోటలో మిగతావన్నీ ఇప్పుడే పురమాయిస్తే బాగుంటుంది కదా!' అన్నాడు.

దానికి అమ్మాయి తండ్రి, 'పూల పందిళ్లు, మామిడి తోరణాలు' యూట్యూబ్ ఛానెల్ వారికి చెపితే పెళ్లి మండపం బాధ్యత వారు చూసు కుంటారు. 'రుచి 'అభిరుచి' యూట్యూబ్ ఛానల్ వారికి వంటల బాధ్యత అప్పగిస్తే సరిపోతుంది. 'ఆహ్వానం-ఆతిథ్యం' యూట్యూబ్ ఛానెల్ వారికి చెబితే అతిథి మర్యాదలు బాధ్యత చూసుకుంటారు. 'కారు షికారు' యూట్యూబ్ ఛానెల్ వారికి చెప్పితే వెహికిల్స్ బాధ్యత వాళ్లు చూసుకుంటాడు అన్నాడు.

ఇవన్నీ విని వినీ 'ఈ యూట్యూబ్ ఛానెల్స్‌కి, శుభకార్యానికి ఏమిటి సంబంధం 'అడిగాడు ఆకాశ్.

మధ్యవర్తి అందుకుని 'అయ్యా! మీరు అమెరికా నుంచి వచ్చారు. మీకు తెలియదు కాబట్టి చెబుతున్నాను. ఒకప్పుడు మాది అత్యంత వెనుకబడిన కుగ్రామం. మీ మిత్రుడు సతీష్‌గారు 'నాన్నమ్మ చేతి వంట' యూట్యూబ్ ఛానెల్ ద్వారా ఎందరికో ఉపాధి కల్పించారు. మా గ్రామాన్ని వెలుగులోకి తెచ్చారు. ఇంటికొక యూట్యూబ్ ఛానల్ పెట్టించి ఎవరు ఏ ఐటమ్ చేయడంలో దిట్టనో వారితో వాటిని తయారు చేయించి ఆ వీడియోలు అప్‌లోడ్ ఆన్లైన్ వ్యాపారం చేసేటట్టుగా అందరిని ప్రోత్సహించారు. ఒకరు చేసిన ఐటమ్ మరొకరు తయారు చేయరు. అందువల్ల ఎవరు ఎవరికి పోటీ కారు. అన్ని ఫుడ్ ఐటమ్స్ కావడం వల్ల అవి హాట్ కేక్స్‌లా అమ్ముడు పోతున్నాయి. విదేశాలకు కూడా మా ప్రొడక్ట్స్ వెళు తున్నాయంటే అది కేవలం సతీష్ గారి చలవే, యూట్యూబ్ పుణ్యమే. మా ఆన్లైన్ వ్యాపారం వల్ల మాకొచ్చే డబ్బే కాకుండా, మా వీడియోలు అప్‌లోడ్ చేయడం వల్ల వ్యూయర్స్, సబ్ స్క్రైబర్స్ పెరగడం వల్ల యూట్యూబ్ నుంచి కూడా మాకు డబ్బొస్తుంది. దానికి మేము ఎంతో సంతోషిస్తున్నాం. ఊరంతా సంపాదిస్తున్నందుకు మా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్నాం. మా డబ్బుతోనే నీట్‌గా రోడ్లు వేయించాం. దీనివల్ల దగ్గర దగ్గర ప్రాంతాల వాళ్లు స్వయంగా వచ్చి మా ఐటమ్స్ కొంటున్నారు. మాకొచ్చే డబ్బుతో మా పిల్లలను హైదరాబాదులో పెట్టి బాగా చదివిస్తున్నాం. వాళ్లు కూడా బాగా చదువుకొని మంచి ఉద్యోగాలతో విదేశాల్లో స్థిరపడుతున్నారు. మా జీవితాల్లో వెలుగులు నింపిన సతీష్ గారికి యూట్యూబ్ వారికి మేమెంతో రుణపడి ఉన్నాం. మా గ్రామానికి చైతన్యం తెచ్చిన సతీష్ గారికి ఎక్కువ మంది సబ్‌స్క్రైబర్ ఉన్నందున యూట్యూబ్ వారు వారిని ప్రత్యేకంగా సన్మానించారు. ముఖ్యమంత్రిగారు మా ప్రాంతానికి వచ్చి మా అభివృద్ధిని కళ్లారా చూసి, ఆయనే మా గ్రామానికి 'యూట్యూబ్ విలేజ్' అని పేరు పెట్టారు. సతీష్ గారికి ఉన్న పాపులారిటీని దృష్టిలో పెట్టుకుని, నెక్స్ట్ ఎలక్షన్లో సతీష్ గారికి ఎం.ఎల్.ఎ.గా సీట్ ఇస్తామన్నారు. అది మా ప్రాంతానికి దక్కిన గౌరవంగా భావిస్తున్నాం' చెప్పాడు.

చుట్టు పక్కల ప్రాంతాల్లోనే కాదు దేశవిదేశాల్లో కూడా ఎక్కడ పెళ్లి జరిగినా, ఫెస్టివల్ జరిగినా మా యూట్యూబ్ విలేజ్ వంటలు ఉండి తీరవలసిందే. అంత డిమాండ్ ఉంది మాకు. మా ఊరి అమ్మాయిని పెళ్లి చేసుకోవడానికి జనాలు పోటీ పడుతున్నారు. మా వంటల రుచులు అలాంటివి మరి. అమ్మాయిని చేసుకున్న దగ్గరి నుంచి మా ఐటమ్స్ ఫ్రీగా వస్తాయి కాబట్టి అందరు ఆసక్తి కనబరుస్తున్నారు. పండగ వచ్చిందంటే ఒకవైపు ఆర్డర్స్, మరోవైపు అల్లుళ్లతో కిటకిటలాడుతుంది అది విలేజ్‌కి ఉన్న క్రేజ్. పాతకాలం వంటలుచేసే మా తల్లులకు ఎంతో విలువ, గౌరవం ఇస్తాం. ఇది సమిష్టి పని కావడం వల్ల కుటుంబంలో గొడవలు తగ్గి ఆత్మీయతలు పెరిగాయి. ఆర్థిక స్వాలంబనతో సాగుతున్న మా విలేజ్ గురించి ఈ మధ్యే బీబీసీ ఛానెల్ వారు ప్రత్యేక కథనం ప్రసారం చేశారు. ఈ ఖ్యాతికి కారణం మీ మిత్రుడు సతీషే అన్నారు.

ఆకాశ్ అంతా విని 'సతీష్ నువ్వు నిజంగా చాలా గ్రేట్ రా! ఐఐటీలు చదువుకుని అమెరికాకు వెళితే ఒక కుటుంబం బాగుపడుతుంది. అదే నువ్వు బాగుపడటమే కాక ఊరందరిని బాగుపరచావు. అది ఎంతో గొప్ప విషయం' నిన్ను చూస్తుంటే ఎంతో తృప్తిగా గర్వంగా ఉందిరా' అన్నాడు.

దానికి 'సతీష్ ఈ గొప్పతనం అంతా నాది కాదు, యూ ట్యూబ్ వారిది. కష్టాన్నే నమ్ముకున్న మాలాంటి వారి దగ్గరికి కస్టమర్స్‌ని తీసుకొచ్చింది. కష్టాల్లో కాంతి పుంజమై దారి చూపింది' అన్నాడు.

'పనికి మాలిన వీడియోలు చూడడానికి తప్ప యూట్యూబ్ దేనికి పనికి రాదని సమాజంలో దాని గురించి అంటే అంత నెగెటివ్‌గానే మాట్లాడతారు. ఫస్ట్‌టైమ్ యూట్యూబ్ గురించి నీవల్ల పాజిటివ్‌గా విన్నాను. యూట్యూబ్ వల్ల జీవితాలు పాగుపడడం మీ విలేజ్‌లోనే చూసాను' అన్నాడు ఆకాశ్.

'యూ ట్యూబ్ అనేది రెండు వైపుల పదునున్న కత్తిలాంటిది. కత్తి పండ్లు కోసుకోవడానికి ఉపయోగ పడుతుంది, గొంతు కోసుకోవడానికి పనికొస్తుంది. ఏది చేయాలో మనమే నిర్ణయించుకోవాలి. అవసరంలో ఉన్నవారికి ఆధారమై అన్నం పెడు తుంది. విలాసాలతో వ్యసనపరులైన వారిని అధోగతి పాలుచేస్తుంది. యూట్యూబ్‌ను ఎలా ఉపయోగించు కోవాలో ఆ ఛాయిస్ మన చేతిలోనే ఉందిరా' అన్న సతీష్ మాటలు అక్షర సత్యాలుగా తోచాయి. ★

Gone Bhagyalaxmi
Gone Shyamsunder Rao
ESTD : 1976
SEVEN HILLS
HIGH SCHOOL
PRIMARY SCHOOL
PLAY & PRE PRIMARY SCHOOL
50 YEARS
Dedicated Journey
NEAR: FIRE STATION, MANCHERIAL - 504 208, CONTACT : 9849562322

అంతరాతీయ యోగా
దినోత్సవ శుభాకాంక్షలు
INTERNATIONAL YOGA DAY
June 21
డాక్టర్ కిలారు దిలీప్, న్యాయవాది
రాష్ట్ర మీడియా ఇన్ చార్జి,
బిజెపి, ఆంధ్రప్రదేశ్

INTERNATIONAL YOGA DAY
June 21
అంతర్జాతీయ యోగా
దినోత్సవ శుభాకాంక్షలు
వన్నాల శ్రీరాములు
మాజీ ఎమ్మెల్యే జాతీయ కౌన్సిల్ సభ్యులు BJP
డా॥ వన్నాల వెంకటరమణ
B.D.S., M.D.S., Ph.D.
రాష్ట్ర అధికార ప్రతినిధి, BJP తెలంగాణ(వరంగల్)

ప్రముఖ దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి సినిమాల్లో నటించిన కథానాయకులకు ఆ తర్వాత కొన్నేళ్లపాటు ఆశించిన స్థాయిలో విజయాలు దక్కవనే సెంటిమెంట్ ఒకటి తెలుగు సినిమా రంగంలో ఉంది. ఎలానో 'ఆర్.ఆర్.ఆర్.' తర్వాత 'దేవర' సినిమా హిట్‌తో ఆ సెంటిమెంట్‌ను తిరగరాశాడు జూనియర్ ఎన్టీఆర్. కానీ 'ఆర్ఆర్ఆర్' తర్వాత రామ్ చరణ్ నటించిన 'ఆచార్య, గేమ్ ఛేంజర్' సినిమాలు పరాజయం పాలై... ఆ సెంటిమెంట్‌ను నిజం చేశాయి. అయితే ఎట్టకేలకు ఇప్పుడు రామ్ చరణ్ 'పెద్ది' సినిమాతో నక్సెస్ ట్రాక్ ఎక్కేశాడు. భారీ అంచనాలతో రూపుదిద్దుకున్న 'పెద్ది' కమర్షియల్‌గా గ్రాండ్ విక్టరీని అందుకోక పోయినా... ఒక్కసారి చూడదగ్గ చిత్రంగా గుర్తింపు తెచ్చుకుంది. అందుకు దర్శకుడు బుచ్చిబాబు సానా రాసుకున్న కథ, రామ్‌చరణ్ అభినయం ప్రధాన కారణం.



ఊరి ఉనికి కోసం

'పెద్ది' కథ 2016 నాటిది. అప్పుడు జరిగిన ఒలెంపిక్స్‌లో భారత్ కేవలం రెండే పతకాలను సాధించింది. ఆ తర్వాత జరిగిన సమీక్షా సమావేశంలో ఆగ్రహించిన క్రీడా శాఖామంత్రి దేశ వ్యాప్తంగా ఉన్న స్పోర్ట్స్ అకాడమీలను రద్దు చేయడం మినహా మరో దారి లేదని భావిస్తాడు. గ్రామాలకు వెళ్లి సరైన క్రీడాకారులను గుర్తించాల్సిన అవసరం ఉందని సమావేశంలోని అధికారులు భావిస్తారు. విజయనగరం దగ్గరలో యువకులు వివిధ క్రీడల పట్ల ఆసక్తి చూపుతున్నారనే విషయం వారికి తెలుస్తుంది.వాళ్లలో క్రీడలపట్ల ఆసక్తి కలగడానికి కారణం ఏమిటనేది తెలుసుకోవడానికి క్రీడా మంత్రి కిరణ్ సింగ్ బైస్వాల్ (బొమన్ ఇరానీ) అనే అధికారిని విజయనగరం పంపుతాడు. అక్కడ ఒక్కొక్కరూ ఒక్కో ఆట తమ ఫేవరెట్ అంటారు. కానీ ఆటలు వేరైనా అందరి ఫేవరెట్ క్రీడాకారుడు మాత్రం 'పెద్దినే'. అతని కథ తెలుసుకోవడానికి పెద్ది ఉండే కొండదిగువ గ్రామానికి కేంద్ర అధికారి కాలినడకన బయలుదేరతాడు. దారిలో ఆ ఊరికి చెందిన ఓ వ్యక్తి పెద్ద కథను వివరిస్తారు.

పేరే లేని కొండ దిగువ గ్రామంలో వారు అష్టకష్టాలు పడుతుంటారు. వారికంటూ ఓ గుర్తింపు ఉండదు. జనాభా లెక్కల్లోనూ వారు ఉండరు. అయితే తాముండే కొండ మీదుగా వెళ్లే రైలు తమ ఊరిలో ఆగితే జీవన ప్రమాణాలు మెరగవుతాయని అప్పలసూరి (జగపతిబాబు) భావిస్తాడు. ఆ దారి గుండా వెళ్లే ప్రతి రైలును ఎర్రజెండా ఊపి ఆపే ప్రయత్నం చేస్తాడు. రైల్వే అధికారులు కానీ అధికారంలో ఉన్న నేతలు గానీ ఆ గ్రామంలో నివసించే 1800 మంది గురించి అన్వేషణ పట్టించుకోరు. ద్వితీయశ్రేణి పౌరులుగా పరిగణించే తమ గ్రామవాసులకు గుర్తింపు తీసుకు రావడం కోసం అప్పలసూరి ప్రాణాలనే పణంగా పెడతాడు. అతని మరణంతో ఆట కూలీగా జీవితాన్ని సాగిస్తున్న పెద్ది (రామ్ చరణ్)లో కదలిక తీసుకొస్తుంది.అప్పటి వరకూ డబ్బుల కోసం క్రికెట్ ఆడి, అయిన వాళ్ల చేతుల్లోనే మోసపోయిన పెద్ది అక్కడ నుండి ఆట మార్చుతాడు. క్రికెట్‌ను వదిలి గౌరు నాయుడు (శివరాజ్‌కుమార్) దగ్గర కుస్తీ నేర్చుకుంటాడు. అలా ప్రాంతీయ,జాతీయ స్థాయుల్లో గుర్తింపు తెచ్చుకుంటాడు. అక్కడ సెమీ ఫైనల్స్‌లోనూ విజయం సాధించిన పెద్ది ఫైనల్స్‌కు వెళ్లే ముందు జరిగిన కుట్ర కారణంగా ఆట నుండి వైదొలగుతాడు. అలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ఊరి ఉనికి కోసం పెద్ది ఏం చేశాడు? తన పల్లెవాసులకు భారతీయులుగా గుర్తింపు రావడం కోసం ఎలాంటి కృషి చేశాడు? అన్నది పతాక సన్నివేశం.

సినిమా ప్రథమార్ధం పక్కా కమర్షియల్ ఫార్మాట్‌లో సాగిపోయినా, ద్వితీయార్ధం నుంచి గాడిలో పడింది. క్రికెట్‌లో కేవలం పదకొండు మంది ప్రత్యర్థులు మాత్రమే ఉంటారు. కానీ కుట్రల కారణంగా పెద్ది 21 మంది ప్రత్యర్థులతో తలపడాల్సి వస్తుంది. దాంతో దాన్ని వదలి మల్లయుద్ధం నేర్చుకుంటాడు. అక్కడా అతన్ని వెన్నుపోటు పొడుస్తారు. ఎలాగైన తన లక్ష్యాన్ని చేరుకోవాలని భావించిన పెద్ది తీసుకునే సంచనల నిర్ణయమే సినిమాకు ఆయువు పట్టు. ద్వితీయార్ధంలో కథను ఉత్తేజ పూరితంగా నడపడంలో బుచ్చిబాబు సానా సక్సెస్ అయ్యాడు. దాంతో థియేటర్ నుంచి బయటకు వచ్చే ప్రేక్షకుల కళ్లలో సంతృప్తి కనిపిస్తుంది.'పెద్ది' చిత్ర బృందం మీద ఓ గౌరవం కలుగుతుంది. రొటీన్ రొట్టకొట్టుడు యాక్షన్ సినిమాలు చూసి విసిగి వేసారిపోయిన వారికి ఈ వేసవిలో చక్కని సందేశాన్ని అందించిన చిత్రంగా 'పెద్ది' నిలుస్తుంది.

నటీనటుల విషయానికి వస్తే పెద్ది పాత్ర కోసం రామ్ చరణ్ ప్రాణం పెట్టాడు. ఆ కష్టమే సినిమాను నిలబెట్టింది. ఆ తర్వాత చెప్పుకోవాల్సింది అప్పల సూరి పాత్ర పోషించిన జగపతిబాబు గురించి. వైవిధ్యమైన ఆహార్యం, నటనతో మెప్పించాడు. ఆ మధ్య అనారోగ్యం నుంచి బయటపడిన శివరాజ్ కుమార్ సైతం తన పాత్రను చక్కగా చేశాడు.ఈ సినిమాలో ఆటలో అరటిపండు మాదిరి అయిపోయింది హీరోయిన్ జాన్వీ కపూర్ పాత్రే! ద్వితీయార్ధంలో ఆ పాత్రకు గౌరవాన్ని ఆపాదించే ప్రయత్నం చేసినా ప్రథమార్ధంలో జరిగిన డామేజ్‌ను దర్శకుడు కవర్ చేయలేకపోయాడు. దివ్వేందు, బొమన్ ఇరానీ, విజీ చంద్రశేఖర్, ఉపేంద్ర లిమాయే, అజయ్ ఘోష్, శ్రీకాంత్ అయ్యంగార్, శ్రీనివాస్ వడ్లమాని, సత్య వంటి వారు ఇతర ప్రధాన పాత్రలు పోషించారు. ఎ.ఆర్. రెహమాన్ స్వరాలు సమకూర్చిన పాటలు, నేపథ్య సంగీతం సన్నివేశాలకు అనుగుణంగా ఉన్నాయి. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ రత్నవేలు ప్రతిభ, నవీన్ నూలి ఎడిటింగ్ పనితనం స్పష్టంగా తెరపై కనిపించాయి. తొలిసారి చిత్ర నిర్మాణంలోకి అడుగుపెట్టిన వెంకట్ సతీశ్ కిలారు ఎక్కడా రాజీ పడకుండా సినిమాను నిర్మించారు. కొన్ని చోట్ల సినిమా గ్రాఫ్ కాస్తంత దిగినా... మొత్తంగా చూసుకుంటే 'పెద్ది' మెప్పించాడనే చెప్పాలి. రామ్‌చరణ్ పడిన కష్టానికి తగిన ప్రతిఫలం జాతీయ స్థాయిలో కలెక్షన్ల రూపంలో లభించకపోవచ్చు కానీ నటుడిగా అతనికి గుర్తింపు, గౌరవాన్ని 'పెద్ది' ద్వారా దక్కడం ఖాయం.

– అరుణ, సీనియర్ ఫిల్మ్ జర్నలిస్ట్

సప్తఖండాల మారథాన్ వీరుడు!

ఆరు పదుల వయసులో... ఏడు ఖండాలలో జరిగిన మారథాన్‌ను పూర్తిచేయటం అంటే మాటలా మరి..! ఈ భూఖండంలో ఇలాంటి ఘనతను, గౌరవాన్ని, అసాధారణ రికార్డును సాధించిన 1400 మందిలో మన తెలుగువారూ ఉండటం తెలుగుజాతికి, తెలుగు రాష్ట్రాలకూ గర్వకారణం.

మానవేతిహాసంలో అత్యంత పురాతనమైనది మారథాన్. ప్రపంచ వ్యాప్తంగా ఏడాదిపొడు గునా 800కు పైగా జాతీయ, అంతర్జాతీయ మారథాన్ రేస్‌లు జరుగుతూ ఉంటాయి. పురుషుల నుంచి మహిళల వరకూ, పిల్లల నుంచి పెద్దల వరకూ ఈ పరుగులో పాల్గొనటం సాధారణ విషయమే. 42 కిలోమీటర్ల 195 మీటర్ల (26 మైళ్ల 385 అడుగుల) దూరం సాగే ఈ పరుగు బరిలో నిలవటం తేలికే. అయితే మొత్తం దూరాన్ని పూర్తి చేయగలిగే సత్తా మాత్రం చాలా తక్కువ మందికే ఉంటుంది.

ఎముకలు కొరికే చలి, ఈదురుగాలులు, నిప్పులు చెరిగే ఎండవేడి, ఉక్కిరి బిక్కిరి చేసే ఉక్కబోత వాతావరణం..ఇలా భిన్న వాతావరణాలలో, విభిన్న ఖండాలలో జరిగే మారథాన్ పోటీలలో మారథానే వృత్తిగా, జీవనాధారంగా పాల్గొనే ప్రొఫెషనల్ రన్నర్లు సాధించిన రికార్డులు, పతకాలు ఒక ఎత్తైతే.. పరుగును ప్రవృత్తిగా చేసుకొని అడపాదడపా పాల్గొంటూ ఉండే అమెచ్యూర్ రన్నర్లు సాధించిన విజయాలు, అరుదైన ఘనతలు మరో ఎత్తు. ఇలాంటి అసాధారణ, అరుదైన ఘనతను ఆరుపదుల వయసులో సాధించిన తెలుగుతేజం శ్రీనివాస్ వేములపల్లి. ఆ వయసులో అంతర్జాతీయ మారథాన్ రేస్‌ల్లో పాల్గొనటమే కాదు..మొత్తం దూరాన్ని విజయవంతంగా పూర్తి చేయడం ద్వారా తనకుతానే సాటిగా నిలిచాడు.

ఏథెన్స్ నుంచి కేప్ టౌన్ వరకూ....

ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణాజిల్లా ఉయ్యూరు గ్రామం నుంచి అంతర్జాతీయ అమెచ్యూర్ మారథాన్ రన్నర్ స్థాయికి ఎదగడంతో పాటు పలు అనితర సాధ్యమైన రికార్డులు నెలకొల్పిన శ్రీనివాస్ వృత్తిరీత్యా డాక్టరేట్ పొందిన టెక్నాల జిస్ట్. ప్రవృత్తి రీత్యా మాత్రం బాల్యం నుంచి క్రీడలంటే ఎనలేని మక్కువ. యుక్తవయసులో చదువు కోసం ఆటల్ని పక్కన పెట్టిన ఆయన అరవయ్యవ పుట్టినరోజు తర్వాత నుంచి మారథాన్ పరుగును తన జీవితంలో ఓ ప్రధాన భాగంగా చేసుకొన్నాడు.

'విభా' అనే ఓ అంతర్జాతీయ సేవాసంస్థలో చురుకైన పాత్ర పోషిస్తూ.. పలు రకాల క్రీడానిర్వహణ బాధ్యతలూ పంచుకొంటూ ఎన్నో ట్రోఫీలు గెలుచు కొన్న ఆయన తన శ్రీమతి నహకారంతో మారథాన్‌లో చురుకుగా పాల్గొనటం మొదలు పెట్టాడు.

సతీసమేతంగా ఐదు అంతర్జాతీయ మారథాన్‌లు...

గత ఏడాది జీవితభాగస్వామి రమతో కలసి ఐదు అంతర్జాతీయ మారథాన్‌ల్లో పాల్గొని సంచలనం సృష్టించాడు. 26 మైళ్ల పరుగులో పాల్గొనటం.. లక్ష్యాన్ని పూర్తి చేయటం అంటే మాటలా..? ఒక విధంగా చెప్పాలంటే ఇది గొప్ప సాహసమే. శ్రీనివాస్ మాత్రమే కాదు.. శ్రీమతి శ్రీనివాస్ సైతం ఐదు అంతర్జాతీయ మారథాన్ రేస్‌ల్లో తన భర్తతో కలసి పాల్గొనటం ఓ అరుదైన ఘనతగా మిగిలిపోతుంది. ప్రపంచ మారథాన్‌లో ఆరు ప్రధాన (టోక్యో, బోస్టన్, లండన్, బెర్లిన్, చికాగో, న్యూయార్క్)ల్లో పాల్గొనటమే కాదు..లక్ష్యాన్ని పూర్తి చేసి పతకాలు సాధించాడు.

అరవై సంవత్సరాల విభాగంలో ..ఒకే ఏడాదిలో ఆరు విశ్వవిఖ్యాత మారథాన్‌ల్లో పాల్గొనటం ద్వారా శ్రీనివాస్ సాధించాడు. అంటార్కికా ఖండంలో ...ఎముకలు కొరికే చలి, చలిగాలుల (-20 డిగ్రీల) వాతావరణంలో 42 కిలోమీటర్ల 195 మీటర్ల దూరాన్ని పూర్తి చేయటం శ్రీనివాస్ సాధించిన అతిపెద్ద విజయంగా మిగిలిపోతుంది.

ఏడు ఖండాలలో..భిన్నరకాల వాతావరణాలలో నిర్వహించే ఏడు ప్రధాన అంతర్జాతీయ మారథాన్ రేస్‌ల్లో పాల్గొనటం, మొత్తం దూరాన్ని విజయవంతంగా పూర్తి చేయటాన్ని మించిన ఘనత, గౌరవం అతికొద్దిమందికి మాత్రమే దక్కుతుంది. అలాంటి అరుదైన, అసాధారణ, అపురూపమైన ఘనతను శ్రీనివాస్ సాధించాడు. దక్షిణాఫ్రికా నగరం కేప్ టౌన్ వేదికగా జరిగిన 2026 అంతర్జాతీయ కేప్ టౌన్ మారథాన్ పరుగు బరిలో నిలిచిన శ్రీనివాస్..మొక్కవోని దీక్షతో గమ్యం చేరి తనకంటూ ఓ చరిత్ర సృష్టించుకోగలిగాడు.

గ్రీస్, రియో, సిడ్నీ, ముంబై, అట్లాంటా, అంటార్కిటికా, కేప్ టౌన్ (యూరోప్, దక్షిణ అమెరికా, ఆస్ట్రేలియా, ఆసియా, ఉత్తర అమెరికా, అంటార్కిటికా, ఆఫ్రికా) రేస్‌లు పూర్తి చేయటం ద్వారా గతంలో ఇదే ఘనత సాధించిన మరో 1400 మంది సరసన శ్రీనివాస్ నిలువగలిగాడు.అరుదైన ఈ రికార్డు సాధించిన అతికొద్దిమంది తెలుగు వెటరన్ మారథాన్ రన్నర్లలో శ్రీనివాస్ చోటు సంపాదించాడు. ఇప్పటికే 13 అంతర్జాతీయ మారథాన్ రేస్‌లు పూర్తి చేసిన శ్రీనివాస్ లక్ష్యసాధనకు వయసు ఏమాత్రం అవరోధం కాదని తన విజయాల ద్వారా చాటి చెప్పారు. అత్యధిక యువజన జనాభా కలిగిన భారత కుర్రకారుకు శ్రీనివాస్ స్ఫూర్తిప్రదాతగా మిగిలి పోతారు.

ఇవీ సప్త ఖండాల మారథాన్ విజయాలు...

1. 2023 నవంబర్‌లో ఏథెన్స్ మారథాన్ (యూరోప్)
2. 2024 జూన్ లో రియో మారథాన్ (దక్షిణ అమెరికా)
3. 2025 ఆగస్టులో సిడ్నీ మారథాన్(ఆస్ట్రేలియా)
4. 2026 జనవరిలో ముంబై మారథాన్ (ఆసియా)
5. 2026 మార్చిలో అట్లాంటా మారథాన్ (ఉత్తర అమెరికా)
6. 2026 మార్చిలో అంటార్కిటికా మారథాన్ (అంటార్కిటికా)
7. 2026 మేలో కేప్ టౌన్ మారథాన్ (ఆఫ్రికా)

కృష్ణారావు చాప్పిరపు
సీనియర్ జర్నలిస్ట్, 84668 64969

కుందేలు తెలివి

కథ

ఒక అడవిలో ఎన్నో జంతువులు నివసించేవి. ఆ అడవికి రాజు సింహం. అది చాలా క్రూరమైనది. తనకు ఇష్టం వచ్చినట్లు జంతువులను వేటాడి చంపేది. అది వేటకు బయలుదేరిందంటేనే జంతువులన్నీ ప్రాణభయంతో పరుగులు తీసేవి.

రోజూ జంతువులు చనిపోతుండటంతో, ఈ పరిస్థితిని నివారించడానికి అవన్నీ సమావేశమై 'రోజుకొక్క జంతువు సింహానికి ఆహారంగా వెళ్లాలి'అని ఒక నిర్ణయానికి వచ్చాయి. ఆ విషయాన్ని సింహానికి విన్నవించగా,అది సంతోషంగా ఒప్పుకుంది.

రోజులు గడుస్తున్నాయి. ఆ రోజు చిన్న కుందేలు వంతు వచ్చింది. 'ఎలాగైనా ఈ ప్రమాదం నుంచి తప్పించుకోవాలి' అని ఆలోచించగా, దానికి ఒక ఉపాయం తట్టింది. కావాలనే సింహం దగ్గరకు ఆలస్యంగా వెళ్లింది. ఆ ఆలస్యానికి కోపించిన సింహం, కుందేలును అందుకు కారణం అడిగింది. కుందేలు వినయంగా, 'మహారాజా! నేను సమయానికే బయలుదేరాను. కానీ దారిలో మరో సింహం కనిపించి, ఈ అడవికి తానే రాజునంటూ నన్ను ఆపింది. మిమ్మల్ని కూడా దూషించింది' అని చెప్పింది. దాంతో సింహానికి విపరీతమైన కోపం వచ్చింది. 'నన్ను దూషించిన ఆ సింహం ఎక్కడుంది? వెంటనే చూపించు!" అని గర్జించింది. కుందేలు సింహాన్ని ఒక పాత బావి దగ్గరకు తీసుకెళ్లి,'మహారాజా! ఆ సింహం ఈ బావిలో ఉంది' అని చెప్పింది.

సింహం బావిలోకి చూసింది. నీటిలో తన ప్రతిబింబమే మరో సింహంగా భావించింది. దానిని అంతం చేయాలన్న ఆవేశంతో బావిలోకి దూకింది. అంతే, సింహం నీటిలో మునిగి చనిపోయింది. తెలివైన కుందేలు తన ప్రాణాలు మాత్రమే కాదు, అడవిలోని అన్ని జంతువుల ప్రాణాలను కాపాడింది. ★

మంచిమాట

విజయాల మెట్లు ఎక్కాలంటే
ముందు అపజయం అనే
ఊబిని దాటాలి.

మెదడుకు మేత

అడవిలో పుట్టింది, అడవిలో పెరిగింది; చెంబులో నీళ్లని, చెడ తాగుతుంది.

చిక్కుప్రశ్న : ఉప్పు

అంతర్జాతీయ యోగా దినోత్సవ
శుభాకాంక్షలు...

ISHWAR KUMAR NAREDI
Proprietor B.E.(Mech)
Cell : 9849536579

SHIV ENTERPRISES

Manufacturers of:
Press Components, Deep Drawing Components,
Metal Framing (Spinning) In Ferrous & Ferrous Metals

Plot no.113, CIEEP Gandhinagar, Balanagar Township, Hyderabad- 500037

They only live, who live for others - Vivekananda

నిర్వహణ : నయనశ్రీ

శాస్త్రవేత్తలు

విలియం రాంట్‌జెన్

(1845-1923)

విలియం రాంట్‌జెన్ జర్మనీకి చెందిన ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త. ఆధునిక భౌతికశాస్త్ర అభివృద్ధికి కృషి చేసిన ముఖ్యమైన శాస్త్రవేత్తల్లో ఒకరు. వైద్యరంగంలో రేడియోగ్రఫీ, రేడియోథెరపీకి ఉపయోగించే ఎక్స్-కిరణాలను కనుగొన్నారు. భద్రతాచర్యల్లో భాగంగా లగేజ్‌ను స్కాన్ చేయడంలోనూ ఈ కిరణాలను వినియోగిస్తారు. ఈ ఆవిష్కరణ వైద్యశాస్త్రంలో నూతన ఒరవడికి కారణమైంది. శరీర అవయవాలు, కణజాలాలు, ఎముకలు, రక్తనాళాల చిత్రాలను తీసే వీలు కలిగింది. ఈ ఆవిష్కరణకుగానూ ఆయన ఫిజిక్స్‌లో మొదటి నోబెల్ పురస్కారాన్ని గెలుచుకున్నారు. ఆయన ఎక్స్-కిరణాలను గుర్తించిన నవంబరు 8న ఏటా 'వరల్డ్ రేడియాలజీ డే'గా నిర్వహిస్తారు.

జనరల్ నాలెడ్జ్

1. భారతదేశంలో అతి చిన్న రాష్ట్రం ఏది?
2. భారతదేశ తొలి మహిళా గవర్నర్ ఎవరు?
3. పశ్చిమ బెంగాల్ రాజధాని ఏది?

సమాధానాలు: 1. గోవా; 2. సరోజినీ నాయుడు; 3. కోల్‌కతా

భక్తాగ్రేసరులు

శారదా దేవి

శారదా దేవి ప్రసిద్ధ ఆధ్యాత్మిక గురువు రామకృష్ణ పరమహంస ధర్మపత్ని. 'శారదా మాత'గా ప్రసిద్ధురాలు.పశ్చిమబెంగాల్‌లోని ఒక కుగ్రామం జయరాంబాటిలో రామచంద్ర ముఖోపాధ్యాయ, శ్యామసుందరీదేవి దంపతులకు జన్మించిన ఆమె చాలా చిన్న వయసులోనే ధ్యానంతో పారమార్థిక అనుభూతులు పొందారు. సర్వం త్యజించి దక్షిణేశ్వర్ దగ్గర కాళీమందిరంలో ఆధ్యాత్మిక సాధన చేస్తున్న రామకృష్ణకు వివాహం చేయాలని తల్లి, సోదరుడు వధువు కోసం అన్వేషిస్తుండగా, శారదామణి తనకు తగిన వధువుగా ఆయనే సూచించారట. పెళ్లినాటికి ఆయన వయసు 23 సంవత్సరాలు కాగా, ఆమె వయస్సు అయిదేళ్లు. వివాహమైన తొమ్మిదేళ్లకు ఆమె భర్త వద్దకు వెళ్లారు. ఆయన ఆమెకు ధ్యానం, ఆధ్యాత్మికజీవనం గురించి బోధించారు. 'ఆవిడ లోకానికంతటికీ అమ్మ. నా తర్వాత నా కార్యాన్ని నెరవేర్చేది ఆమే' అని పరమహంస తమ మధ్య అభేదాన్ని ప్రకటించారు. పరమహంస దేహయాత్ర చాలించిన తరువాత రామకృష్ణ బోధనలను భావితరాలకు అందించడంలో, రామకృష్ణ మఠం, రామకృష్ణ మిషన్‌లు విస్తరించడంలో కీలకపాత్ర పోషించారు. 'ప్రచండ వాయువు మేఘాలను ఛిన్నాభిన్నం చేసినట్టు పావన భగవన్నామం మనోమాలిన్యాలను తొలగించి వేస్తుంది. కామం తప్పక ధ్యానం చేయడంవల్ల మనస్సు నిశ్చలమై స్థాయికి చేరి, ఇక ధ్యానం చేయకుండ ఉండలేని స్థితికి వస్తారు. దైవశక్తిపైన, గురువుపైన అచంచల విశ్వాసం కలిగి ఉండాలని, భగవంతుడిని సంపూర్ణ శరణాగతిని వేడుకోవాలని శారదాదేవి ప్రవచించారు.

వారఫలాలు

15-21 జూన్, 2026

సింహంభట్ల సుబ్బారావు
6300674054

మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం

ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపండి. నిర్ణయాలు కొన్ని మార్చుకుంటారు. ఇంటి నిర్మాణాలలో కొన్ని ప్రతిబంధకాలు. వ్యాపారులకు సాదాసీదా లాభాలు అందుతాయి. ఉద్యోగులకు అదనపు బాధ్యతలు సవాలుగా మారతాయి. పారిశ్రామిక వేత్తలకు ఆశలు ఫలించక నిరాశ చెందుతారు. రచయితలు, పరిశోధకులు లక్ష్యాలు సాధిస్తారు. 16,17 తేదీల్లో శుభవార్తలు. వాహనసౌఖ్యం. అంగారక స్తోత్రాలు పఠించండి.

వృషభం : కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు

ఒక ఆశ్చర్యకరమైన సంఘటన ఎదురవుతుంది. వాహనాలు, ఇళ్లు కొనుగోలు చేస్తారు. వ్యాపారులకు లావాదేవీలు పుంజుకుంటాయి, కొత్త పెట్టుబడులు సమకూరతాయి. ఉద్యోగులకు ఉన్నత శ్రేణి పోస్టులు దక్కవచ్చు. కళాకారులకు అనూహ్యమైన అవకాశాలు లభిస్తాయి. రచయితలు, క్రీడాకారులకు ప్రత్యేక ఆహ్వానాలు అందుతాయి. 20,21 తేదీల్లో బంధువులతో తగాదాలు. స్వల్ప అనారోగ్యం. దక్షిణామూర్తి స్తోత్రాలు పఠించండి.

మిథునం : మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు

సమాజసేవలో భాగస్వాములవుతారు. సోదరులు, స్నేహితులతో విభేదాలు పరిష్కరించుకుంటారు. నేర్పుగా కొన్ని వివాదాల నుండి గట్టెక్కుతారు. వ్యాపార లావాదేవీలు ఊపందుకుంటాయి. ఉద్యోగులకు ఉన్నత పదవులు దక్కవచ్చు. కళాకారులకు అవకాశాలు ఊహించని విధంగా దక్కుతాయి. పరిశోధకులు, క్రీడాకారులకు విజయాలు వరిస్తాయి. 15,16 తేదీల్లో వృథా ఖర్చులు. కుటుంబంలో చికాకులు. గణేశాష్టకం పఠించండి.

కర్కాటకం: పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష

ముఖ్యమైన కార్యక్రమాలు విజయవంతంగా సాగుతాయి. పలుకుబడి కలిగిన వ్యక్తులు పరిచయమవుతారు. వ్యాపారులకు లాభసాటిగా ఉంటుంది. ఉద్యోగులకు ఒడుదొడుకులు, ఇబ్బందులు తొలగుతాయి. పారిశ్రామిక వేత్తలకు అన్ని విధాలా అనుకూల సమయం. క్రీడాకారులు, పరిశోధకులకు నూతనోత్సాహం. 19,20 తేదీల్లో వ్యయప్రయాసలు. ఊహించని వివాదాలు. అనారోగ్యం. ఆంజనేయ దండకం పఠించండి.

సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం

దేవాలయాలు సందర్శిస్తారు. విద్యార్థులు కొత్త ఆశలతో ముందుకు సాగుతారు. వ్యాపారులకు పెట్టుబడులు మరింత సమకూరి ముందడుగు వేస్తారు. ఉద్యోగులు అనూహ్యమైన మార్పులు పొందుతారు. రాజకీయవేత్తలకు కొన్ని సమస్యలు తీరతాయి. క్రీడాకారులు, రచయితలకు ఒడిదుడుకులు తొలగుతాయి. 17,18 తేదీల్లో అనుకోని ఖర్చులు. మానసిక ఆందోళన. విష్ణుధ్యానం చేయండి.

కన్య : ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు

గిట్టనివారు సైతం మీపై ప్రేమాభిమానాలు చూపడం విశేషం. ఉద్యోగులు నేర్పుగా సమస్యలు పరిష్కరించుకుంటారు. కళాకారులు నూతన అవకాశాలు దక్కించుకుంటారు. క్రీడాకారులు, పరిశోధకులు అనుకున్నది సాధిస్తారు. 20,21 తేదీల్లో ఆరోగ్య సమస్యలు. బంధువిరోధాలు. కష్టానికి తగిన ఫలితం కనిపిస్తుంది. హనుమాన్ స్తోత్రాలు పఠించండి.

తుల : చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు

నూతన విద్యావకాశాలు అప్రయత్నంగా దక్కుతాయి. విందువినోదాలలో పాల్గొంటారు. వ్యాపారులకు విస్తరణ కార్యక్రమాలలో చిక్కులు తొలగుతాయి. ఉద్యోగులు మరింత ఉత్సాహంగా గడుపుతారు. రాజకీయవేత్తలకు ప్రయత్నాలు నఫలం. క్రీడాకారులు, రచయితలకు కీలక సందేశం. 16,17 తేదీల్లో ఆరోగ్య సమస్యలు. మానసిక ఆందోళన. దేవీస్తోత్రాలు పఠించండి.

వృశ్చికం : విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ

కీలక నిర్ణయాలు కుటుంబసభ్యులను మెప్పిస్తాయి. వ్యాపారులకు సజావుగా సాగి లాభాలు అందుతాయి. ఉద్యోగులకు ఊహలు నిజం కాగలవు. పారిశ్రామికవేత్తలకు అనుకోని ఆహ్వానాలు రాగలవు. కళాకారులు, రచయితలకు శుభవార్తలు. 17,18తేదీల్లో ఆప్తులతో కలహాలు. అప్పుల కోసం యత్నాలు. సుబ్రహ్మణ్యేశ్వరుని స్తోత్రాలు పఠించండి.

ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం

ప్రారంభంలో కొన్ని సమస్యలు ఎదురైనా క్రమేపీ సర్దుబాటు చేసుకుంటారు. ప్రముఖులతో చర్చలు సఫలమవుతాయి. ఎటువంటి బాధ్యతనైనా అవలీలగా పూర్తి చేస్తారు. భూములు, వాహనాలు కొనుగోలులో ముందడుగు వేస్తారు. విద్యార్థులకు శుభవార్తలు అందుతాయి. కళాకారులకు ఆశయాలు నెరవేరతాయి. 20,21 తేదీల్లో శారీరక రుగ్మతలు. కుటుంబంలో ఒత్తిడులు. శివాష్టకం పఠించండి.

మకరం : ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు

వ్యతిరేక పరిస్థితులను అనుకూలంగా మార్చుకుంటారు. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. స్థిరాస్తి లాభసూచనలు. వ్యాపారులకు మరింత వృద్ధి కనిపిస్తుంది. ఉద్యోగులకు అంచనాలు ఫలించే సమయం. పారిశ్రామికవేత్తలకు ఆహ్వానాలు అందుతాయి. రచయితలు, క్రీడాకారులకు ఉత్సాహవంతంగా ఉంటుంది. 15,16 తేదీల్లో వ్యయప్రయాసలు. మానసిక ఆందోళన. శివాష్టకం పఠించండి.

కుంభం : ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు

విద్యార్థులు, నిరుద్యోగులకు ఊహించని అవకాశాలు దక్కుతాయి. ఇంటి నిర్మాణయత్నాలు కలసివస్తాయి. వ్యాపారులకు విస్తరణలో అవాంతరాలు తొలగుతాయి. ఉద్యోగులకు పరిస్థితులు చక్కబడతాయి. రాజకీయవేత్తలకు కొత్త పదవులు రావచ్చు. కళాకారులు, రచయితలకు కీలక సమాచారం. 17,18 తేదీల్లో అనారోగ్యం. కుటుంబంలో ఒత్తిడులు. శ్రీకృష్ణాష్టకం పఠించండి.

మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి

ఎంతటి వారినైనా మాటలతో ఆకట్టుకుంటారు. నిరుద్యోగులకు ఊహించని శుభవార్తలు రావచ్చు. ఇంటి నిర్మాణాల్లో ప్రతిబంధకాలు తొలగుతాయి. వ్యాపార లావాదేవీలు లాభాలబాటలో సాగుతాయి. ఉద్యోగులకు అనుకున్న హోదాలు దక్కుతాయి. రాజకీయవేత్తలకు ఆహ్వానాలు సంతోషం కలిగిస్తాయి. 19,20 తేదీల్లో శారీరక రుగ్మతలు. కుటుంబంలో సమస్యలు. విష్ణుసహస్రనామ పారాయణ చేయండి.

పదరసం-568



ఆధారాలు

అడ్డం

1. గెలుపు (2)
2. నాథుడు, భర్త (2)
4. మర్కటం దారి తప్పింది (2)
6. మావటి చేతిలోని సాధనం (3)
8. హనుమ తెచ్చిన ఓషధిగిరి (3)
10. నాణేలు ముద్రించే చోటు (4)
12. జనసమూహం (3)
14. ధనుస్సు (2)
15. కాలపరిమాణ విశేషం (2)
16. పరిమళం, చందనం (2)
17. గూఢచారి (2)
20. ధూమం (2)
22. గంప, బుట్ట (2)
23. ఆ వైపు..అటు నుంచి (3)
25. పగవాడు (2)
26. అపకారం (2)
27. త్రాసు, ఒక రాశి (2)
28. తమిళ భోజనం (3)
29. భారవి తడబడ్డాడు (3)
31. శ్రీరామ జన్మ తిథి (3)
33. అరవై నిమిషాలు (2)
34. మాట (3)

నిలువు

1. సర్పయాగం చేసిన రాజు (6)
2. గోవా రాజధాని (3)
3. కిరీటం (3)
5. మధురస్వర పక్షి (3)
7. సందేహం (2)
8. వారాంతపు విపణి (2)
9. అనేకం....(3)
11. ఆగ్రహించిన మునులు ఇచ్చేది (2)
13. కొండ (2)
16. దేశంలోనే పొడవైన నది (2)
18. చిహ్నం (2)
19. మొసలి (3)
20. ఉదరం (2)
21. దారి, మార్గం (2)
22. తృప్తి, సంతుష్టి (3)
23. వనిత (3)
24. వ్యక్తి, మనిషి (3)
25. కుచేలుడు కృష్ణుడికి ఇచ్చిన కానుక (4)
26. నీరాజనం (3)
30. వాటా, వంతు (2)
32. స్వాధీనం (2)

పదరసం - 567 సమాధానాలు

1 వి	2 రిం	చి	■	3 కృ	■	4 కో	లా	5 హ	లం
6 రి	బ	■	7 ఉ	ప	8 దే	శం	■	స్త	■
వి	■	9 కూ	డు	■	వ	■	10 వి	లా	పం
■	11 మ	■	12 త	13 ర	ళం	■	14 మ	ఘ	■
15 పి	ద	ప	■	తి	■	16 నె	ల	వం	17 క
18 సి	ను	■	19 పా	■	20 పా	■	ము	■	డ
21 నా	డు	■	22 త	రు	వు	లు	■	23 యా	వ
రి	■	24 నా	కం	■	రం	■	25 భా	గం	■
■	26 కా	లు	■	27 పు	■	28 తె	ర	■	29 చు
30 కా	ళి	క	■	31 రం	పం	■	32 తి	మ్మ	క్క

రామకృష్ణ మఠం వారి మార్గదర్శకం లో

మాతృదేవోభవ మరియు ఆర్యజనని

కార్యక్రమాలను నిర్వహిస్తున్న సుషేణ హెల్త్ ఫౌండేషన్

SUSHENA
HEALTH FOUNDATION

Dhaatri
Mothers
Milk Bank
& CLMC

- ఆరోగ్యకరమైన మాతృత్వానికి యోగా ఒక సహజమైన వరం
- యోగాతో ఆరోగ్యవంతమైన తల్లులు, సంతోషకరమైన శిశువులు
- ప్రతి శ్వాసలో ప్రశాంతత, ప్రతి ఆసనంలో ఆరోగ్యం -- గ్యర్భిణీ తల్లుల కోసం యోగా
- యోగా చేయటం వల్ల నెల తక్కువ ప్రసవాలను తగ్గించవచ్చు
- యోగా తల్లికి శక్తి, శిశువుకు రక్షణ, సుఖప్రసవానికి ప్రకృతి ఇచ్చిన ఉచిత బహుమతి
- యోగా, ధ్యానం, మంత్ర జపం మరియు శాస్త్రీయ సంగీతం ఆరోగ్యకరమైన చక్కని సంతానానికి మద్దతు
- యోగా చేయటం వలన ఊబకాయం, చక్కెర వ్యాధి మరియు రక్త పోటులను నియంత్రించవచ్చు

ప్రతి తల్లి, ఆరోగ్యం, బుద్ధి, గుణం, పరాక్రమం కలిగిన వివేకానందుడు మరియు ఝాన్సీ లక్ష్మీబాయి వంటి బిడ్డలకు జన్మ ఇవ్వాలని కోరుకుంటూ సుషేణ హెల్త్ ఫౌండేషన్ మీకు అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తోంది

డాక్టర్ శ్రీనివాస్ ముర్కి
అధ్యక్షులు

డాక్టర్ సంతోష్ కుమార్ క్రలేటి
వ్యవస్థాపకులు మరియు ప్రధాన కార్యదర్శి

ఆన్‌లైన్ సహాయ కేంద్రం: వెన్నపూస శ్రీనివాసులు రెడ్డి - 88866 63090 | నీలోఫర్ హాస్పిటల్ - 73307 71152 | గాంధీ హాస్పిటల్ - 9949363177
ఈ.ఎస్.ఐ హాస్పిటల్ - 62815 66916 | మహబూబ్ నగర్ - 75693 15534 | కాకినాడ - 83091 31399 | భీమవరం - 93464 54793
విజయపుర - 96869 60749 | గోరఖ్ పూర్ - 94153 32302 | నోయిడా - 70153 49346

అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు

"AWOKISM & GROUND BREAKING"

విరాట్ ఫౌండేషన్

VIRAT FOUNDATION

ప్రస్తుత హిందూస్థాన్‌గా / భారత్‌గా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న జన సమూహాలచే పిలువబడుతున్న భూభాగవాసులమైన మనమంతా మేల్కొని ఉన్నామా? లేక నిద్రిస్తున్నామా? లేక నిద్ర నటిస్తూ విచిత్ర ప్రాణులుగా బ్రతుకుతున్నామా? అనే అనుమానాలకు తావిచ్చే అమానవీయ వ్యవహరణలో చిక్కుబడిన కారణాలనేకం అందుకు కొన్నివందల సంవత్సరాల చరిత్ర సాక్షి.

మేల్కొన్న త్యాగధనులైన కొద్ది శాతం మంది, అనేక శతాబ్దాలుగా అన్యాయాలను ఎదిరించే ప్రయత్న శీలురుగా కొనసాగిన, కొనసాగుతున్న వాస్తవమునకు కూడ చరిత్రే ప్రత్యక్ష సాక్షి. జ్ఞానభూమిగా, వేదభూమిగా, పుణ్యభూమిగా- విశ్వగురువుగా పేర్లతో పిలువబడిన భూభాగవాసులుగా, గ్రంథాలలో మాత్రమే కనిపించే- ఆచరణలలో మాత్రం పూర్తి విరుద్ధంగా, అమానవీయ అగ్రస్థాన వ్యవహరణలు, విచిత్ర ప్రాణులుగా మెజారిటీ ప్రజల జీవన సరళి అత్యంత జుగుప్సాకరం, మానవీయతకు లజ్జాకరం కూడ. పైన పేర్కొన్న గ్రంథాలలో పేర్ల భూభాగవాసులకు ప్రతి నిత్య ప్రత్యక్ష ప్రదర్శితమే గదా! ప్రస్తుత తరాల వారిమైన మనమంతా పైన పేర్కొన్న ఘనత గల భూభాగ పేర్లను కూడా తిరస్కరిస్తూ కొంతమంది పాగడుతూ, మరికొమంతమంది, ప్రస్తుత గందరగోళ వ్యవహారాలతో విచిత్ర ప్రాణులుగా మిగిలిపోదామా? లేక జ్ఞానభూమిగా / హిందూస్థాన్‌గా, వేదభూమిగా పేర్లు గల భూభాగాన్ని "విశ్వగురువు"గా తీర్చిదిద్దే క్రమంలో- మొదటగా హిందూస్థాన్‌లోని పారులందరికి సౌలభ్యవంతమైన, జ్ఞానయుక్తమైన, న్యాయబద్ధమైన, అందరి భాగస్వామ్యయుతమైన, వినూత్న పద్ధతుల అనుసరణాల యుక్త జీవన వ్యవస్థల ఏర్పాట్లు అక్షర సత్యంగా చేసుకుందామా?

ఆ దిశలోని ప్రతి పాదనే "A WOKISM & GROUND BREAKING"

"Kindly Refer the Book Jago - Hindusthan"
for more details of Ground breaking Probramm by

"Virat- Foundation"

(Regd no.408 of 2021) - 603 Everest Block,
Adithya Enclave, Ameerpeta Hyderabda-38

Cell 9246845503

From: JAGRITI Telugu Weekly
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2024-2026; RNI Regd. No. 3270/57.
Volume : 78 Issue : 35

With best compliments from:

Estd : 1994-95

G.PULLA REDDY COLLEGE OF PHARMACY

NAAC

Affiliated to Osmania University, Hyderabad
Approved by PCI & Accredited by NAAC,
G.Pulla Reddy Educational Campus, Mehdipatnam, Hyderabad-500 028.
Phone : +91 8297511177
Email: gprcphyd@gmail.com I website : gprcp.ac.in

EAMCET Code : GPRP **PGECET Code : GPRP1**

COURSES OFFERED

B.Pharm

M.Pharm

1. M.Pharm (Pharma. Chemistry)
2. M.Pharm (Pharmaceutics)
3. M.Pharm (Pharmacology)
4. M.Pharm (Pharma. Analysis)
5. M.Pharm (Pharma. Regulatory Affairs)

Pharm D

Founder Chairman
Late G. Pulla Reddy

Chairman
Sri P. Subba Reddy

Managing Trustee
Sri G. Raghava Reddy